Vol. III

No. 5

6th March, 1980.
(Thursday)
16 Phalgun, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| CONTENTS | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 383 |
| Short Notice Questions and Answers. | .. 402 |
| Written Answers to Questions. | .. 406 |
| Matters Under Rule 329 : | |
| re : (1) Shifting of Design Development and Processing Division of IDPL from Hyderabad to Gurgaon. | .. 427 |
| re : (2) Entering of Assistant Commissioner of Police into the Room of Sri Janardhan Reddy MLA at New MLAs' Hostel. | .. 430 |
| re : (3) Demolition of 1000 Huts in Kakinada. | .. 441 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re : Forcible Collection of Takkavi and Co-operative Society Loans from Small Farmers. | .. 444 |
| Papers Laid on the Table. | .. 447 |
| Adoption of the Report of the Committee of Privilages. | .. 447 |
| Government Motions : | |
| re : Constitution of the Committee on Public Accounts. | .. 448 |
| re : Constitution of the Committee on Estimates. | .. 448 |
| re : Constitution of the Committee on Public Undertakings. | .. 449 |
| Announcement : | .. |
| re : Constitution of Three Financial Committees, viz., Committee on Public Accounts, Committee on Estimates, Committee on Public Undertakings. | .. 449 |
| Annual Financial Statement (Budget) for 1980-81 : | |
| Voting of Demands for Grants : | |
| Relief and Rehabilitation, Community Development, Housing, Urban Development, Labour and Employment. | 458 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1981

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Seventeenth Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 6th March, 1980.

The House met at Half--past Eight of the Clock.

(MR. SPEAKER IN THE CHAIR)

## OARL ANSWERS TO QUESTIONS

### Constitution of New Balaji District with Tirupathi as Headquarters.

197—

*5574-Q.–Sri K. B. Siddaiah (Puttur):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposol with the Government to bifurcate Chittoor District and to constitute a new Balaji District with Tirupathi as its headquarters;

(b) if so, the areas to be included in the Balaji district; and

(c) when the said proposal will be implemeuted?

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—

(ఎ) లేదండి,

(బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :—తిరుపతి, రేణిగుంట తిరుచానూరు కలిసి బాలాజి జిల్లా ఏర్పడుతుందని అక్కడి ప్రజలు అనుకుంటున్నారు. అటువంటి ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— తిరుపతి రిలిజియస్ ఇంపార్టెన్స్ వున్న స్థలము కనుక తిరుపతి, తిరుమల, చంద్రగిరి, తిరుచానూరు ప్రాంతాలను కలిపి ఒక జిల్లా చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునే ఎడ్మినిస్ట్రేటర్ గా పెడితే ఆ ప్రాంతం అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది కనుక అవిధంగా ఆలోచించాలని ప్రభుత్వానికి

*An Asterisk before the name indicates confirmation by the Member.

ఒక సలహా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు తాలూకాల పునర్విభజన జరుగుతున్నది జిల్లాలు కూడా చిన్నవిగా వుంటే బాగుంటుందనే ఉద్దేశం ప్రభుత్వానికి వుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అటువంటి ఆలోచన జరిగినప్పుడు ఇది కూడా పరిశీలించడం జరుగుతుంది.

## Constitution of Committee on Land Revenue

198—

4753-Q.-Sri B. Sriramamurthy (Paravada):-Will the Minister for Revenue be pleased to state:

(a) whether the State Government have constituted any Committee to reconsider the matters pertaining to Land Revenue; and

(b) the steps taken thereon.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—

(ఎ), (బి) అవునండీ. భూమిశిస్తుకు సంబంధించి ప్రస్తుతం అమలులో వున్నపద్ధతికి బదులు కొత్త పద్ధతిని ప్రవేశపెట్టడానికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించడానికి ప్రభుత్వం అధికారుల కమిటీనొకదానిని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ తన నివేదికను సమర్పించింది ఆ నివేదికపై తుది నిర్ణయం ఇంకా తీసుకో లేదు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి :—ఆ నివేదికలోని అంశాలు ఏమిటో తెలియ చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—పన్నులు వసూలు చేసే పద్ధతి మార్చాలని మార్కెటింగ్ కమిటీల ద్వారా ఎంట్రీటాక్సుగా వసూలు చేయాలని, నివేదికలో వుంది భూమి మీద రైతుకు హక్కు వుండాలనే దృష్టితో తరాన్ని బట్టి - బ్లాక్‌సాయిల్ అయితే ఇంత, రెడ్‌సాయిల్ అయితే ఇంత-అని మినిమం ల్యాండ్ రెవిన్యూ వసూలు చేస్తే బాగుంటుంది. ఎంత హోల్డింగ్ వున్నా సరే అని కమిటి రికమెండ్ చేసింది. క్యాబినెట్ సబ్ కమిటి "ఇది మంచిది కాదు, ల్యాండ్ రెవిన్యూ రద్దు చేయాలనుకొంటున్నప్పుడు కొద్ది రేటు వసూలు చేయటం మంచిదికాదు, మార్కెటు ఎంట్రీటాక్స్ వసూలు చేయాలి. వాటర్ రేటు ఏ విధంగా వసూలు చేయాలనేది ఇరిగేషన్ డిపార్టుమెంటు, రెవిన్యూ డిపార్టుమెంటు కలిసి నిర్ణయించాలి" అని చెప్పింది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇంత ముఖ్యమైన సమస్యపై తుది నిర్ణయం తీసుకొనబోయేముందు ఆ రిపోర్టు సభ్యులకు అందచేసి, వారి అభిప్రాయాలు కూడా తెలుసుకొంటారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—తప్పకుండా సభ్యుల సలహాలు తీసుకోవటము జరుగుతుంది. సభ్యులు వ్రాసి ఇచ్చినా సబ్‌కమిటి యోచన చేస్తుంది. ముఖ్యమైనది ల్యాండ్ రెవిన్యూ ఎబాలిష్ చేసి వేరే విధంగా కలెక్టు చేయాలనేది.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెందుర్తి) :—సమ్మెలో పాల్గొన్న గ్రామోద్యోగులకు సమ్మెకాలంలో జీతాలు ఇచ్చే విషయం సానుభూతితో ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ప్రశ్న ల్యాండ్ రెవిన్యూకు సంబంధించింది సభ్యులు జీతాలు గురించి అడుగుతున్నారు. దాని గురించి ప్రత్యేక ప్రశ్న అడగండి.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్) :—రెండున్నర ఎకరాల మాగాణి, అయిదెకరాల మెట్టకు పన్ను రద్దు చేయాలని సిఫార్సు చేశారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—రైతు పండించిన పంటలో తాను ఖర్చుపెట్టుకోగా మిగిలినది అమ్మినప్పుడు మార్కెటు టాక్సు అని కడతాడు కాబట్టి 5, 10 ఎకరాల అన్న ప్రశక్తి లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—కమిటి రిపోర్టు మేము చూడకుండా సూచనలు ఇవ్వటం సాధ్యంకాదు కనుక ఆ రిపోర్టు మాకు అందచేస్తారా? ఆర్డినెన్స్ రూపంలో కాకుండా మా సలహాలు విన్న తరువాత ప్రతిపక్షాలతో సంప్రదించిన తరువాతనే మౌలికమైన మార్పులు తీసుకువస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—రిపోర్టు కావాలంటే సభముందు వుంచుతాను. రేపు రెవిన్యూ డిమాండ్ పై జరిగే చర్చ సందర్భంలోనే సలహాలు ఇవ్వవచ్చు. ఆ లోపుననే రిపోర్టును సభ్యులకు అందచేస్తాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ల్యాండ్ రెవిన్యూను ఎబాలిష్ చేసేటప్పుడు దానికి ప్రత్యామ్నాయంగా ఏ విధంగా వసూలు చేయాలి? మార్కెటుకు పంపించినప్పుడు ఎంత పర్సంటేజ్ టాక్సు వేస్తే సరిపోతుంది. అనే దానిని పరీక్షచేయవలసిందని సబ్ కమిటికి తెల్పాము. ఆ బేసిక్ ప్రిన్సిపల్ మీద సభ్యులు సలహాలు ఎప్పుడు ఇచ్చినా ఇవ్వవచ్చు. మిగిలిన విషయాలు సబ్ కమిటి ఆధీనంలో వుండవు. ఈ విషయం గౌరవ సభ్యులు చాల మంది ఇదివరకే హర్షించి ఆమోదించినట్లుగా ఇంప్రెషన్ మాకు వుంది, పెద్ద చిన్న రైతులని కాకుండా మొత్తం లాండ్ రెవెన్యూ రైతు దగ్గర తీసికోకుండా మార్కెటుకు వచ్చిన వాటి మీద తీసుకోవాలనేది ఈ బ్రాడ్ ప్రిన్సిపల్ మీద సలహాలు ఎప్పుడైనా ఇవ్వవచ్చు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు):— అధ్యక్షా, ముఖ్యమైన సమస్యపైన చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు వుండడం మంచిదే. మామూలు ల్యాండు రెవిన్యూ పేరుతో కలెక్టు చేస్తున్న దానిలో రెండున్నర ఎకరాలకు ఎగ్జంప్షన్ యిచ్చినప్పుడు 1/5వ వంతుకే తీసివేస్తున్నారా? లేకపోతే మిగతా 4/5వ వంతు కూడ తీసివేయబోతున్నారా?

Mr. Speaker:— It is under contemplation that the whole land revenue is being abolished, Instead market tax will be levied.

డాక్టరు యం. చెన్నారెడ్డి:— 1/5వ వంతు అని వారు చెప్పేది యిర్రిగేషన్‌కు సంబంధించిది. వాటరు టాక్సు తప్పకుండా వసూలు చేస్తాం. కొన్ని

చోట్ల వాటరు రేటు. ల్యాండు రెవిన్యూ కలిపి వుంది. డ్రై ల్యాండు రెవిన్యూ, బేసిక్ రెవిన్యూ, తీసివేస్తాము. వాటరు రేటు చూచి అక్కడక్కడ ఏమి చేయాలో అడ్మినిస్ట్రేటివ్ ఫ్యాక్ట్సు ముందు పెట్టుకొని చేయాలి. వాటరు రేటు వుంటుంది. మార్కెటు రేటు వుంటుంది.

8-40 a.m. శ్రీ బి శ్రీరామమూర్తి:— ల్యాండు రెవిన్యూ ఎబాలిష్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది గాబట్టి యిప్పుడు సన్నకారు చిన్నకారు రైతాంగం నుండి వసూలు చేస్తున్నారు. వారు చాల యిబ్బంది పడుతున్నారు. ఆ వసూళ్ళను ఆపు చేయించి ఏకంగా నిర్ణయం తీసుకున్న తరువాత ఏదైనా నిర్ణయం చేయవచ్చు, వెంటనే ఆపు చేయడానికి ఆదేశాలు యిస్తారా ?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:— కాంటెంప్లేషనులో వుంది, దానిని బట్టి ఆపు చేయుమంటే కష్టం,

శ్రీ యం. వెంకయ్య నాయుడు (ఉదయగిరి):— రెండున్నర ఎకరాల మెట్టకు వాటర్ టాక్స్ వుంటుంది, మొత్తం శిస్తు రద్దు చేస్తున్నామనే సమస్య వుత్పన్నం కాదని ముఖ్యమంత్రిగారు అన్నారు. మీరు యిప్పుడు చేయబోయే కొత్త ప్రతిపాదనలో రెండున్నరఎకరాల మాగాణి, అయిదు ఎకరాల మెట్ట లోపు వున్నవారికి కూడ వారు పంటను మార్కెటుకు తెచ్చినప్పుడు టాక్స్ పడుతుంది. మనం యిచ్చే బెనిఫిట్ పోతుంది. అందుకని వారు పంట తెచ్చినా ఎంగ్జమ్షన్ యిచ్చి మార్కెటు టాక్స్ వసూలు చేయకుండా వుండడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:— రెండున్నర. అయిదు ఎకరాల లోపు వున్న వాడు పంటను మార్కెటుకు తీసుకుపోయే పరిస్థితి వుంటుందా ? ఏమో. దాని వల్ల మరి ఆయన కూడ లాభం పొందుతున్నాడు. కాబట్టి తప్పకుండా టాక్స్ వేస్తాము.

## Construction of Harijan Colonies

199—

*4039 Q.-Sri D. China Mallaiah (Indurthy):—Will the Minister for Housing and Harijan Welfare be pleased to state:

(a) the number of harijan colonies constructed in the state; and

(b) the number of them collapsed?

గృహ నిర్మాణ, హరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు):—

(ఎ) 1972-78లో జీవిత భీమా కార్పొరేషను నుండి తీసికొన్న రుణంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, జాతిలోని వెనుకబడిన తరగతుల వారికోసం 1,545 నిర్మించబడ్డాయి.

(బి) నిర్మాణం పూర్తి అయిన మొత్తం 51 651 ఇళ్లలో, కూలిపోవటం వల్లగాని, ఇతర కారణాల వల్లకాని 1,464 ఇండ్లు నివాసయోగ్యంగా లేనట్లు కనుగొనబడ్డాయి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్):— అధ్యక్షా, రాష్ట్రములో 1500 కాలనీలు నిర్మించినట్లు చెబుతున్నారు. దాని విలువ ఎంత? చాలా గ్రామాలలో అత్యధిక కాలనీలలో కట్టిన యిండ్లు కూలిపోయే పరిస్థితి వుంది. చాలా కాలనీలలో చాల కూలిపోయినవి కూడ. హరిజనులు వాటిల్లో నివసించడానికి పోవడం లేదు. అటువంటి కాలనీస్‌ను పునర్నిర్మాణం చేయడానికి తిరిగి వాటిలో ఏ భాగం అయితే కూలిపోయే పరిస్థితి వుందో దానిని తీసి వేసి పునర్నిర్మాణం చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, జీవిత భీమా సంస్థవారి నుండి 1972-73 సంవత్సరము నుండి పది కోట్ల అప్పు తీసుకొని యీ కాలనీస్ నిర్మాణం చేయడం జరిగింది, అయితే కొన్ని చోట్ల నివాసయోగ్యంగా లేని కారణం చేత దాదాపు 1464 యిండ్ల ఆక్రమణ జరగలేదని మనవి చేస్తున్నాను. అయితే వారికి లోగడ ఏ పద్ధతిలో నిర్మాణం చేయడం జరిగిందో ఆ పద్ధతిలోన తిరిగి చేయడానికి అవకాశం వుండదు. కాని భవిష్యత్తులో, ప్రస్తుతం అనుసరిస్తున్న కార్యక్రమం ప్రకారం వారికి కూడ వాసయోగ్యంగా వుండేట్లు కల్పించడానికి ప్రయత్నము చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— 14 వందలు కూలిపోయినవి. అటువంటి వాటిని పునర్నిర్మాణం చేయడానికి పూనుకుంటే ఆ యిండ్లలో వుండేందుకు అవకాశం వుంటుంది. అందుకని వెంటనే 14 వందల యిండ్లను పునర్నిర్మాణం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ కె. రంగారావు:— ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 7 లక్షలు కేటాయించి వాటిని పునర్నిర్మాణం చేయడానికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇందులో కొన్ని ఇండ్లు దాదాపు పునర్నిర్మాణం చేయడం జరిగింది. మిగతా యిండ్లను సాధ్యమైనంత త్వరలో పునర్నిర్మాణం చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాము.

శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి (విశాఖపట్నం-II):— అధ్యక్షా, మా విశాఖపట్నములోని పెందుర్తి అనే గ్రామములో కట్టిన హరిజన కాలనీలు పడిపోయినవి. కర్నూలులో కూడ పడిపోయినవి చూశాము. ఏ పేదల కొరకు అయితే ఎల్. ఐ. సి. నుండి డబ్బు తీసుకొని యిండ్లు కట్టారో వాటిలో చాలా భాగం పడిపోయి కిటికీలు, తలుపులు లేక ఆ పేదవారు బాధలు పడుతున్నారు. ఈ బడ్జెట్‌లో డబ్బు కేటాయించి వాటిని నివాసయోగ్యంగా చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. రంగారావు:— నేను మనవి చేశాను. చాలా భాగం నివాసయోగ్యంగా వుండేందుకు పునర్నిర్మాణం చేస్తున్నాము. కొన్ని చేయడం జరిగింది. బడ్జెట్ ద్వారా యిది చేయాలి తప్ప అప్పు తెచ్చి పాత ఇండ్లను చేయాలంటే, పాత యిండ్లకు అప్పు యివ్వడానికి ఏ సంస్థ ముందుకు రాదు. కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి తప్పకుండా వారికి సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

## Non-disbursement of old age Pensions

200—

*3934 (U) Q.–Sarvasri K. Satyanarayana (Repalle) Poola Subbaiah, M. Omkar, (Narsampet) K. Venkataramaiah (Gooty) V. Sobhanadreeswara Rao and M. Venkateswara Rao (Nandigama):– Will the Minister for Housing andHarijan Weltare be pleased to state:

(a) the districtwise number of beneficiaries under the Old Age Pensions Scheme;

(b) whether it is a fact that Old Age Pensions are not being paid to them for the last 8 months;

(c) if so, the reasons therefor; and

(d) whether immediate action for disbursement of old age pensions will be taken?

శ్రీ కె. రంగారావు:—(ఎ) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది,

(బి) (సి) (డి) పెరిగిన అవసరాలు తీర్చడానికి విధులు లేనందువల్ల కొన్ని సందర్భాలలో వార్ధక్యపు పింఛను నియతంగా చెల్లించడం సాధ్యంకాలేదు. వాటిని ఇటీవలే చెల్లించడం జరిగింది.

Statement placed on the table vide clause (a).

| Sl. No. | Name of the District | | | No. of beneficiaries |
|---|---|---|---|---|
| 1. | Srikakulam. | .. | .. | 3,408 |
| 2. | Visakhapatnam including Vizianagaram. | .. | .. | 2,900 |
| 3. | East Godavari. | .. | .. | 9,693 |
| 4. | West Godavari. | .. | .. | 6,912 |
| 5. | Krishna. | .. | .. | 5,162 |
| 6. | Guntur. | .. | .. | 8,310 |
| 7. | Prakasam. | .. | .. | 2,410 |
| 8. | Nellore. | .. | .. | 3,527 |
| 9. | Cuddapah. | .. | .. | 3,702 |
| 10. | Anantapur. | .. | .. | 14,800 |
| 11. | Kurnool. | .. | .. | 3,204 |
| 12. | Chittoor. | .. | .. | 3,740 |
| 13. | Adilabad. | .. | .. | 3,184 |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 14. | Hyderabad. | .. | 1,800 |
| 15. | Ranga Reddy District. | .. | 3,060 |
| 16, | Khammam. | .. | 3,040 |
| 17. | Karimnagar. | .. | 399 |
| 18. | Medak. | .. | 733 |
| 19. | Mahabubnagar. | .. | 1,707 |
| 20. | Nalgonda. | .. | 1,494 |
| 21. | Nizamabad. | .. | 1,249 |
| 22. | Warangal. | .. | 1,293 |
| | | Total : | 85,727 |

శ్రీ కె. సత్యనారాయణ :— అధ్యక్షా, 85,707 ప్రయోజనం పొందేవారి సంఖ్య చెప్పారు. పెండింగు పిటీషన్లు రెండు మూడు సంవత్సరాల నుండి నా నియోజక వర్గములో వున్నవి నాకు తెలుసు. ఉన్నవారికి కూడ యివ్వడములో ఫైనాన్సియల్ స్ట్రింజెన్సీ వుందన్నారు. ఇవి అసలు ఎప్పటి నుండి యిస్తున్నారు? ఎప్పటివరకు యిచ్చారు, ఇంకా ఎప్పటి నుండి ఇవ్వవలసివుందో చెప్పండి.

శ్రీ కే. రంగారావు :— 1961 నుండి యీ స్కీము అమలుపరచబడింది. మొట్టమొదట కొన్ని సంవత్సరాల క్రితం నుండి చెబుతాను. అవి గ్రాడ్యువల్ గా పెరుగుతూ వచ్చాయి. ప్రతి సంవత్సరం కూడ వృద్ధాప్యం పింఛను గాని ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం గాని ఆర్థిక వనరులు గాని పెరుగుతూవచ్చాయి అయితే లోగడ వున్న బకాయిలు మాత్రం కొద్ది మాసాల వరకు చాలా భాగం యివ్వడం జరిగింది. ఒకవేళ ట్రెజరీలో ఆలస్యం జరిగితే మా దృష్టికి తెస్తే తొందరగా యివ్వడానికి ప్రయత్నం చేస్తాము. పాతవారికి మంజూరు చేసిన వాటి అన్నింటికి కూడ ప్రభుత్వం నిధులు కేటాయించండని చెబుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, అనంతపురం జిల్లాలలో 15 వేల వరకు యిచ్చారు. తూర్పు గోదావరిలో 9,693, పశ్చిమ గోదావరిలో 7 వేల మందికి యిచ్చారు. కాని విశాఖ, శ్రీకాకుళం రెంటికి కలిపి మూడు నాలుగు వేలు మాత్రం యిచ్చారు. అక్కడ అర్హతమైన ఎలిజిబుల్ పర్సన్స్ లేరా? లేక అక్కడ వున్నటువంటి అధికారులు అప్లికేషన్సు చూడకనా? ఎన్ని పెండింగ్ లో వున్నవి. ఈ రకంగా వెనుకబడిన జిల్లాల గురించి కృషి చేస్తారా? 8-50 a.m.

శ్రీ కె. రంగారావు :— లోకల్ గా ఉన్నటువంటి అధికారులు వీరిని ఐడెంటిఫై చేయడం జరుగుతున్నది. వృద్ధాప్యపు పెన్షనులకోసం పెట్టుకున్నటువంటి అర్జీలను లోకల్ అధికారులు పరిశీలనచేసి రికమెండు చేసినంతవరకు మంజూరు చేయడం జరిగింది. వారు సరిగా పెట్టుకోకపోవడంవల్ల కాని పెట్టినవారు డిస్ క్వాలిఫై కావడంవల్ల కాని కొంతమందికి రాకపోయి ఉండవచ్చు. అధికారులు

సిఫారసు చేసిన వారికి ఇవ్వడం జరిగింది. వారి యెడల డిస్‌పారిటీ చూపించాలని ప్రభుత్వానికి లేదు.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ-పశ్చిమం) :—వృద్ధాప్యపు పెన్షను ఇవ్వక పోతే ఇవ్వము అని చెప్పడం మంచిది. వారికి దిక్కు లేక ఆర్. ఐ. కరణం, తహశీల్దార్ల ఆఫీసుల చుట్టూ తిరగలేకపోతున్నారు. వారి అప్లికేషనులు తీసుకున్న తరువాత వారి ఆఫీసుల చుట్టూ తిరగవలసి వస్తున్నది. కృష్ణా జిల్లాలో, విజయవాడ పట్టణంలో కొన్ని వేల అప్లికేషనులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే మంజూరు చేస్తారా? ఇవ్వము అని చెబితే వారు గ్రామాలలో అడుక్కొని తినడానికి అయినా అవకాశం ఉంటుంది. ఇప్పుడు వారికి ఈ వృద్ధాప్యపు పెన్షను కోసం ఆఫీసుల చుట్టూ తిరగడానికే సరిపోతున్నది.

శ్రీ కె. రంగారావు :—దీనికి ఒక ప్రొసీజరు ఉంది. దాని ప్రకారం అధికారులు అప్లికేషనులు పరిశీలించి రికమెండు చేసి పంపించవలసి ఉంది. ఆ విధంగా అధికారులు చేస్తున్నారని నేను అనుకొంటున్నాను. మేము కొత్త వారికి ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నాము. ఈ విషయం గురించి చాలమంది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వారు ఆలోచన చేస్తున్నారు. అధికారులు ఆర్జీలు పెట్టుకున్నవారిని ఇబ్బంది పెడుతున్నారని నేను అనుకోవడంలేదు. అటువంటి ఇబ్బంది జరిగిందని గౌరవసభ్యులు ఎవరైనా మా దృష్టికి తీసుకొని వస్తే మేము చర్యలు తీసుకుంటాము.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయాలతో ఈ స్కీము అమలు జరపడం లేదని తెలిపోయింది. 4-2-1979 వరకు వచ్చినటువంటి అప్లికేషనులకు ఇస్తామని అన్నారు. 4-2-79 తరువాత వచ్చిన అప్లికేషనులు శాంక్షను అయినవి చాలా ఉన్నాయి. కాబట్టి 4-2-1979 తరువాత కూడా కలెక్టర్లు శాంక్షను చేసిన వాటికి డబ్బు ఇస్తారా? వాటిని కూడా మంజూరుచేసి వారిని ఆదుకుంటారా?

శ్రీ కె. రంగారావు:— ఈ స్కీము ఆపు చేయబడిందని నేను చెప్పలేదు. వారిని ఆ విధంగా అర్థం చేసుకోవద్దని మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు మంజూరు అయిన వారికి, లోగడనుంచి పొందుతున్నవారికి కంటిన్యూగా ఇస్తున్నాము. నిధులు కేటాయించి కొత్త వారికి కూడా ఇవ్వాలనే ఆలోచన ఉంది. అయితే రాష్ట్ర బడ్జెట్‌ను బట్టి, వనరులనుబట్టి దానిని ఆలోచన చేయవలసి ఉంది. వృద్ధాప్యపు పెన్షను గురించి గౌరవసభ్యులకు ఎంత ఆందోళన ఉందో అంత ఆందోళన ప్రభుత్వానికి కూడా ఉందని మనవి చేస్తున్నాను. మేము కూడా అదే విధంగా ఆలోచన చేసి-భవిష్యత్తులో కార్యక్రమం రూపొందించి వనరులు సమకూరగానే అర్హులైన కొత్తవారికి ఇవ్వడానికి ఆలోచన చేస్తాము.

(చాలా మంది సభ్యులు లేచిరి)

శ్రీ పూల సుబ్బయ్య:— 4-2-1979 తరువాత శాంక్షను చేసినటువంటి వృద్ధాప్యపు పెన్షను ఇవ్వము అన్నారు. ఆ విధంగా శాంక్షను చేసిన వృద్ధాప్యపు పెన్షనుదారులకు కూడా పెన్షను ఇస్తారా?

శ్రీ కె. రంగారావు:— వనరులనుబట్టి తప్పకుండా అర్హులైన వారికి ఇస్తామని చెబుతున్నాను. ఇప్పుడున్నటువంటి ఆర్థిక వనరులనుబట్టి ఇప్పుడు కొంత మందికి ఇస్తున్నాము. తగిన ఆర్థిక వనరులు సమకూరగానే వారికి కూడా తప్పకుండా ఇస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె వెంకటరామయ్య:— ఈ వృద్ధాప్యపు పెన్షను అనేది ప్రతి శాసన సభ్యుడిని బాధ పెడుతున్నది. అనంతపురం జిల్లాలో 19,400 మంది అప్లికేషనులు ఇస్తే వాటిలో 14 వేలు అప్లికేషనులు ఉన్నాయని అధికారులు అంటున్నారు. మేము 4 వేల అప్లికేషన్సు కన్సిడర్ చేస్తున్నామని అన్నారు, కాని ఇంతవరకు వాటిని శాంక్షను చేయలేదు. మా చెన్నారెడ్డిగారు 6-3-1978న ముఖ్యమంత్రి అయినారు, ఆ తరువాత ఒక్క అప్లికేషను కూడా కన్సిడర్ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మేము ఇచ్చిన అప్లికేషన్సు అతిగతి లేకుండా పోయినవి. ఇప్పుడైనా వాటిని కన్సిడర్ చేస్తారా, లేదా ?

శ్రీ కె. రంగారావు:— అనంతపురం జిల్లాలో వచ్చిన 18 వేల 400 అప్లికేషన్సులో 14 వేలు బోగస్‌వని, 4 వేలు మాత్రం కన్సిడర్ చేస్తున్నామని అధికారులు చెప్పినట్లు గౌరవ సభ్యులు చెబుతున్నారు. మాకున్నటువంటి ఇన్ఫర్మేషను ప్రకారం టేబులు మీద పెట్టాము. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఒక రిప్రజంటేషను ఇస్తే దానిమీద విచారణ చేయిస్తాను. లోగడ ఇస్తూఉన్న వారికి కంటిన్యూగా ఇవ్వాలని వారికి నిధులను ఇవ్వడం జరిగింది. తగిన నిధులు సమకూరిన తరువాత కొత్త వారికి ఇచ్చు కార్యక్రమం తీసుకుంటాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ:— అధ్యక్షా, మేము అడుగుతున్నది ఒకటి, మంత్రిగారు చెప్పేది మరొకటి గత 8 మాసాల నుంచి వృద్ధాప్యపు పెన్షను వారికి చెల్లించకుండా ఉన్న విషయం వాస్తవమా ? మా నియోజక వర్గంలో జూన్ నెల నుంచి పేమెంటు లేదు. ఉందని చెప్పమనండి.

During the last June, there was no payments. I do not know how he is getting such an information from the Department. Let him verify atleast now.

ఇందులో చనిపోయినవారు 25, 30% ఉన్నారు పెన్షను రాకుండా, మీరు ఎప్పటివరకు వారికి ఇచ్చారు ? మీరు ఎప్పటివరకు బకాయి ఉన్నారు. ఎప్పటినుంచి అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి ?

శ్రీ కె రంగారావు:— బకాయిలు ఉన్నటువంటి వారందరికీ గత నెల వరకు ఇచ్చామని మనవి చేసాను. గత 8 మాసాలనుంచి రాలేదని గౌరవ సభ్యులు చెబుతున్నారు. మేము బకాయిలు చెల్లించుటకు నిధులు ఇచ్చాము. వారికి ఏ కారణంచేత ఇవ్వలేదో తెలియదు. వారు ఎవరికి రాలేదో చెబితే దానిమీద చర్యలు తీసుకుంటాను. ఆ వృద్ధాప్యపు పెన్షను రాకుండా చనిపోయినవారు చాలా మంది ఉన్నారని అన్నారు. నిధులకొరతవల్ల మేము వెంటనే ఇవ్వలేకపోయాము. బకాయిలు అన్నీ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎవరికి రాలేదో వారు చెబితే మేము దానిమీద చర్య తీసుకుంటాము, చనిపోయిన వారికి ఇవ్వడం సాధ్యం కాదు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—అధ్యక్షా, ఊరికినే ప్రశ్నవేసి సరదా పడాలని మాకు లేదు. 4-3-79 నాటికి జిల్లా కలెక్టరుద్వారా శాన్‌క్షన్ అయిన ఓల్డేజి పెన్షన్ డబ్బులేక ఆగిపోయింది. దానికి మీరు ఏమి చర్య తీసుకున్నారు. గౌరవనీయసభ్యులు శాసనసభలో చెప్పినప్పుడు మరలవారిని మీరు వ్రాసి ఇవ్వండి మేము చూస్తాము అనడం సమంజసంకాదు. ఒక విషయం శాసన సభలో చెప్పినప్పుడు అదే రిప్రజెంటేషను. ఆ విషయాన్ని మీరు డిపార్టుమెంటుద్వారా ఎంక్వయిరీ చేసి చెప్పడం మంచిది.

శ్రీ కె. రంగారావు:—నేను స్పష్టంగా మనవి చేశాను. కొత్తగా మంజూరు చేయబడ్డవి నిధుల కొరత వల్ల ఇవ్వడంలేదు. నిధులు రాగానే తప్పకుండా కన్సిడర్ చేస్తామని మనవిచేస్తున్నాను. ఎరియర్స్ అన్ని చెల్లించండి అని చెప్పి వారికి నిధులు పంపడం జరిగింది. పూర్తిగా ఇచ్చినాము అని అధికారులు మాకు సమాచారం ఇచ్చినారు. గౌరవసభ్యులు చెప్పినది అసమంజసం అని కాదు. వారు సమంజసముగానే అడిగినారు వారు ఇక్కడ చెప్పినది రిప్రజెంటేషను కాదు అని మేము అనడంలేదు. అది రిప్రజెంటేషనే. వారు రిప్రజెంటేషను ఇవ్వకపోయినప్పటికి కూడా మేము వెంటనే జిల్లాలో ఉన్న అధికారులను సంప్రదించి సమాచారాన్ని సేకరించి తరువాత ఆ సమాచారాన్ని అందచేస్తాము.

9-03 a.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—10 వేల వరకు అప్లికేషన్సు బోగస్ అని కలెక్టరుగారు చెప్పారని గౌరవ సభ్యులు హౌసులో చెబుతున్నారు. మరి ఆ బోగసు అప్లికేషన్సుకి ఇస్తే అది కొద్ది మొత్తం ఏమీ కాదు. సుమారు 8 లక్షలు అవుతుంది. అందుచేత ఈ విషయాన్ని గురించి మంత్రిగారు ప్రత్యేకంగా విచారణ జరిపిస్తారా ?

శ్రీ కె. రంగారావు:—అది వాస్తవం అయినట్లయితే తప్పకుండా చర్య తీసుకుంటాము. నేను వెంటనే ఈ వేళో రేపో కలెక్టరుగారితో మాట్లాడి నిజంగా అటువంటి పరిస్థితి అక్కడ ఉంటే దానికి బాధ్యులు అయిన వారిమీద చర్య తీసుకుంటాను.

## Master plan for Improvement of Public Libraries

201—

*5242 Q-Sri B. Rama Subba Reddy (Kanigiri):-Will the Minister for Tourism, Women and Child Welfare be pleased to state:

(a) whether it is a fact that a master-plan has been worked ou for the improvement of Public Libraries in the State; and

(b) if so, the details of the said plan?

పార్లమెంటరి సెక్రటరి (శ్రీమతి టి. సత్యవతి):—

(ఎ) పౌర గ్రంథాలయాలను అభివృద్ధిపరచటానికి ఒక బృహత్ ప్రణాళిక తయారు చేయబడుతున్నది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి :—ఈ గ్రంథాలయాలు క్రొత్త జిల్లాలలో ప్రకాశము జిల్లా మెదలైన జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు అయినా ఈ బాన్ తీసివేసి చిన్న చిన్న బ్రాంచెస్ ఓపెన్ చేయించడానికైనా మంత్రిగారు అవకాశం కలుగజేస్తారా?

శ్రీమతి రోడామిస్త్రీ :—లైబ్రరీ ఓపెన్ చేయడానికి ఏమీ బాన్ లేదు. క్రొత్త స్టాఫ్‌ని అపాయింటు చేసేదానికి బాన్ ఉంది. If they are allocating within their own staff, we have nothing to say. The Committee appointed is looking every thing. Wherever there is over-staff, they are being diverted from one Library to another.

శ్రీ కె. వి. పతి (పుంగనూరు) :—అధ్యక్షా గ్రంథాలయాలు క్రొత్తగా 1979–80 సంవత్సరములో మీరు ఎక్కడైనా ప్రారంభం చేశారా?

శ్రీమతి రోడామిస్త్రీ :—అది వేరే ప్రశ్న.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారికి టూరిజం మీద ఉన్న ఇంటరెస్టు లైబ్రరీ మీద ఉన్నట్లు కనబడడంలేదు. క్రొత్త లైబ్రరీస్ ఓపెన్ చేసినా ఉన్న స్టాఫ్‌నే సర్దుకోవాలి అన్నారు. ఉన్న స్టాఫ్‌ని ఎవరు వదలి పెడతారు. అందుచేత కనీసం ఒక టార్గెట్ పెట్టుకొని ఈ సంవత్సరంలో ప్రత్యేకంగా లైబ్రరీ లేని ప్రాంతాలలో క్రొత్తగా ఓపెన్ చేయడం కోసము ప్రత్యేకమైన ప్రయత్నం చేసి న్యూ లైబ్రరీస్ ఓపెన్ చేయడానికి ఏర్పాటు ఏమైనా చేయిస్తారా ?

Smt. Roda Mistry:— As I have already mentioned, out of the budget allotted, 85%goes for maintaining the staff. Hardly nothing is left for purchase of books for the Library. The question of opening new Liabraries is also there. We are anxious to open new libraries. We have taken away all the Grandhalaya Samsthas and even contingent staff were paid for the last year. Another point is whenever a New Library is started, they insist on employing new staff and there the difficulty arises. Wherever they can have libraries adjusting with the available staff, there is no problem. If they have voluntary staff, there is no problem, In regard to having new staff only we are having difficulties i.e. ban on appointment, etc. However, we will look into the matter after the Committee Report is given.

## Steel Plant at Vizag

193—

*5368 Q.-Sri Poola Subbaiah;—Will the Chief Minister be pleased to state:

(a) whether the comprehensive Steel Plant is finalised at Visakhapatnam by the Centre;

(b) whether it is a fact that the Central Government entered into an agreement with the Soviet Union in this regard; and

(c) if so. the stipulated terms in the agreement?

ముఖ్యమంత్రి (డా. ఎం. చెన్నారెడ్డి):—(ఎ) (బి) అవునండి.

(సి) ఇది ముఖ్యంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడుకు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాబట్టి దీనిని గురించి స్టీలు అథారిటీ ఆఫ్ ఇండియా వారిని కోరడం జరిగింది. వారినుండి సమాధానం రావలసి ఉంది.

శ్రీ పూల సుబ్బయ్య :—ఆ ఎగ్రిమెంటు టరమ్స్ ఏమిటో చెబుతారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—దాని డిటెయిల్స్ మనకు సంబంధంలేదు. మనకు అక్కడ ఫ్యాక్టరీ రావడం కావాలిగాని ఎవరు ఎంత తీసుకుంటున్నారు అనేది అది ఇంటర్నల్ ఎఫెయిరు. అది స్టీల్ ఇండస్ట్రీస్ ఎఫెయిర్. మేము అడిగినాము, వస్తే చెబుతాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—దాదాపు 2500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. 84 లో మొదటి దశ ప్రారంభం కావలసి ఉంది. మరి ఇప్పటి వరకు కన్సిడరబుల్ ప్రోగ్రెస్ కనపడడంలేదు. దానికి బడ్జెట్ ఏమైనా కేటాయించారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ఈసారి వారు బడ్జెటులో ఎంత పెడతారో తెలియదు. పోయినసారి కొంత పెట్టివున్నారు. పని తృప్తికరంగా పెద్ద ఎత్తున జరగడానికి ఎక్కువగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉందన్న గౌరవ సభ్యుల అభిప్రాయంతో మేముకూడా ఏకీభవిస్తున్నాము. ఈ మధ్య సోవియట్ రష్యా డెప్యూటి ప్రధానమంత్రి వచ్చినప్పుడు ఇప్పుడు ఉన్న ప్రోగ్రెస్ బాగానే జరుగుతున్నట్లు చూశారు.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇది కాంప్రహెన్సివ్ స్టీలు ప్లాంటేనా లేక మీడియమ్ సైజు స్టీలు ప్లాటుగాగాని, బ్లాస్టు ఫర్నేసుగా గానీ పెడతారా ? ఎందుకంటే దీనిగురించి వేరు వేరు విధాలుగా వినవస్తున్నది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇది కాంప్రహెన్సివ్ స్టీలు ప్లాంటు. దాని గురించి మిగతా వివరాలు మనకు ఇప్పుడు అనవసరం.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—ఈ సంవత్సరానికి 40 కోట్లు పెట్టి టెండర్లు కూడా పిలిచారు. ఆ 40 కోట్లు కూడా రిలీజ్ కాలేదు. వచ్చే సంవత్సరానికి 50 కోట్లన్నా ఉంటేగాని పనులు జరగవు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళినప్పుడు ఈ సంవత్సరానికి ఆ బడ్జెటు వచ్చేట్లుగా ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ఈ విషయాలు మేము వారి దృష్టికి తీసుకు వచ్చాము. ఈ సంవత్సరం బడ్జెటులో ఎంత పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారో నాకు తెలియదు. నేను తప్పకుండా వారి దృష్టికి తీసుకువస్తాను.

## Appointment of persons of other States in the highest post in Steel Plant

194—

*5570 Q.—Sri G. Malikarjuna Rao :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Central Government has appointed persons belonging to other states inthe three highest posts in the steel plant proposal to be established at Visakhapatnam;

(b) the steps taken by the Government thereon.

(c) the procedure being followed in other States in such cases; and

(d) whether this is contrary to the said procedure ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—(ఎ),(బి) (సి),(డి) విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సంస్థ. విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో నియామకాలకి సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుంది.

అయినప్పటికీ, ఉన్నత స్థాయి పదవులతోపాటు అనేక ఇతర ఉద్యోగాలలో నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నది. 9-10 a.m.

శ్రీ జి. మల్లిఖార్జునరావు :—ఇందులో ముఖ్యంగా మూడు ఉన్నత పదవులకు ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారిని నియమించారని ఉన్నది. ఆ మూడు పదవులు ఏమిటి ? బయటివారిని నియమించడానికి కారణం ఏమిటి ? ఇక్కడ అర్హులైన వారు లేక బయటి నుంచి తీసుకువచ్చారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—పర్సనల్ మేనేజరుగా మహాపాత్రను ఒరిస్సాకు సంబంధించినవారిని వేశారు. అప్పుడు ఉక్కుమంత్రిగా ఉన్న పట్నాయక్ గారికి మేము ఈ విషయం వ్రాయడం జరిగింది. ఆయన వేరే స్టీలు ప్లాంట్ లలో పనిచేసి అనుభవం ఉన్నవారిని పెట్టాము. ఎవరు ఆఫీసరుగా ఉన్నా కొన్ని నియమాలు వారు పాటిస్తారు, రు; 800 జీతం కన్నా తక్కువ ఉన్న పదవుల్లో స్థానికంగా ఉన్నవారిని పెట్టాలని, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి నుంచి పెట్టాలని వారు నాకు ఉత్తరం వ్రాసారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా వారితో ఈ విషయాన్ని తీసుకుంటున్నాము.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—పర్సనల్ మేనేజరు గురించి చెప్పారు; ఇది కాక ఇంకో రెండు ఉన్నత పదవులకు ఒకరిని బెంగాలు నుంచి, ఒకరిని తమిళనాడు నుంచి తీసుకోడానికి నిర్ణయం తీసుకున్నారు. అట్లా కాకుండా సేలం ఉక్కు ఫ్యాక్టరీలో ఎట్లా వేశారో అట్లాగే-ఉన్నత పదవులలో సాధ్యమైనంతవరకు మన

తెలుగువారినే వేయాలనే అభిప్రాయం కేంద్రానికి కూడ ఉన్నట్లు ప్రకటించారు కాబట్టి-ఆ విషయమై తగు చర్య తీసుకుంటారా ?

డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి :—పట్నాయక్‌గారు మంత్రిగా ఉన్నప్పుడు, మొదలు పెడుతున్నప్పుడు నాతో చెప్పారు. మాకు వ్రాసారు కూడా. సంతృప్తికరమైన అభ్యర్థుల జాబితా ఒకటి పంపడం జరిగింది. దానితో తృప్తి పడుతున్నాము అనే మాట కాదు. వారు చెప్పింది ఏమంటే-స్టీల్ అథారిటీ వారికి ఇతర రాష్ట్రాలలో ఉన్న ఫ్యాక్టరీలలో పనిచేసి అనుభవం ఉన్నవారు ఉన్నారు కాబట్టి వారిని ఇక్కడ నియమించడం జరిగిందని. ఆ ఆర్గ్యుమెంటు నాకు నచ్చలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—ఈ ఆఫీసర్ల పదవుల విషయమే కాకుండా ఒకసారి వారిని నియమించడం జరిగితే మిగతా ఉద్యోగాలు కూడా వారి ప్రాంతం వారికే ఇచ్చుకోడానికి వారు ఇంట్రెస్టు చూపిస్తారనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. సభ్యుల ఆందోళన అక్కడ ఉన్న ప్రజల ఆందోళన రాష్ట్రప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈ మధ్య ఒరిస్సాలో అక్కడి ప్రాంతం ఉద్యోగస్తులు-సోనా బెల్లో మన తెలుగు ఉద్యోగస్తులను తన్ని, తరిమి వేయడం జరిగింది. మనకు కళ్ళనీళ్లు కారే పరిస్థితి వచ్చింది, ఇలాంటి పరిస్థితులు ఇతరత్రా రాకుండా ఉంచేందుకు కొత్త ఉక్కు మంత్రితో రాష్ట్ర ప్రజల సెంటిమెంట్సు, లెజిస్లేటర్సు సెంటిమెంట్సు చెప్పి ఈ పరిస్థితి మార్చడానికి చర్య తీసుకొనడానికి ముఖ్యమంత్రి ఆలోచిస్తారా ?

డాక్టరు ఎమ్. చెన్నా రెడ్డి :—ఇదివరకే చేస్తున్నామని చెప్పాను. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆధోరణిలోనే ఆలోచన చేస్తున్నది. మళ్ళీ కొత్త చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఒక పోస్టు గురించి మాత్రమే చెప్పారు మూడు పోస్టులు అడిగాము. ఇకమీదట ఎవరిని నియమించినా వారిని రిప్లేస్ చేసి ఆంధ్రప్రదేశ్ వారితో ఈ పోస్టులు నింపడానికి చర్య తీసుకుంటారా ? కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన విధానం కాబట్టి, రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది కాబట్టి ఒక నిర్ణయం తీసుకొని ప్రయత్నం చేస్తారా ?

డాక్టరు ఎమ్. చెన్నా రెడ్డి :— నేను స్పష్టంగా చెప్పాను. All matters pertaining to appointments in the Vizag steel plant are decided by the Government of India. అది వాళ్లు చేసినారు. దానిపైన మేము ఆక్షేపణ తెలిపాము. దానిని పర్యాన్య చేస్తాము.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—ముఖ్యమంత్రి దగ్గర సమాచారం ఉందో లేదో తెలియదు. ముగ్గురు-మహాపాత్ర, పర్సనల్ మేనేజర్; పండా, మేనేజర్ ఫైనాన్స్ ఒరిస్సా నుంచి వచ్చారు, కుమారస్వామి, ఛీఫ్ కమర్షియల్ మేనేజర్ తమిళనాడు నుంచి వచ్చారు. వీరు ముగ్గురూ పై రాష్ట్రాల నుంచి వచ్చారు ఇంటర్‌వ్యూ చేసినప్పుడు వాళ్లు ఒరియాలో తమిళంలో అడిగితే మన తెలుగు అభ్యర్థులు సమాధానం చెప్పలేకపోయారు. చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి

అక్కడ ఆందోళన జరుగుచున్నది. ఇంటర్‌వ్యూలో 180 మందిని సెలక్టు చేసి మెడికల్ టెస్టు అయిపోయిన తరువాత కూడా ఇంత వరకు వారికి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్సు ఇవ్వకుండా ఆపు చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిని ఆలోచించమని కోరుతున్నాను. సేలంలో బొకారాలో రూర్కెలలో భిలాయ్‌లో ఆంధ్రులను ఇతర రాష్ట్రాల వారిని వేయలేదు. తెలుగు వచ్చిన సీనియర్ ఆఫీసరును ఇక్కడ పర్సనల్ మేనేజరుగా వేసి, వచ్చే పోస్టులలో తెలుగువారిని వేస్తే న్యాయం జరుగుతుంది ముఖ్యమంత్రి ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటూరాని అడుగుతున్నాను.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—వారు కొత్త విషయమేమి చెప్పలేదు. పేర్లు చెప్పారు. అవి మాకు తెలుసు ఆందోళన జరుగుతున్న విషయం తెలుసు. ఒరియాలోనే జవాబు ఇవ్వవలసిన పరిస్థితి తెలుసు. గౌరవసభ్యులకు స్పష్టమైన సమాచారం ఉంటే ఎమ్.పి. లకు, లేక మాకు పంపితే పార్లమెంటులో ప్రశ్నలు వచ్చేట్లు చూస్తాము.

## Investment for the Industries in Backward areas in the State

195—

*2629 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narasaraopet) :— Will the Chief Minister be pleased to state :

(a) whether there is any special development activity by the Government to industrialise the backward areas in the State;

(b) if so, the investment made; and

(c) how many industries were set-up till today?

డాక్టర్ ఎమ్, చెన్నారెడ్డి :—(ఎ) అవునండి.

(బి) 31-1-1980 తేదీ వరకు రూ. 550,09 కోట్లు పెట్టుబడిపెట్టినారు.

(సి) 31-1-1950 తేదీ వరకు 10,791 పరిశ్రమలు నెలకొల్పారు.

శ్రీ యం. వెంకయ్య నాయుడు:— ఈ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో కొత్తగా పరిశ్రమలు పెట్టేవారికి కొన్ని ఇన్‌సెన్‌టివ్స్ ఇస్తోంది. ఈ వెనుకబడిన ప్రాంతాలలో గిరిజనులకు సంబంధించిన భూములు ఏవయితే ఉన్నాయో ఆ ప్రాంతాలలో వాటిని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా కొత్తగా పరిశ్రమలు పెట్టేవారికి ఇవ్వడానికి నిరాకరిస్తున్న కారణంగా వారు ఫైనాన్సు చూసుకొని, స్కీమ్సు రెడీ చేసుకొన్నాక అవి ఆగిపోతున్నాయి అన్న విషయం ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందా. వస్తే దానిని తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనిన చర్యలు ఏమిటి ?

డాక్టరు యం చెన్నారెడ్డి:— వెనుకబడిన ప్రాంతాలు అనేటటువంటివి కేంద్రప్రభుత్వానికి ఉన్నటువంటి యార్డ్‌స్టిక్ ప్రకారంగా నిర్ణయించేశాము. ఆ ప్రాంతాలలో వారికి ఈ సౌకర్యాలు కల్గించడం జరుగుతూ ఉంది,

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఎక్కడైనా లేకపోతే వాటిని కలిగించేబాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. మేము చేయలేదు అంటే తప్పకుండా చూస్తాము.

శ్రీ యం. వెంకయ్య నాయుడు.— నేను అడిగినది అది కాదు. వెనుకబడిన ప్రాంతాలుగా డిక్లేర్ చేసిన ప్రాంతాలలో పరిశ్రమలు పెట్టటం కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్సు కార్పొరేషన్సును అప్రోచ్ అయి, అన్నీ సిద్ధము చేసుకొన్న తరువాత లాండు ఎలియనేషన్ జరిగిన ప్రాంతాలలో ప్రొహిబిట్ చేయడం వల్ల కొన్ని పరిశ్రమల స్థాపన ఆగిపోయిన విషయం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? భూమిని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను వారు కొనిగాని, లీజ్‌కు తీసుకొని గాని పరిశ్రమలు నెలకొల్పేవారికి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి:— నా దగ్గర వెంబడే సమాచారము లేదు. ప్రభుత్వ దృష్టికి అటువంటి ఇబ్బందులు ఏమైనా వచ్చి ఉంటే వాటిని ఎలా అధిగమించాలి అన్న ఆలోచన చేస్తాము.

శ్రీ బి. జ్ఞానప్రకాశం (దర్శి):— వెనుకబడిన ప్రాంతాలలో ప్రకాశం జిల్లా దర్శి తాలూకా బాగా వెనుకబడిన ప్రాంతము. అక్కడ సున్నపు రాయి ఎక్కువగా ఉంది. అక్కడ సిమెంటు పరిశ్రమ పెట్టవచ్చు. ఆ ప్రాంతము వెనుకబడిన ప్రాంతముగా గుర్తింపబడిందా ? అక్కడ ఈ పరిశ్రమను డెవలప్ చేసేటందుకు అవకాశము ఉందా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి:— నా దగ్గర ఉండే లిస్టులో అది గుర్తింపబడినట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం వారి యార్డుస్టిక్ ప్రకారంగా పెట్టారు. వాటిని మార్చడానికి వెనుక ఫెర్నాండిస్‌గారు ప్రయత్నము చేశారు, ప్లానింగు కమిషన్‌కు ప్రపోజల్సు పంపించడం జరిగింది అన్నారు. అది ఇప్పుడు ఏమయిందో తెలియదు. ఈ ప్రభుత్వం వచ్చింది, మరల కనుక్కుంటాము.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— ఈ వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు పెట్టడానికి మెదక్ జిల్లా వెనుకబడిన ప్రాంతముగా గుర్తింపబడిందా ? మెదక్ జిల్లాలో ఏ ఏ ప్రాంతములు చేర్చబడ్డాయి? ఆ వివరాలు దయచేసి చెపుతారా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి:— మెదక్ జిల్లా మాత్రము చేర్చబడ్డది. అక్కడి ఏరియాస్ అన్న వివరాలు నా దగ్గర లేవు.

శ్రీ పూల సుబ్బయ్య:— ముఖ్యమంత్రిగారు చెబుతూ స్పెషల్ డెవలప్‌మెంట్ ఏక్టివిటీ అన్నారు స్పెషల్ డెవలప్‌మెంట్ ఏక్టివిటీకి గాను ఏ చర్యలు తీసుకొన్నారు ? బ్యాంకుల దగ్గరకు పోతే పరిశ్రమలు పెట్టేందుకు ఋణాలు ఇవ్వకుండా ఉన్నారు. పెట్టిన పరిశ్రమలకు కూడా ఇవ్వడం లేదు. అందువల్ల పెట్టిన పరిశ్రమలు ముందుకు పోకుండా నిలబడే ప్రమాదకరమైన పరిస్థితి వచ్చింది. అందువల్ల ముఖ్యమంత్రిగారు స్పెషల్ డెవలప్‌మెంట్ ఏక్టివిటీ క్రింద బ్యాంకులు పరపతి ఇవ్వాలనేది అమలు జరపడానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటారు ?

డాక్టరు యం. చెన్నారెడ్డి:- ఈ వెనుకబడిన ప్రాంతాలలో ఇస్తున్న ఇన్‌సెన్‌టివ్స్‌ను దృష్టిలో పెట్టుకొని 10.791 యూనిట్లు వచ్చాయి. వాటిల్లో రు. 550.09 కోట్లు ఇన్‌వెస్టు కూడా అయింది. 2:26,194 మందికి ఎమ్ప్లాయిమెంటు కూడా దొరికింది. కాబట్టి స్పెషల్ ఎఫర్ట్సు అంటే ఇన్‌సెన్‌టివ్స్ ద్వారా ప్రయత్నము చేస్తే పెట్టిన కార్యక్రమం ఈ విధంగా ఉందని మనవి చేస్తున్నాను.

## Transfer of the Bus Body Building Unit of Allwyn Company To A.P.S.R.T.C.

196—

*3950-(F) Q—Sarvasri M. Jagannatham (Wardhannapet) C. Janga Reddy (Syampet) V. Sivaramakrishna Rao (Badvel) M. Venkaiah Naidu and Cheachu Laxmaiah (Luxettipet) : —Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Govt have taken a decision in the year 1975 to the transfer the bus body building unit of Allwyn Company to A.P.S.R.T.C.:

(b) if so, the reasons for not transferring the same from Allwyn to A.P.S.R.T.C. so far; and

(c) whether it is also a fact that Allwyn Company is paying Rs. 5000/- on each bus body built by them to Government towards Sales tax?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు,

(సి) ఆల్విన్ కంపెని, తాము తయారుచేసే ప్రతి బస్సు బాడీకి అమ్మకం పన్ను క్రింద రూ, 5000/-లు చొప్పున ప్రభుత్వానికి చెల్లిస్తుండిన మాట నిజమే, ఇప్పుడు ఒక్కొక్క బస్సు బాడీకి అమ్మకంపన్ను సుమారు రూ. 8,000-లు గా ఉంటున్నది,

## Laying of Circular Railway Line Connecting Industrial Centres of Hyderabad City

202—

*5411 Q.—Sri K. B. Siddaiah:—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that blue prints have been prepared for laying of circular Railway line connecting important places and Industrial centres of Hyderabad City;

(b) the expenditure to be incurred for the implementation of this scheme: and

(c) the time by which it will be implemented?

Minister for Roads and Buildings (Sri K. Rosaiah):—

(a) A preliminary traffic-cum-Engineering Survey for providing rail transport facilities between the work centres and the Industrial areas within the limits of Hyderabad metropolitan region was undertaken as deposit work for Andhra Pradesh Industrial Infrastructure Corporation and Hyderabad Urban Development Authority. The Survey was completed in 1979.

(b) The estimated cost of the proposals is roughly Rs. 45.09 crores as obtained from the survey report.

(c) The Survey report is under examiuation of S. C. Railways.

శ్రీ కె. బి. సిద్ధయ్య :—ఇది ఇప్పటికి కేంద్రప్రభుత్వం యొక్క కన్సిడరేషన్‌లో ఉందని మంత్రిగారు చెప్పుతున్నారు. మనకు స్వాతంత్రము వచ్చిన తరువాత ఒక్క రైల్వే లైన్ కూడా కొత్తగా రాలేదు. కర్నాటకలో ఆర్. అండ్ బి. డిపార్టుమెంటులో ఒక రైల్వే సెల్ ను అధికంగా రైల్వే లైనులు రాబట్టుకొనే దానికి కేంద్రప్రభుత్వముతో సంప్రదింపులు చేసేదానికి ఏర్పాటు చేశారు. ఇటువంటిదానికి ప్రభుత్వం ఏమైనా పూనుకుంటుందా ?

శ్రీ కె. రోశయ్య :—అది ఆలోచిస్తాము.

## Rail Wagon Repairs Workshop at Tirupathi

203—

*4874 (G)Q–Sri B. Sammaiah (Parkal):—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that the Central Government decided to establish Rail Wagon Repairs Workshop at Tirupathi in Andhra Pradesh; and

(b) if so, the total Budget allotted for its establishment and the employment facility in the State?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—

(ఎ) అవునండి. తిరుపతిలో ఒక క్యారేజి మరమ్మతు వర్కుషాపు ఏర్పాటు చేయనున్నారు.

(బి) మొదట్లో ఈ వర్కుషాపుకు రూ, 10 కోట్లు వ్యయం అవుతుంది తదుపరి దానిని ఇంకా విస్తరింపజేయడానికి అవకాశం ఉంటుంది. ఈ ఫ్యాక్టరీలో సుమారు 3000 ల మందికి ఉద్యోగ వసతి ఉంటుంది.

శ్రీ బి. సమ్మయ్య:—తిరుపతిలో రైల్వే పెట్టెల మరమత్తు కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు చెప్పారు. అదే విధంగా కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదన కలదా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి:— అప్పుడు మూడు స్థలాలను చూపించడం జ్ఞాపకం ఉండి ఉండవచ్చు. ఆ మూడు స్థలాలు కాకుండా మద్రాసులో నిర్ణయం చేసిన తరువాత కూడా మహా కష్టము మీద విశ్వ ప్రయత్నము చేసి మార్పు చేయడం జరిగింది. ఇంతట్లో కాజీపేటలో అంటే కష్టం.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:— ఇది తిరుపతిలో వచ్చినందుకు ఎంతో సంతోషం....

శ్రీ యం. వెంకయ్యనాయుడు.— తిరుపతికి వచ్చేవారందరికి ఏమి అవుతోందో, అది దీనికి కూడా కాకుండా ఉంటే చాలా సంతోషం.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:—గతములో రెండుసార్లు దీనికి పునాదిరాయి వేయాలని మన ప్రెశిడెంటు గారి ప్రోగ్రాము ఫిక్సు చేసిన తరువాత అవి తారుమారు అయినది. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అక్కడ పునాదిరాయి వెంటనే వేస్తే iota of doubt for the establishment of this factory అది పబ్లిక్ మైండ్‌లో పోతుందని దానిని సత్వరంగా తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— అది నిజమే. రెండు పర్యాయాలు రాష్ట్రపతి గారు అంగీకరించిన తరువాత అప్పటి రైల్వేమంత్రి దండావతేగారు జబ్బు పడి అనారోగ్యంగా ఉండడం జరిగింది. ఆ రెండు పర్యాయాలు వారు లేకుండా చేయడం బాగుండదని ప్రెశిడెంటు గారు దానిని పోస్టుపోన్ చేసుకొన్నారు. ఇప్పుడు తిరిగి మరల పెట్టమని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైల్వే వారికి వ్రాశాము. వారు ప్రెశిడెంటుగారిని మర్యాదకు కోరవలసి ఉంటుంది. మరల మేము కూడా రైల్వే వారిని కోరుతాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు (చంద్రగిరి) :— రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఏమైనా రిజర్వేషన్సు పెడుతున్నారా ? లోకల్ యం.యల్.ఏ. లను కాని యం. పి. లను కాని అక్కడ కన్సల్టేటివ్ కమిటీలలో మెంబర్సుగా వేసే దానికి ప్రతిపాదన ఉందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— జనరల్ పబ్లిక్ సెక్టర్ పరిశ్రమకు ఉండే రూల్స్ దీనికి కూడా అప్లయి అవుతాయి. కాని లోకల్‌గా ఉన్న వారికి రూ. 800 జీతము వరకు ఎంప్లాయిమెంటు ద్వారా వచ్చే సౌకర్యము ఒప్పుకున్నది ఉంటుంది. కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఎవరయినా ఉంటారు కాని అనధికారులను తీసుకోరని నేను అనుకుంటాను.

Body Building factory for A. P. S. R. T, C. Buses at Gannavaram

204—

*4844 Q.— Sarvasri M. Omkar, K. Satyanarayana, Smt. M. Swarajyam (Thungthurthy) and Sri N. Raghava Reddy (Nakrekal):- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is fact a that the Government have recently decided to establish one body building facory for APSRTC buses at Gannavaram in Krishna District;

(b) if son the details thereof; and

(c) the time by which it will be established;

రవాణాశాఖ మంత్రి (శ్రీ) ఎ. వెంగళరెడ్డి :—

(ఎ) కృష్ణా జిల్లా, విజయవాడదగ్గర గన్నవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీ రోడ్డు రవాణా సంస్థ నిమిత్తం బస్సు బాడీ బిల్డింగు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని
9-30 a.m. సంస్థ ఇటీవల నిర్ణయించింది.

(బి) గన్నవరం వద్ద స్థలం ఎంపిక పని ఇదివరకే జరిగింది. అంతిమంగా నెలకు 100 బాడీల నిర్మాణ శక్తి వుండేటట్లు ఒక బస్సు బాడీ బిల్డింగు ఫ్యాక్టరీని నెలకొల్పాలని సంస్థ సంకల్పిస్తున్నది. ప్రారంభంలో నెలకు 40 బస్సు బాడీలను నిర్మించాలని సంస్థ అనుకొంటున్నది.

(సి) సంస్థ పథకాల ప్రకారం, బాడీ బిల్డింగు యూనిటు 1981-82 సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించగలదు.

శ్రీ యం వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, మొన్న ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారు సమాధానం చెబుతూ దానికి సైట్ సెలక్షన్ ఇంకా కాలేదన్నారు. సైట్ సెలక్షన్ ఎప్పుడు అవుతుంది? 81 నాటికి కంప్లీట్ ప్రొడక్షన్ మొదలు పెట్టాలంటే మొదట సైట్ సెలక్షన్ కావాలి కదా? దానికి డేట్ నిర్ణయించారా? లేకపోతే ఇప్పుడు నిర్ణయిస్తారా?

శ్రీ ఎ. వెంగళరెడ్డి:— అధ్యక్షా, ఆ విధంగా ప్లానువేయడం జరిగింది. 80-81కి పూర్తి కావాలి. మేము సైట్ ఐడెంటిఫై చేయడం జరిగింది. దానికి మిగతా ఫార్మాలిటీస్ అన్ని కావాలి.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

204—A

### Location of Co-operative Spining yarn Mill at Narasannapeta, Srikakulam District.

S.N. Q. No. 5766-D–Sri Gouthu Latchanna:-Will the Minister for Election and Textiles be pleased to state:

(a) whether it is a fact that there is a proposal to locate Co-operative Spinning Yarn Mill at Narasannapeta, Srikakulam district; and

(b) if so, the stage at which it stands now?

ఎన్నికలు, జౌళి శాఖమంత్రి (శ్రీ సి. దాస్):-(ఎ) శ్రీకాకుళం జిల్లాలో ఒక సహకార నూలు మిల్లును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నది. అయితే దానిని నరసన్నపేటలో ఏర్పాటు చేయాలా లేక జిల్లాలో ఇంకెక్కడన్నా ఏర్పాటు చేయాలా అన్నది ఇంకా నిర్ణయం కాలేదు.

(బి) నూలుమిల్లు ఏర్పాటుకై ఒక సహకార సంఘాన్ని రిజిష్టరు చేయవలసిందిగా ఉత్తరువు చేయబడింది. ఇప్పటి వరకు వాటా మూలధనంగా రూ. 11,500ల మొత్తం వసూలు చేయబడింది సంఘం యొక్క వాటా మూలధనానికి రూ. 7 లక్షల మేరకు విరాళాలు ఇస్తామని వాగ్దానాలు చేశారు.

శ్రీ పైడి శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ఇదివరకు ప్రైవేటు సెక్టారులో ఒక స్పిన్నింగు మిల్లు ప్రారంభం చేయడంకూడా జరిగింది. అది రూపాయి డీవాల్యూయేషన్‌మీద క్లోజ్ అయిపోయింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు సర్వే రిపోర్టు ఇస్తే వాళ్ళు కో-ఆపరేటివ్ సెక్టార్ ప్రెజెంట్ వాల్యూకి అది ట్రాన్స్‌ఫర్ చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు సర్వే రిపోర్టు పంపించారు. జాయింట్ డైరెక్టరు వెళ్ళి ఇన్స్‌స్పెక్టు చేసారు; నరసన్నపేటలో పెట్టినా, జిల్లాలో ఇంకేప్రాంతంలో పెట్టినా 40 లక్షలు షేర్ కేపిటల్ కావాలి. ప్రస్తుతం ఆ డిస్ట్రిక్టులో రావడం చాలా కష్టం. అందువల్ల ఇప్పుడున్నటువంటి స్పిన్నింగ్ మిల్స్ 300 మెంబర్స్‌తో సహా కో-ఆపరేటివ్ సెక్టార్ ప్రెజెంట్ వాల్యూ ఆఫ్ దిషేర్ కేపిటల్ ప్రకారం మీరు ట్రాన్స్‌ఫర్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ రిపోర్టు తెప్పించి పరిశీలనచేసి హౌస్‌లో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ సి. దాస్ :— అధ్యక్షా, రిపోర్టు విషయం నాకు తెలియదు. ఏదో బిల్డింగ్ ఉంది. అంటున్నారు, అది ఉచితంగా ఇస్తారో లేక మేము ఏదైనా కాంపెన్సేషన్ ఇవ్వాలో తెలియదు. ఇవన్నీ పరిశీలనలో ఉన్నాయి. స్థలము ఇంకా నిర్ణయించరేదు. ఆ విషయం కూడా ఆలోచించి నిర్ణయం చేస్తాం.

శ్రీ పైడి శ్రీరామమూర్తి :—అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్లు కనస్ట్రక్షన్ చేసే స్థలం గోడౌన్సుకు వాళ్ళు అద్దెకు ఇచ్చివేసారు. ఎలక్ట్రికల్ లైనుకూడాఉంది కావలసిన స్పేస్ ఉంది. అది ప్రైవేటు సెక్టారులో స్టార్టు అయింది. 30 మంది పార్టునర్స్ ఉన్నారు. 300 మందిపార్టనర్స్‌తోప్రెజెంట్ వాల్యూకికో-ఆపరేటివ్ సెక్టారు క్రింద ప్రభుత్వానికి మేము ఇస్తామంటున్నారు. కలెక్టరుగారు దానిని ఎసెస్ చేయించారు. టెక్స్‌టైల్ డిపార్టుమెంటు నుంచి ఒక ఇంజనీరు వెళ్లారు. మంత్రిగారికి తెలియకుండా ఇదంతా ఎలా జరిగిందో నాకు అర్థం కావడంలేదు, నరసన్నపేటలో పెడితే 40 లక్షలు షేర్ కేపిటల్ రావాలంటే ఇటువంటిది ఏదో ఒకటి ఉండాలి. అందువల్ల ఫైలు తెప్పించి చూస్తారా?

శ్రీ సి. దాస్ :—అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్స్ విషయం నిర్ణయించేందుకు దానికి నార్మ్స్ ఉన్నాయి. ఫీజిబిలిటీ రిపోర్టు మాకు రాలేదు. ఎక్కడ షేర్

కేపిటల్ వస్తుందో ఆ విషయం పరిశీలించి, ఎక్కడ ఫీజిబిలిటీ రిపోర్టు బాగా వస్తే అక్కడ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఇదికూడా దృష్టిలో పెట్టుకుంటాము.

## Fixing up of the Minimum wages to the Workers of Handlooms and power looms in the state

204-B : -

S.N. Q No.5766-S. Sarvasri B. Sammaiah, and D. Narsaiah:— Will the Minister for Elections and Textiles be pleased to state:

(a) whether there is any proposal with the Government to fix up the legal minimum wages (salaries) to the workers of handloom and powerlooms in the State similar to that of Karnataka;

(b) if so, the minimum wages fixed to ladies and gents; and

(c) if not, when it will be materialised;

ఎన్నికలు, జౌళి పరిశ్రమశాఖ మంత్రి (శ్రీ సి. దాస్):— (ఎ) లేదండి. అయితే చేతిమగ్గాల పరిశ్రమలోని పనివారికికనీస వేతనాలు నిర్ణయిస్తూ ప్రభుత్వం 1975 సెప్టెంబరులో ఉత్తరువులు జారీ చేసింది. మరమగ్గాల పనివారికి సంబంధించి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదిక అందవలసి ఉన్నది.

(బి) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

### STATEMENT PLACED ON THE TABLE

(Vide) Clause (b)

There is no difference in the wages fixed for ladies and gents. The following are the rates of wages for different processes connected with Handloom Weaving or different count groups of cotton yarn-grey Bleached Dyes and Printed.

| Sl. No. | Category of Work | All inclusive of minimum rates of wages | | | | |
|---|---|---|---|---|---|---|
| | Processes connected with Handloom Weaving | Count Groups of Cotton Yarn | | | | |
| | | Upto 26s | 27s to 40s | 41s to 60s | 61s to 80s | Above 81s |
| 1. | Drenching and winding of yarn boobing or prin winding per knot of 8400 yards. | 0.10 | 0.10 | 0.10 | 0.10 | 0.10 |
| 2. | Warping on Horizental or vertical or sectional warping machines per knot of 8400 yards. | 0.10 | 0.10 | 0.10 | 0.10 | 0.10 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|
| 3. | Street sizing or shed sizing including cost of starch per knot of 8,400 yards (oil extra) | 0.50 | 0.50 | 0.60 | 0.60 | 0.65 |
| 4. | Piecing for 120 ends (Punjam) | 0.06 | 0.06 | 0.06 | 0.06 | 0.06 |
| 5. | Dressing and Beaming for yard length of the Warp. | 0.06 | 0.06 | 0.06 | 0.06 | 0.06 |
| 6. | Exclusively Weft warping per knot of 8,400 yards. | 2.90 | 3.05 | 3.20 | 3 35 | 3.50 |

1. In case of hank sizing, one process of street of shed sizing is eliminated, in the case of twisted yarns also one process of street sizing or shed sizing is eliminated.
2. Where any category of employee is actually in receipt of higher rates of wages than those specified above, he/she shall continue to be paid such higher wage.
3. If any category is left out, minimum wage of that category of employees should be same as that of any other category mentioned above doing similar nature of work.
డా. ఎమ్. చెన్నారెడ్డి:— ఎత్తుకు పోతున్నారని ఊహించడమే తప్పు అది లేదు. 329 క్రింద యిచ్చిన దానికి టెలిఫోన్ చేసి మినిస్టర్‌తో, సెక్రటరీతో తెలుసుకోవడం కష్టము. తప్పకుండా వ్రాస్తాము. నిమిషాలలో పోయేది కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఈ సభకు యిన్‌ఫర్మేషన్ యివ్వవలసిన అవసరం లేదా?

మిస్టర్ స్పీకర్ :— పోవడం లేదని వారి అభిప్రాయము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి : — ఎసంప్షన్స్ అండ్ ప్రిజంప్షన్స్ కావు మనకు కావలసింది. ఇచ్చిన దాని మీద అవునా కాదా అని తెలుసుకొని చెప్పాలి గదా?

Mr. Speaker:—Yours also is a presumption. It is not a question of personal opinion. The Chief Minister has taken the responsibility. Definitely it is not being shifted.

Dr M. Chenna Reddy: —You would also see that nothing is very assertive or definite or indicative.

### (2) Entering of the Assistant Commissioner of Police into the room of Sri Janardan Reddy M.L.A. at New M.L.A.s Hostel.

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాద్) :—అధ్యక్షా, ఒకటవ తారీఖునాడు హోలీ పండుగరోజు ఖైరతాబాద్‌లో కాముని కాలుస్తూ ఉండగా పోలీసు వారు వచ్చి అక్కడ ఉన్నటువంటి యువకులను మీరు ఇండ్లలోకి పొండి అని బెదిరియడం జరిగింది. హోలీపండుగ మీకు తెలిసిన విషయమే. హైదరాబాద్ సికింద్రాబాద్‌లో రాత్రిపూట దినం పూట పిన్నలు పెద్దలు హోలీ ఆడే పండుగ. అయితే వారు ఇండ్లలోకి వెళ్ళిపోతూ ఉంటే పోలీసు వారికి వీరికి ఎదో క్లాష్‌లో పోలీసు వారు అదే రాత్రి కొద్దిమందిని ఏరెస్టు చేసి వారిని బాగా కొట్టిన తరువాత మరల ఆ రోజు ఖైరతాబాద్‌లో రంగుబట్టలలో ఎవరు కనిపించినా వారందరిని తీసుకుపోయి పోలీసు స్టేషన్‌లో బాగా కొట్టి మిమ్మల్ని చంపుతాము, మీ నోటిలో మూత్రము

పోస్తాము అని అంటున్నారు. కొట్లాటతో సంబంధంలేని వినోదకుమార్ అనే అతనిని అనవసరంగా పట్టుకు పోయినారు ఖైరతాబాద్ ప్రజలలో అన్‌రెస్టు వచ్చినది. కావున దయచేసి వారిని వదలివేయాలి అని నేను పోయి అడిగితే అక్కడ డి.సి.పి. గారు వదులుతాను అన్నారు. ఆ రోజున వదలకుండా మరల రెండవ తారీఖున అట్లనే అరెస్టు చేసిన వారి మధ్య కూడ చూపెట్టలేదు. రెండవ తారీఖున శ్రీనివాస్ అనే అబ్బాయిని పట్టుకుపోతే వాళ్ళ తమ్ముడు మా ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్స్, రూమ్. నం 2కు వచ్చినారు. 50, 60 మంది పిల్లలను పట్టుకు పోతున్నారని వచ్చినప్పుడు నేను ఇక్కడ అసెంబ్లీలో ఉంటిని. పోలీసు వారు ఎక్కడైతే గొడవ అయినదో అక్కడకి వచ్చి విజయకూమార్ అనే అబ్బాయిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. యూత్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్ హోలీ పండుగ గురించి ఎరేంజ్‌మెంట్ చేసిన దానికి అతను ప్రెసిడెంట్ ఉన్నాడు. కనుక అతనిని ఎమ్.ఎల్.ఎ క్వార్టర్సు నుంచి తీసుకువెళ్ళి అతనిని బాగా కొట్టినారు. నరసింగరావు అనే అబ్బాయిని రాజభవన్ ఎదురుగా మస్తులో ఉంటే అతనిని కూడ అక్కడ నుంచి పట్టుకు వెళ్ళి ఇద్దరిని తీసుకువెళ్ళి డబ్బు ఇస్తే మిమ్మల్ని కేసులో పెట్టము. లేకపోతే కేసు పెడతామని చెప్పారు. ఆ విధంగా నరసింగరావు అనే అబ్బాయి నుంచి వెయ్యి రూపాయలు తీసుకొని పేరు తీసివేసినారు. దౌర్జన్యంగా పోలీసువారు బాగా కొట్టిన తరువాత మూడు రోజులు అయినా కూడ కోర్టుకు పంపలేదు. నాలుగవ తారీఖున కోర్టుకు పంపించినారు. మేజిస్ట్రేట్ ఎదుట ఆ దెబ్బలు చూసినప్పుడు వారు బాధపడి ఉస్మానియా హాస్పటల్‌కు పంపించినారు. ఆ అసిస్టెంట్ కమిషనర్, సర్కిల్ యిన్‌స్పెక్టర్, సబ్ యినస్పెక్టరు అక్కడ గుడుంబ అమ్మే వారి దగ్గరకు వెళ్ళి, జువ్వ ఆడేవారి దగ్గరకు వెళ్ళి, వ్యభిచార చట్టం నడిపించే వారిదగ్గరకు వెళ్లరు, అక్కడ వారికి నెలకు మామూళ్లు వస్తున్నాయి. ఎక్కడైతే కాంగ్రెస్ కార్యకర్తలు మా కాన్‌స్టిట్యూయన్సీలో ఉన్నారో వారందరి యింటింటికి వెళ్ళి పట్టి వారిని కొట్టి డబ్బులు గుంజుకు వచ్చినారు. అటువంటి దౌర్జన్యం చేస్తున్నారు. ఎం.ఎల్.ఎ క్వార్టర్స్‌కు వెళ్ళినప్పుడు ఏదైనా సంగతి నన్ను అడిగేది ఉండె. నేను అసెంబ్లిలో వున్నాను. ఇక్కడ పోలీసు వారితో మాట్లాడినాను కూడ. అక్కడ అమాయకులు వచ్చినారు. ఇక్కడ మీ పర్మిషన్ తీసుకోకుండా, వార్డెన్ పర్మిషన్ తీసుకోకుండా, నా పర్మిసన్ తీసుకోకుండా రూమ్‌లోకి వెళ్లి, రూములో వున్న కాగితాలు తీసి, అక్కడున్న వారిని కొట్టి విజయకుమార్ అనే అబ్బాయిని పట్టుకుపోయి, కేసుతో సంబంధంలేని వారిపైన కేసు పెట్టినారు. ఈ విధంగా పోలీసువారు దౌర్జన్యం చేస్తున్నారు. ఎవరైతే అఫిషియల్స్ దౌర్జన్యంగా ప్రవర్తించినారో ఎవరైతే అమాయకులైన వారిని కొట్టినారో — ఆ వారిని; మరి వారిని — అట్టివారిపైన చర్య తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట):— అధ్యక్షా, శాసనసభలో శాసనసభ్యుడు ఉన్నారు. ఆతనికి తెలియకుండా, స్పీకర్ గారి పర్మిషన్ అయినా తీసుకున్నారో లేదో మాకు తెలియదు కనీసం వార్డెన్ దగ్గర అయినా అడిగారో లేదో తెలియదు. ఇట్లా తెలియకుండా ఒక శాసనసభ్యుడు ఉండేటటువంటి రూమ్‌లో ప్రవేశించి నానా భీభత్సంచేసి అక్కడ ఉండే కుర్రవాడిని, ఒక కార్యకర్తను తీసుకువెళ్ళిన సంగతి మిత్రులు చెప్పారు. అసలు జనరల్ డైయిరీలో, ఎఫ్.ఐ.ఆర్.లో నమోదు చేయబడిందా? ఎఫ్.ఐ.ఆర్. సబ్‌మిట్ చేశారా? ఆ ఎఫ్ ఐ ఆర్ లో విజయకుమార్ పేరు ఉన్నదా? అది ఆలోచన చేసినట్లయితే తరువాత మేము తెలుసుకొన్న దానిని బట్టి లేనిసంగతి తెలుస్తున్నది. వారు యిన్‌టెన్షనల్‌గా ఈ రూమ్‌లో నుంచి తీసుకువెళ్లాము కాబట్టి ఏదో ఒకటి ఈ కుర్రవాడిపైన కేసు బనాయించాలనే ఉద్దేశ్యంతో ఈ కుర్రవాడిపైన కేసు బనాయించడం జరిగిందని రూఢీగా తెలుస్తున్నది. ఈ సిట్యుయేషన్‌లో ఈ శాసనసభ్యుడికే గౌరవ ప్రతిష్టలు లేకుంటే శాసనసభకు గౌరవం పోయే పరిస్థితులు ఉన్నాయి. శాసనసభ్యుడి యింటిలో ప్రవేశించి ఆ యింటిలో నానా భీభత్సం చేసి పరిస్థితి. అక్కడ ఉండే వార్డెన్ గాని ఎటెండర్‌గాని చూశారా? ఊకమ్మడిగా పోలీసువారు ఆ రూమ్‌లో ప్రవేశించి ఆ రూమ్‌లో వుండే కుర్రవాడిని తీసుకుపోయారు. బాత్ రూమ్‌లు తీసివేసి. తలుపులు తీసివేసి నానా భీభత్సం చేశారు వారిపైన ఏ రకమైన చర్యలు తీసుకోవాలి. శాసనసభ్యులకే రక్షణ లేనప్పుడు ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని భావిస్తున్నారు. దీనిని గమనించి ఏరకమైన చర్యలు తీసుకుంటే బాగా ఉంటుందో ముఖ్యమంత్రిగారు యోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, ఇందులో రెండు విషయాలున్నాయి ఒకటి—గదిలోకి పోయి అతన్ని అరెస్టు చెయ్యడం; రెండవది—కేసు యొక్క వివరాలు. ఆ రాత్రి ఏమి జరిగింది, ఆ లోకాలిటీలో ఏమి జరిగిందనేది నాకు అర్థమైనంతవరకు, వారి నోటీసు చూసిన తరువాత, డిపార్ట్‌మెంట్ సమాచారం వచ్చిన దానినిబట్టి - ఆ లోకాలిటీలో ఏమి జరిగింది; కేసు ఏమిటి? వారిపై ఎవరెవరు ఏమి చేశారు? అనేది—

"On 3rd March, the Assistant Commissioner of Police entered my room in new M.L As Hostel and took into custody Vijay Kumar. I want to move this question if I am permitted...." That is what the notice says. కాబట్టి, ఆ వివరాలకు సంబంధించి నా వద్ద సమాచారం లేదు, ఇది యీ హౌస్‌కు సంబంధించి రాలేదు కాబట్టి దానిపై నేనేమీ మనవి చేయడం లేదు, రెండవ దానికి సంబంధించి—

Sri Vijay Kumar son of Agamaiah, Khairatabad is the principal accused in Criminal Case No. 76/80 under Sections 147, 337 and 324 I.P.C. of Saifabad Police Station in which he was involved in the

Stabbing of a constable on duty. He had been absconding since the date of the *incident* On the *basis of information* received about the accused in the said case, the Sub-Inspector of Police, Saifabad surprised Room No. 2 of the new M.L.As Quarters at 11-30 a.m on 3—3—80 and arrested the said accused. The room was open at the time of arrest and besides the accused, some other persons were also present at that time in the room. The Police exercised the inherent power vested in them under sections 46 and 47 Cr.P.C. to arrest the accused persons in cognisable offences. The Sub-Inspector of Police tried to contact the Secretary, Legislature Department and the Warden of the New M.L.As Hostel to take prior permission for the arrest of the accused from the premises. He could not readily get in touch with both of them. Suspecting that the accused may run way if there was delay in arresting him he arrested the accused and informed Secretary Legislature immediately thereafter.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ వున్న విషయమేమంటే- ఇందులో మీ గౌరవం, నా గౌరవం, ఈ సభ యొక్క గౌరవం కలిసి వున్నది. ఒక సభ్యునికి అవమానం జరిగితే ఈ సభకంతటికీ అవమానం జరిగినట్లు మనం భావించాలి. కక్షసాధింపు చర్యగా పోలీసు వారు గౌరవ సభ్యుడు జనార్దనరెడ్డిపై ప్రవర్తించడం జరిగింది, ఆయన శాసనసభలో వున్నప్పుడు—ఆయన అనుమతి లేకుండా, మీ అనుమతి లేకుండా, వార్డెన్ అనుమతి లేకుండా ఆయన రూములో ప్రవేశించి ఆయన స్నేహితుణ్ణి ఎత్తుకు పోయినారు. ముఖ్యమంత్రిగారి సమాధానంలో పోలీసు వారు వార్డెన్‌ను లొకేట్ చేయడానికి ప్రయత్నించినట్లుగా ఉన్నది. దానిని మనం హర్షించడం అన్యాయం, అక్రమం అవుతుంది. ఆయన ప్రయత్నించాడు, వార్డెన్‌ను కాంటాక్టు చెయ్యలేక పోయినా మన్నారు. ఆయన ఎట్లా ప్రయత్నించాడు? ఎందుకు వార్డెన్ కనిపించలేదు? వార్డెన్ లేకపోతే స్పీకర్ గారు లేరా? అసెంబ్లీ సెక్రటరీకి ముందే ఎందుకు ఇన్‌ఫార్మ్ చెయ్యలేదు? కాంపస్‌లో ఏమి జరిగిందని ఇట్లా చేశారు? లా అండ్ ఆర్డర్ దెబ్బతిన్నదని చేశారా? ఆ అబ్బాయి వెళ్ళిపోతాడేమో ననుకుంటే యిట్లాగేనా చెయ్యడం? ఇంకే విధంగా చెయ్యడానికి అవకాశం లేదా? సరెండ్ చెయ్యడానికి అవకాశం లేదా? శాసనసభ్యుడు తన విధి నిర్వహిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధి శాసన సభ్యుడిగా శాసనసభలో వున్నప్పుడు. అక్కడ ఇంటిపై దౌర్జన్యం చేసి, ఇంట్లో ప్రవేశించారు అంటే—ఈ సభ చూస్తూ వూరుకుంటే యింక ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంటుంది? ప్రజా ప్రతినిధులకు ఎట్లా గౌరవం ఉంటుంది? ఒక క్షణం ఆలోచించండి, రాజాగ్రహానికి గురైన సభ్యులకు పట్టేగతి యిదేనా? ఇది సబబుగా వున్నదా? ఒక క్షణం ఆలోచించమని మనవి చేస్తున్నాను.

श्री शिवलाल (कारवान) :— अध्यक्ष महोदय एक तारीक को जो घटना हुई उसके बारे मे मुख्य मंत्री जी ने सदन मे बयान दिया है। यह कहा गया कि विजय कुमार इस मे इनवाल्व है। लेकिन देखा जाए तो मालुम होगा कि पोलिस चाहे तो कोइ भी केस बना सकती है और उसको किसी भी ढंग से चला सकती है। तीन तारिक को जैसे ही यह घटना हुई हम पोलिस कमिशनर से मिले। पूरे वाकेआत बयान किए गऐ और यह भी कहा गया कि जो कलप्रिट इस मे इनवाल्व है उनको भी बताने का वादा किया लेकिन इसके बावजूद घरो में घुस कर ऐसे लोगों को भी पकड़ा गया जिनका इससे कोई सम्बन्ध नहि था। उनको पोलिस स्टेशन लेजाकर परेशान किया गया। वह शरीफ लोग जो मानवता के लिए जिन्दा रहते है और पोलिस के साथ बराबर बात भी नही कर सकते उनको भी पकड़ कर मारा गया। उन्हे पोलिस स्टेंशन लेजाकर उनकी झडती ली गई और उनके पैसे छीन लिये गये। जब हमने पवित्ररन साहब से कहा तो उन्होंने कहा कि इसके बारे मे क्या आप भी काल अटेनशन मोशन पेश करना चाहते हे। अगर ऐसा हो तो शिवलाल साहब इसका कीचड़ आप पर भी उछलेगा। आप रूल्स की बात करते है लेकिन एक्एम एल ए के घर मे आप किसकी इजाजत से गए। यह बात कहां तक दुरूस्त हो सकती है। मैं आप के द्वारा इस बात को प्रस्तुत करना चाहता हुं कि पोलिस आफिसर्स की जानिब से कांग्रेस एम एल एज के साथ खराब सुलूक किया जाता है। हालांकि ऐसा सुलूक अपोजीशन के लोगों के साथ करने के लिए पोलिस डरती है। पोलिस उनके खिलाफ कोई काम करना नहीं चाहती। दूसरे पार्टियों के सदस्य आकर रिप्रजेंट करते है और अपने लोगों को छुडालेते है। मैं साफ तोर पर आरोप लगाना चाहता हुं कि पोलिस कमिशनर डिप्टी कमिशनर असिसटेंट कमिशना यह सब कांग्रेस आई के मेंमबरों कों बदनाम करना चाहते है। मैं मुख्य मंत्री जी से कहुंगा कि वें भारत सरकार को इसकी और ध्यान दिलाऐ ला एंड आर्डर के सिलसिले में हमारी पार्टी को बदनाम किया जा रहा है चीफ मिनिस्टर साहब इस को अच्छी तरह समझ सकते हैं। वह इतमिनान बखश जवाब देगे ऐसा मैं विश्वास करता हु

డా. ఎం. చెన్నారెడ్డి :— నేను మొదటనే మనవిచేసినట్లు ఇందులో రెండు విషయాలు— మొదటి దానిపై వివరాలు లేవన్నాను. గౌరవ సభ్యులు చేసిన మరొక ఆక్షేపణ ఏమిటంటే— లెజిస్లేటరును ఏదైనా చేసేటప్పుడు స్పీకర్ పర్మిషన్ తీసుకోవాలనే మాట. నాకు వచ్చిన సమాచారం బట్టి—The Sub Inspector of Police tried to contact the Secretary ఎట్లా కాంటాక్టు చేసాడు, ఫోను చేసాడా, పర్సనల్‌గా కాంటాక్ట్ చేసాడా ఈ వివరాలు లేవు. కాని ఈ విషయాన్ని, పర్మిషన్ తీసుకోవాలనే దాన్ని, ఆయన ఇగ్నోర్ చేయలేదు

He tried to contact the Secretary, Legislature and Warden of the New MLAs Hostel to take prior permission for arrest of the accused. న్యాయమైన పద్ధతిలో మర్యాద చూపించి ఎసెంబ్లీ ప్రిమిసెస్‌ను శాసన సభ్యుల క్వార్టర్సును గౌరవించాలనే ప్రయత్నము చేసారు. దొరకలేదన్నారు. నావద్ద ఉన్న సమాచారం ఒట్టి కావాలని అబద్ధం చెపుతున్నారు అనుకోడానికి ఆధారం లేదు He could not readily get in touch with both of them. Suspecting that the accused may run away if there was delay in arresting him, the Sub-Inspector arrested him. ఇమీడియట్‌గా పంబడే చేసాడు. అప్పుడే చేయకుండా మొత్తం ఎం.ఎల్.ఏ. క్వార్టర్సు చుట్టూ కాపలా పెట్టే మార్గం లేదా అంటే అది ఒక మార్గం, ఇదొక మార్గము. ఎసెంబ్లీని కాని ఎసెంబ్లీ ప్రిమిసెస్‌ను కాని శాసన సభ్యుల క్వార్టర్సును కాని అగౌరవ పరచడానికి ఎస్.ఐ. చేసినాడని నేను అనుకోను. ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే కమిషనరు నుంచి వివరాలు తెలుసుకుని తమ వద్దకు పంపుతాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ముఖ్యమంత్రి గారి సమాధానము గురించి నేను చెప్పడం లేదు. శాసన సభా ప్రాంగణంలో కాని శాసన సభ్యుల క్వార్టర్సులో కాని ఇకముందు భవిష్యత్తులోనైనా ఇటువంటివి జరుగకుండా ఉండాలంటే దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. ఐ. పి సి. 46,47 సెక్షన్స్ క్రింద ఎక్యూజ్‌డ్ ఎక్కడైనా దాగి ఉంటే సెర్చి చేయడానికి అధికారాలున్నాయి. ఇటువంటిదేదైనా శాసన సభ ప్రాంగణంలో కాని శాసన సభ్యుల క్వార్టర్సులో కాని జరిగితే విధిగా స్పీకర్ నుంచి హాస్టలు వార్డెను నుంచి కాని పర్మిషను తీసుకోవాలనే విషయం ఇంతకుముందు అనేకసార్లు సభలో పునరుద్ఘాటించడం జరిగింది, స్పీకరు ఇచ్చిన రూలింగ్సు చదివి వినిపిస్తాను కావాలంటే. ఒక ప్రివిలేజి ఇష్యూ దీనివల్ల ఎరైజ్ అవుతుంది. శివలాల్ గారు చెప్పిన దాని ప్రకారం, వారు చెప్పింది నాకు అర్థమైనంతవరకు - హిందీలో చెప్పింది తమకు ఎంతవరకు అర్థమైనదో కాని—కమీషనరు ఆయనకు టెలిఫోను చేసి నీవు కాల్ ఎటెన్షన్ శాసన సభలో తీసుకు వస్తున్నావా అని అడిగినట్లు చెప్పారు. నీవు కాల్ ఎటెన్షన్ అడిగినంత మాత్రం చేత ఏమి అవుతుందనే పద్ధతిలో అడిగినప్పుడు ఒక విషయం ఎరైజ్ అవుతుంది. ఒక లెజిస్లేటరును ఆ విధంగా ప్రశ్నించే హక్కు కమీషనరుకు కాని ఏ అధికారికి కాని లేదు. ఇటువంటి సభ దృష్టికి వచ్చినప్పుడు స్పీకరు కాని సభా నాయకుడు కాని తీవ్రమైన విషయంగా తీసుకోవాలి. అతడు నిందితుడు అవునా కాదా అనే విషయంలోనికి నేను పోవడం లేదు. మేము వేసే ప్రశ్నల గురించి కాని కాల్ ఎటెన్షన్ గురించి కాని ఏ ఇతర విషయాల గురించి ఐనా అధికారులు అడగడానికి అవకాశం లేదు. వేరే ఉద్దేశం లేదు, తెలుసుకోడానికి అడిగాము అనవచ్చు. They have no right even to ask for it - whether we are going to mention in the House or not -దీనిని ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— పోలీసు వారు సెక్రటరీ గారినో వార్డెనునో కాంటాక్ట్ చేయడానికి మేము ప్రయత్నం చేసినామని వేగ్‌గా చెప్పి తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తుంటే ఇది ఖచ్చితంగా తేల్చవలసిన సీరియస్ విషయం. ఏదో రూలు 329 క్రింద చెప్పి వదలవలసింది కాదు. సభ్యుని గౌరవం, మొత్తం సభ గౌరవం ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. టెలిఫోను చేస్తే కాల్ నోట్ కావాలి.

Mr. Speaker :— I will take it up with the Commissioner.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఇది చిన్న విషయం కాదు. ఎస్. ఐ ఇచ్చిన రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించాలి. లేకపోతే సభను మిస్‌లీడ్ చేసినట్లు అవుతుంది. బాగా వివరాలు తెలుసుకుని రేపైనా చెప్పగలిగితే బాగుంటుంది. సులభంగా వదిలేస్తున్నారు.

శ్రీ జనార్ధన రెడ్డి :— అసిస్టెంటు కమిషనరు, సి. ఐ. చెప్పింది కమిషనరు రిపోర్టుగా పంపినారు. అక్కడ ప్రజలు బాధపడుతుంటే ప్రజల నాయకులను పోలీసు స్టేషన్లలో తన్నుతుంటే విజయకుమార్ చెప్పింది ముఖ్య మంత్రి ఇక్కడ చెబుతున్నారు. అక్కడ వారిని కొట్టారు. వారి నోట్లో ఉచ్చ పోస్తామని అన్నారు ఇటువంటివి జరిగినప్పుడు వాటినేమీ పట్టించుకోకుండా విజయకుమార్ చెప్పింది చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. దీనిని ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను. డిసెంబరు 31 వ తేదీన నన్ను ఎటాక్ చేసారు. దీనిని ప్రివిలేజి కమిటీకి పంపాలని కోరుతున్నాను.

Mr. Speaker :— I will take it up with the Commissioner and ascertain facts and will come to a conclusion.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ఇందులో ఉత్పన్నమైన దేమిటంటే పోలీసు వారు ఎసెంబ్లి ప్రిమిసెస్‌లో ప్రవేశించాలంటే స్పీకర్ పర్మిషను తప్పనిసరిగా తీసుకోవాలి అని తమరే ప్రకటించారు. క్వార్టర్సులో కూడా వార్డెను పర్మిషను తీసుకోనిదే పోలీసు వారు ఎసెంబ్లీలోకి కాని క్వార్టర్సులోకి కాని వెళ్ళకూడదు అని స్పష్టమైన రూలింగు తమ నుంచి కావాలి. మీరు ఫ్యాక్ట్స్ తెలుసుకోడానికి దీనికి సంబంధం లేదు.

డాక్టరు యం. చెన్నారెడ్డి :— గౌరవనీయులైన లచ్చన్నగారు జనరల్‌గా రూలింగు కావాలన్నారు. నాకు తెలిసినంతవరకు, తమరు ఎన్నో పర్యాయాలు సెలవిచ్చినట్లుగా, ఎసెంబ్లీ ప్రిమిసెస్‌లోనికి పోలీసు వారు వెళ్ళాలంటే స్పీకరు నుంచి కాని సెక్రటరీ నుంచి కాని పర్మిషను తీసుకోవాలి. సెక్రటరీ కాంపిటెంట్ కాకపోతే స్పీకర్ నుంచే తీసుకోవాలి. అందులో ఎవరూ కాదనడం లేదు. ఇక్కడ తీసుకోలేదంటే ఎందుకు తీసుకోలేదో తెలుసుకోవాలి. ప్రొవిజను ఉంది.

మిస్టర్ స్పీకర్ :— దీనికి వేరే రూలింగ్ అవసరం లేదు. It is well established. Hostel premises also includes Assembly premises. ఆ విషయంలో ఏ మాత్రం సందేహం లేదు. పర్మిషను నేను ఇవ్వాలి. సెక్రటరీ కూడా ఇవ్వడానికి లేదు. స్పీకరు నుంచి పర్మిషను తీసుకునే ఎసెంబ్లీ ప్రిమిసెస్‌లో ప్రవేశించాలి.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ముఖ్య మంత్రి గారి వివరణను తమ వివరణను నేను అంగీకరిస్తున్నాను. దీని తాలూకు సీరియస్‌నెస్ అర్థం చేసుకుని నేను ఇంక్వైరీ చేస్తాను అన్నారు అంతవరకు మంచిది. అందులోకి పోకుండా నేను మనవిచేసేది ఏమిటంటే — ఇటువంటి సీరియస్ మ్యాటర్ ఎరైజ్ ఐనప్పుడు, గౌరవ సభ్యునికి ఈ విధంగా కమిషనరు టెలిఫోను చేసి కాల్ ఎటెన్షన్ ఇస్తున్నావా అని డిగ్రేడింగ్‌గా అన్నప్పుడు సభ యొక్క ప్రిస్టేజి ఇన్‌వాల్వ్ ఐనది. తమరు కమిషనరు నుంచి వివరాలు కనుక్కుంటామన్నారు. అది వేరు విషయం. ప్రతి పోలీసు ఆఫీసరు లెజిస్లేటర్సును ఇదే విధంగా ఫోను చేసి ప్రశ్నలు వేస్తావా, కాల్ ఎటెన్షన్ ఇస్తావా అని అడుగవచ్చును. దీనిని సీరియస్‌గా తీసుకొని ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేయాలని కోరాను దాని మీద మీరు ఏమీ చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— నాకు నోటీసు ఏమీ లేదు. ఇప్పుడు ఆయన అంటున్నారు. ఆఫ్ హేండ్‌గా ఎట్లా చెప్పడం ? Let him give a notice to that effect.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— నోటీసు యివ్వవలసిన అవసరము లేదు. If the privilege arises, then there is Rule 168, but if a privilege arises during the course of a discussion in the House, the Speaker is empowered రూలు 168 క్రింద నోటీసు యివ్వడం, కేసు యిచ్చి ప్రివిలేజి వుందా లేదా అని చూడడం, వుంటే ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేయడం అంతా వుంటుంది.

Mr. Speaker : I require a notice from the Member.

శ్రీ పి. సుబ్బయ్య: ఇది హౌస్ ప్రెస్టేజి. తమరు చెబుతున్నట్లు రూలు 168 క్రింద నోటీసు యివ్వవలసినదే.

Mr Speaker :— I require a notice for that.

Sri B. Machinder Rao:—As per Rules notice is not necessary.

శ్రీ పి. సుబ్బయ్య :— హౌస్ ప్రివిలేజి దెబ్బతిన్నపుడు మీరు అనుమతి యివ్వాలి. మేము చెప్పాలి. ఏకంగా అసెంబ్లీలో ఒక మోషన్ మూవ్ చేస్తే నాకు ఏమి అవుతుంది? ట్రెకెన్ చేయడం హౌస్ ప్రిస్టేజిని లోయర్ డౌన్ చేయడమే అవుతుంది. చర్చ సందర్భములో ఈ విషయం అరైజ్ అయినది, అందువల్ల దీనికి వేరుగా నోటీసు యివ్వక్కర్లేదు. కాని జనరల్‌గా మీరు చెబుతున్నట్లు రూలు 168 క్రింద నోటీసు యివ్వవలసినదే. అది వేరు. It has arisen during the course of the discssion.

**Sri S. Jaipal Reddy:**–Under Rule 171-last para–"provided further that the Speaker may, if he is satisfied about the urgency of the matter, allow a question of privilage to be raised at any time during the course of a sitting after the disposal of questions".

మిస్టర్ స్పీకర్ :—నన్ను శాటిస్‌ఫై చేయాలి. "If he is satisfied. about the urgency of the matter."

Sri M. Venkaiah Naidu :—We are trying to satisfy you.

Mr. Speaker;—The very fact that I want a notice means that I am not satisfied with the urgency of the matter.

Sri S. Jaipal Reddy:–There are a number of ways for satisfying the speaker. The Speaker may be very hard to be satisfied. But, the point is, whether there is urgency or not we must try to satisfy you. Our own view is, in the process of discussion on the motion, it became clear that the City Police Commissioner tried to prevent one of the Members of the House from discharging his duty It is a very serious matter. This came to the notice of the House in the process of discussion on a certain motion. Nothing is more impotant; nothing is more grave; nothing is more urgent than this. This is our submission. Therefore, under Rule 171, the Speaker can take it up at any time.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— తమరు ఈ శాసనసభ లాస్ట్ సిటింగ్ లోనే నేను ఒకసారి రెయిజ్ చేసినప్పుడు చెప్పారు. మసాల ఈరన్నగారు గవర్నరు ప్రసంగం పైన చర్చ జరుగుతున్న టైములో........

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—డిఫరెన్స్ ఎక్కడ వుంది? దానిని కాదని మీరు అనలేదు. You only asked him to put it in writing. నోటీస్ పై చేసుకొంటాము అన్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఆయన ఎక్స్‌ప్లనేషనులో వారిని కమీషనరు త్రెటెన్ చేశారని వారు చెబుతున్నారు. వెంటనే wants me to take it up as a privilege. Even if there is urgency, I have to go into all the facts, ఆయన చెప్పినంతమాత్రాన నేను ప్రివిలేజి కమిటీకి పంపించేదా ?

Sri S, Jaipal Reddy:— I would like to draw some delicate distinction. The point is discussion on the privilege motion is not the same as admission. Admission of the Privilege is not the same as conviction by Privilege Committee. We are at the stage of pleading for admission. If the Speaker in his plenitude of wisdom deems it fit to admit the motion, it is not same as conviction. Therefore, when the Hon. Member........

మిస్టర్ స్పీకర్ :—ఇంత డిస్టిన్‌క్షన్ చెప్పి ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన అవసరం ఏమీ లేదు. వారు ఒక మాట చెప్పారు. I will go into it. If there is any privilege involved, I will certainly take it up ఇప్పటికిప్పుడే చేయవలసిన అర్జెన్సీ కాదని నా ఉద్దేశ్యము, I am putting an end to the discussion there.

శ్రీ బి. వెంకట్రామురెడ్డి :—ఇపుడు యింత చర్చ చేస్తున్నాం. పోలీసులు అనుమతి తీసుకోనకుండా లోపలకు పోవడానికి వీలు లేదు. కరెక్టే. లెజిస్లేటర్ల యొక్క గౌరవాన్ని తప్పకుండా పాటించాలి. ఇంకొక వైపునుంచి కూడ ఆలోచించవలసిన అవసరం వుంది. ఓకాంర్ గారి మీద బాంబులు వేయడానికి లోపలకు వెళ్లారు. శేషశయనరెడ్డిగారిని అటాక్ చేయడానికి పోయారు. అపుడు పోలీసులు వారెన్ అనుమతి తీసుకొని లోపలకు పోవాలంటే ఈ లోపల అక్కడ ఏమవుతుందో ఆలోచించాలి. కాబట్టి పరిస్థితులను బట్టి యుక్తాయుక్తం ఆలోచించి, ఆయా పరిస్థితులలో ఎట్లా నిర్వహించాలనే విషయంలో అధికారులు తీసుకోనవలసిన చర్య అని ఆలోచించాలి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—కమీషనరు ఫోన్‌లో బెదిరించాడు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—తమరు రూలింగ్ యిచ్చిన తరువాత ఎడ్యుకేషన్ మినిష్టరు గారిని ఎందుకు అలా చేశారు.

He is only trying to divert the subject.

Mr. Speaker;—Why do you prolong it. When once I have closed the discussion, there is an end to it.

Sri M. Venkaiah Naidu;—We are talking about the privilege motion, but the Hon'ble Minister spoke about the entry into legislators' quarters. We are not discussing it.

Mr. Speaker:—I have closed that matter.

Sri M. Venkaiah Naidu:—How the Education Minister raised it

Mr. Speaker:—He wanted to clarify.

(Interruption)

Mr. Speaker:-I have said that it is closed, otherwise I cannot carry on like this.

Sri M. Venkaiah Naidu:—I am trying to bring a fact to your notice. తమరి రూలింగ్ కాకపోతే ఒక విషయంమీద చెప్పారు.

Moreover, you have held that the discussion was over.

Mr. Speaker;—I am not allowing anything.

శ్రీ వి శోభనాద్రీశ్వర రావు:—అసెంబ్లీ మెంబర్లను పోలీసులు యిట్లా బెదిరిస్తూ వుంటే ఇక్కడ ఎట్లా కోనసాగేది.

(Interruptions)

Mr. Speaker; I am repeatedly asking you to resume your seat. There is no question for any discussion.

Sri M. Venkaiah Naidu; The whole spirit of the earlier statement has gone by the Minister's comments.

Mr. Speaker;--I am neither considering his comments nor your comment.

శ్రీ యం. వెంకయ్య నాయుడు:—మా కామెంట్ మీద తీసుకోనవద్దు.

మిస్టర్ స్పీకర్:—వారి కామెంట్ మీద ఇప్పుడు ఎందులకు. ఆయన ఏదో చెప్పారు.

Sri M. Venkaiah Naidu; The Hon'ble Minister's comment has diverted the entire discussion that has taken place in this House. When bombs were thrown on Mr. Omkar, they made a police report.

మిస్టర్ స్పీకర్:—దానిని క్లోజ్ చేసిన తరువాత ఇప్పుడు ఎవ్వరూ మాట్లాడ కూడదు. I am not allowing any Member to speak.

Sri M. Venkaiah Naidu;-Then you expung the remarks of the Education Minister.

[శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—వాక్ ఔట్ చేసిరి]

(Interruptions)

Sri M. Venkaiah Naidu; If there is no protection for the Members, why should we sit in the House. We have either to walk out or to talk out. If you do not allow us to talk out, the only alternative is to walk out.

Mr. Speaker; You don't walk out. You please resume your seat.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—తమరు మమ్ములను అలా చేయకపోతే ఎట్లా, తమరు ఈ సభకు సర్వాధిపతి. కమీషనర్ గారు ప్రొటెస్ట్ చేశారనేదానిలో సంశయం లేదు దానితోపాటు సభలో సభ్యులుగా వున్నవారు తమ భావాలను బయటకు చెప్పడానికి హక్కు వుందా లేదా? కమీషనరు టెలిఫోన్ చేసి ఒక సభ్యుడిని ఇంటిమిడేట్ చేయడానికి ప్రయత్నం చేస్తుంటే అది సీరియస్, అర్జెంట్ మేటర్ కాదని చెప్పడం నిజముగా బాధాకరంగా వుంది. కమీషనర్ వంటి వ్యక్తులు శాసనసభ్యుని మీద వత్తిడి చేయడం, ఇటువంటివి ఇక్కడ ఎప్పటికప్పుడు ప్రస్తావించే అవకాశం లేకపోవడం జరుగుతున్నది. ఒకటి స్పష్టము చేశారు. I appreciate the statement of the Chief Minister తరువాత ఎడ్యుకేషన్ మినిష్టరుగారు లేచి ఓంకార్ గారి మీద బాంబులు వేస్తూవుంటే పోలీసులు అనుమతి తీసుకోవాలా అన్నారు. It is killing the very spirit of the discussion that has taken place in this House. అందుచేత తమరు మరొకసారి ఆలోచించి

చించి దీనిని సీరియస్‌గా తీసుకొని ప్రివిలేజెస్ కమిటికి రిఫర్ చేయాలని, అట్లా చేయకపోతె సభా హక్కులను రక్షించడములో విఫలమైనాము కాబట్టి దానికి ప్రొటెస్టుగా నేను వాక్ ఔట్ చేస్తున్నాను.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు వాకౌట్ చేసిరి.)

Sri B. Venkatrama Reddy ;—I may be permitted to clarify· My intention is not that.

(Sri B. Ramarao and Sri Janardhan Reddy also staged a walk out.)

2. re; Demolition of 1000 huts in Kakinada.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, 3-2-80 నాడు కాకినాడ పట్టణములో ఒక దుర్ఘటన జరిగింది. పేదలు వేసుకొన్న 1000 గుడిసెలను పోలీసులు 10 మంది సబ్ ఇనస్పెక్టర్లు, 200 మంది పోలీసు కానిస్టేబుల్స్, దాదాపు 400 మంది యస్. ఎ. పి. కలిసి గుడిసెలను పీకివేశారు. వాటిని పీకుతూ వుంటే తీసిన ఫొటో లను తమకు పంపుతున్నాను.

(ఫోటోలను స్పీకరుగారికి పంపించిరి)

ఈ పేదవారు తహాశీల్దారు, కలెక్టరు అనుమతితోనే 1978 లో అక్కడ గుడిసెలను వేసుకొన్నారు. అప్పటినుంచి యిప్పటివరకు ఏలాంటి ఆటంకాలు లేకుండా వారు ఆ గుడిసెలలో వుంటున్నారు. అకస్మాత్తుగా 3–2–80 న వీటిని పీకివేయడంద్వారా తల్లికి పిల్లలు లేకుండా, పిల్లలకు తల్లి లేకుండా, వారి సామాను ఎక్కడకు పోయాయో తెలియకుండా చేశారు. ఇలాంటివి జరిగినపుడు వారికి ప్రభుత్వం ఆల్టర్ నేటివ్‌గా స్థలము చూపించి ప్రజాకార్యక్రమాలకు తీసివే స్తున్నామంటే అర్థము వుంది, కాని అట్లాకాకుండా అకస్మాత్తుగా వారికి ఎటు వంటి నోటీసు యివ్వకుండా పోలీసు బలగముతో వారి గుడిసెలను తీసివేయడం చాల ఘోరమైన ఘటన. ప్రభుత్వం గవర్నరుగారి ప్రసంగలో అయితేనేమి, బడ్జెటు ప్రసంగములో అయితేనేమి 20 అంశాల కార్యక్రమమునందు విశ్వాసము వుందని చెపుతున్నారు. పేదవారికి ఇళ్ళ స్థలాలు యివ్వడం, ఇళ్లు కటించి యివ్వడం అనేది అంశముగా చేర్చబడినపుడు అక్కడ ఈ 1000 గుడిసెలను పీకి వేయడం సహించరాని విషయం, ప్రభుత్వం వెంటనే జోక్యము చేసుకొని వారికి పునరావాస సౌకర్యాలను కల్పించాలి. యిప్పుడు వారు చెట్లక్రింద వుంటు న్నారు. దీనిలో చాకళ్లు, మంగలివారు వున్నారు. వారి వృత్తులతోపాటు పంపించారు. వెనుకబడిన తరగతులవారిని కాపాడుతున్నామని చెప్పే ప్రభుత్వం మాటలలో కాకుండా వెంటనే వారికి ఇళ్ళు కట్టించి వారిని ఆదుకోవాలని కోరు తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— అధ్యక్షా, కాకినాడలో వేయి గుడిసెలు పీకి వేసిన సమస్య చిన్న సమస్య కాదు. ముఖ్యమైన సమస్య వారు నాలుగైదు 10-30 a.m.
సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని వున్నారు. పేద రైతులు బలహీనవర్గాల వారు వేసుకొని వున్నారు. కాని కలక్టరు గారు అక్కడ మెటర్నిటి వార్డు

నిర్మించాలనే వుద్దేశముతో వారిని దయాదాక్షిణ్యం లేకుండా, బలవంతంగా దారుణంగా గుడిసెల నుండి వారిని తొలగించి వెళ్ళగొట్టడం జరిగింది. ఇది సహించరాని విషయము. ప్రభుత్వం ఏ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించిందో దానికి యిది పూర్తిగా విరుద్ధం అని మనవి చేస్తున్నాను. అయితే ఇంకొక విషయం. మెటర్నిటి వార్డు వద్దు అనడం లేదు అవసరమే. నిర్మించాలి. ఇప్పుడైతే బలహీనవర్గాల వారిని తొలగించి వేయి గుడిసెలు పీకి యడానికి పూనుకున్నారో అప్పుడు వారికి స్థలం కేటాయించి గుడిసెలకు ఎప్రూవల్ యిచ్చి ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాం క్రింద నాలుగు వందల రూపాయలు అయినా కేటాయించి, అయ్యా, మీరు యిక్కడ వేసుకోండి. మన గ్రామం అభివృద్ధి గురించి మెటర్నిటీ వార్డు కడుతున్నామని మీరు యిక్కడి నుండి వెళ్ళండి అని ఆ విధంగా చేసి వుంటే బాగుండేది. అట్లా గాకుండా మెటర్నిటీ వార్డు అనే పేరుతో ఎంతోమందిని అక్కడి నుండి తొలగించడం మంచిది కాదు, అందుకని యిక్కడి నుండి రెవిన్యూ అధికారులను పంపించి ప్రత్యేకంగా స్థలం కేటాయించి వారికి గుడిసెల గురించి ఆర్థిక సహాయం చేయాలి. ప్రత్యేకంగా రెవిన్యూ అధికారులను యిక్కడి నుండి పంపించి వెంటనే చర్య తీసుకోవాలని మీ ద్వారా రెవిన్యూ మినిస్టరు గారిని కోరుతున్నాను. రెవిన్యూ మినిస్టరుగారు సానుభూతితో యీ సమస్యను పరిశీలించి పేద ప్రజలకు, బలహీనవర్గాల ప్రజలకు సంబంధించిన సమస్య గాబట్టి—వారికి సహాయం చేస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, ఇది కాకినాడ పట్టణములో సూర్యారావు పేట గ్రామానికి చెందిన టౌను సర్వే నెంబరు 1965/2 కు సంబంధించిన విషయం. ఇందులో 55 ఎకరాల అన్ ఎసెస్డ్ వేస్ట్ వుంది. 1969 లో కలక్టరు గారు 26 ఎకరాల 29 వేల 42 చదరపు అడుగుల స్థలాన్ని ఎన్.జి.ఓ.లకు క్లాసు ఫోర్ ఎంప్లాయిస్ కు మార్కెటు వ్యాల్యూకు కేటాయించవలసిందిగా వ్రాశారు. అది చాలా కాలాన్ని తీసుకొని 14-12-76వ తేదీన రెవిన్యూశాఖ దానిని వారికి కేటాయించడం జరిగింది. అంతేగాకుండా దానిప్రక్కన వున్నటువంటి 6 ఎకరాల భూమిని యిప్పుడు సోషల్ వెల్ఫేరు హాస్టల్, డంబ్ అండ్ డెఫ్ వారి హాస్టలు అద్దె యిండ్లలో వున్నందున అవికూడ అక్కడికి తరలిస్తే బాగుంటుందని ఆ ఆరు ఎకరాలను కలక్టరుగారు వారికి కేటాయించారు. ఈ కేటాయింపుల సంగతి తెలుసుకున్నటువంటి కొంతమంది అవినీతిపరులు యీ ప్రభుత్వ స్థలాన్ని విక్రయించడం మొదలు పెట్టారు. అమాయకులైనవారు ఆ యిండ్ల స్థలాన్ని తీసుకుంటే వారికి కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపులు జరిగిన తరువాత ఓవర్ నైట్ అక్కడ 651 గుడిశెలు వెలిశాయి. ఒక్కమారుగా 651 గుడిశెలు ఉద్భవించాయి. ఇందులో నిజంగా యిండ్లు లేనివారు ఎంతమంది వున్నారనేది కలక్టరుగారు యోచన చేశారు. సుమారు 260 మంది మాత్రము నిజంగా ఏ వసతి లేనివారు పేదవారు వున్నారు. అందుకని కలక్టరుగారు యివిఅన్ని తొలగిస్తూ ఫిబ్రవరి 3నుండి 5వరకు తొలగిస్తూ—55 ఎకరాలుపోను, 26 ఎకరాలు, 6 ఎకరాలు సోషల్ వెల్ఫేరు కాంప్లెక్స్ కు యిట్లా 32 ఎకరాలు పోగా 18 ఎకరాలలో 12 ఎకరాలు వీటికి టౌను ప్లానింగు ప్రకారం లే అవుట్ తీసి టౌన్ ప్లానింగు ఎప్రూవల్ తీసుకొని

వీరందరికి స్థలం యివ్వడం జరిగింది. 260 మంది ఎవరైతే అర్హులున్నారో వారిలో 243 మందికి యివ్వడం జరిగింది. మిగతా 17 మందికి కూడ కేటాయించడానికి ఎంక్వయిరీ జరుగుతున్నది-నిజంగా అర్హులా కాదా అని. అందువల్ల దీనిలో ప్రభుత్వం చేసినటువంటి దుర్మార్గం ఏమీ లేదు. నిజంగా సహాయం చేస్తున్నది. టౌను ప్లానింగు రూల్సు ప్రకారం రోడ్డు వగైరా వేసి అర్హులైన బీదవారికి, షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికి, అన్ని వృత్తులు చేసుకునేవారికి యివ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. కొంతమంది టౌనులో వున్నవారు అమాయకులు కొన్నారు. పాపం అని అర్హులైన వారికి యీ సదుపాయం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, బేక్‌వర్డు క్లాసెస్ కమిటీ తరఫున నేను అక్కడికి వెళ్ళినప్పుడు చూశాను. వారు చెప్పిన హౌస్టలు కట్టేటటువంటి ప్రదేశం సముద్రం బేక్‌వాటర్స్ తీసివేసినచోట, అక్కడ పేదవారు గుడిశెలు వేసుకున్నారు. సాంబమూర్తి కాలనీకి ఎదురుగావుంది ఇప్పుడు వారిలో 243 మందికి యిచ్చామన్నారు, సంతోషమే. నేను స్వయంగా వెళ్ళి చూశాను. వేయి మందిలో ఎవరైనా బోగస్‌గావుంటే వారిని తీసివేయండి. ఇండ్లు వున్నవారు వుంటే తీసివేయండి. దానితో మేము ఏకీభవిస్తాము. కాని ఏ పేదలు అయితే యిండ్లు లేకుండా వుండి, 78 నుండి కలెక్టరు, తహసిల్దారు పర్మిషనుతో వేసుకొనివున్నారో వారిని తీసివేయడం జరిగింది అందుకని యీ విషయం పునఃపరిశీలన చేయండి. 260 మందే కాదు, యింకా ఎక్కువమంది వున్నారు. వారందరికి యివ్వాలి. హౌస్టలు కట్టాలనుకుంటే గజానికి నాలుగైదు రూపాయలు అవుతుంది, అట్లా భూమి కొని హౌస్టలు కట్టించండి. పేదలు గుడిశెలు వేసుకున్న స్థలములోనే కట్టించాలనే ఆలోచన ఎందుకు వచ్చింది ? ఎంతో ఖర్చుతో ఎంతో భారముతో కూడుకున్నటువంటిది. మంత్రిగారు పునఃపరిశీలన చేసి పేదవారికి యివ్వాలి. ఎవరైనా అర్హత లేనటువంటివారు, అనర్హులు, యిన్‌ఎలిజిబుల్ పర్సన్స్ వుంటే వారిని తీసివేయండి. సంతోషం అందుకని ఆ విధంగా మంత్రిగారు ఆలోచించి చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఆ విధంగా చూసే చేశాము. అర్హులు కాని వారిని తొలగించాము, అర్హులు అయినవారు వున్నారంటే దరఖాస్తులు యివ్వమనండి, పరిశీలిస్తాము. 18 ఎకరాలలో 12 ఎకరాలు మాత్రమే యిచ్చాము. ఇంకా ఆరు ఎకరాల భూమి వుంది, అయితే అనర్హులను తెచ్చిపెట్టదలచుకోలేదు యీ ప్రభుత్వం. ఎవరు అర్హులు కాదు అనేది చూడడానికి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషను వుంది. అర్హులైనవారిని తొలగించామని దరఖాస్తు పెట్టుకుంటే పరిశీలన చేస్తాము. 651 మందిలో 260 మంది అర్హులు అని తేల్చారు. ఇంకా పునఃపరిశీలన చేయవలసిన అవసరంలేదు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—260 మంది అర్హులున్నారనీ వారికి భూమి కేటాయించామని చెప్పారు. ఇక్కడినుండి డిప్యూటీ సెక్రటరీ (రెవిన్యూ) ను పంపించి అసలు వాస్తవం ఏమిటో, వేయిమందిలో అర్హులు ఎంతమంది వున్నారో,

ఎంతమంది తొలగించబడ్డారో, ఎంతమందికి స్థలం కేటాయించబడిందో సమగ్రమైనటువంటి రిపోర్టు తెప్పించుకుంటే బాగుంటుంది. మీ ప్రిస్టేజ్‌కు, గౌరవానికి మంచిది. అందుకని రెవిన్యూ మినిష్టరుగారు పునఃపరిశీలన చేయాలి. మీ ప్రిస్టేజి. అందరి ప్రిస్టేజి వుంది. అసిస్టెంటు సెక్రటరీ (రెవిన్యూ) ను అయినా పంపించి సమగ్రమైన రిపోర్టు తెప్పిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—అనవసరం అక్కడ సీనియర్ కలక్టర్ వున్నారు. ఆయన డిప్యూటీ సెక్రటరీ కంటే సీనియర్ పర్సన్. సమగ్రమైన రిపోర్టు వుంది ఇంకా ఎవరికైనా అన్యాయం జరిగిందని విఠల్‌రెడ్డిగారికి తెలిస్తే పంపించమనండి.

శ్రీ పి. సుబ్బయ్య :—అక్రమంగా తొలగించేప్పుడు తీసిన ఫొటోలు వున్నవి. ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాం క్రింద అయినా కొంత కేటాయించి వారు మరల యిండ్లు కట్టుకొని జీవించడానికి వీలుగా వుండేట్లు ఉత్తర్వులు జారీ చేస్తారా? బలహీన వర్గాలవారు వున్నారు, మీరు 20 సూత్రాల పథకం అమలు చేస్తున్నారు. అందుకని ఆ విధంగా ఆలోచనచేసి వారికి ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—అక్కడ వున్నటువంటి అప్లికెంట్సు ఆర్థిక పరిస్థితినిబట్టి కలక్టరుగారు చర్య తీసుకుంటారు.

## Calling Attention to Matters of Urgent Public Importance:

### re; Forcible Collection of Takkavi and Co-operative Society Loans from Small Farmers.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—సన్నకారు రైతుల నుండి తక్కావి రుణాలు సహకార సంస్థలకు ఇవ్వవలసిన బకాయిల వసూలును నిషేధించాలని భారత ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నట్లు సభ్యులు ఇచ్చిన నోటీసులో పేర్కొనబడింది. కాని. ఈ ప్రతిపాదన గూర్చి భారత ప్రభుత్వం నుండి అధికారికంగా ఏమీ తెలియరాలేదు. అయినప్పటికి ఋతుపవనాల వైఫల్యం వల్ల 1979 సంవత్సరంలో ఏర్పడిన తీవ్ర అనావృష్టి కారణంగా పంటలకు కలిగిన అధిక నష్టం దృష్ట్యా. వ్యవసాయదారులను తక్షణ సహాయ చర్యగా తక్కావి రుణాల వసూలును సహకార సంస్థలు, మొదలైనటువంటి వాటికి బకాయి ఉన్న రుణాల వసూలును నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అనావృష్టి ఏర్పడిన ప్రాంతాలలో 1979–80 సంవత్సరంలో సహకార సంస్థలకు చెల్లించవలసిన అన్ని రకాల రుణాలను అనగా స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాల వసూలును తదుపరి ఉత్తరువులు వచ్చే వరకు నిలిపివేయ వలసిందిగా ఆదేశిస్తూ జిల్లా కలెక్టరులకు, సహకార సంఘాల రిజిస్ట్రారుకు అవసరమైన ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. అయితే నిర్బంధ చర్యల వల్ల కాకుండా ఎవరైనా స్వచ్ఛందంగా చెల్లింపులు చేయదలిస్తే వాటిని సహకార సంస్థలు ఆమోదిస్తాయి. కాగా అట్టి

రుణాల తిరిగి చెల్లింపు విషయంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వట్ల సహకార కేంద్ర బ్యాంకులకు గల బాధ్యతలను నిర్వర్తించడానికిగాను అనావృష్టి ప్రాంతాలుగా ప్రకటించబడనిచోట్ల బ్యాంకులు తమ వసూలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయి. అయినప్పటికీ, వాస్తవంగా అనావృష్టికి గురిఅయిన ప్రాంతాలలో రైతులకు ఆనావారీ అంచనాల ఆధారంగా అవసరమైన సహాయం చేయబడుతున్నది.

కలెక్టరులు జారీ చేసిన ఆనావారీ ధృవ పత్రాల ప్రాతిపదికపై అనావృష్టి మూలంగా స్థిరీకరణ ఏర్పాట్లుక్రింద సహాయపు ఏర్పాట్లు చేయదగిన ప్రాంతాలలో మినహా అన్ని ఇతర ప్రాంతాలలోను సహకార సంఘాలు రుణాలను వసూలు చేయడానికి వీలుగా ఆదేశాలను మార్పు చేయవలసిందని సహకార సంఘాల రిజిస్ట్రారు ప్రభుత్వాన్ని కోరారు. ఆ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ బి. ఆర్. దొరస్వామినాయుడు (కుప్పం):—అనావృష్టి ప్రాంతాలలో ఆ రుణాలను నిలుపుదల చేయడానికి ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఈ విషయంలో — ఏ ఏ ప్రాంతాలను అనావృష్టి ప్రాంతాలుగా గుర్తించారో, ఏ ఏ ప్రాంతాలను అనావృష్టి ప్రాంతాలుగా గుర్తించలేదో తెలియదు. 5 ఎకరాల లోపు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయాలనే కార్యక్రమం గురించి నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ స్వామినాథన్‌గారు మద్రాసు నుంచి ప్రకటించారు. అది అరవ పేపర్లలోను, ఆంధ్రప్రభ పేపరులోను వచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొనుటకు కొంత టైము పడుతుంది కనుక అంతవరకు ఈ రుణాలను ఆపుదల చేయించాలని మనవి చేస్తున్నాను. పేద రైతుల నుంచి ఆ రుణాలను వసూలు చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం అటువంటి నిర్ణయం చేసినట్లయితే వారికి రావలసిన సదుపాయాన్ని మనం కలుగజేసినవారం కాకుండా పోతాము. కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్ నిర్ణయం తీసుకునే వరకు 3 లేక 6 మాసాలవరకు వారి నుంచి ఆ రుణాలను వసూలు చేయకుండా నిలుపుదల చేయుటకు మన రెవిన్యూ శాఖా మాత్యులు తగు ఆదేశాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. నేను ముఖ్యంగా చిత్తూరు జిల్లా విషయం మాట్లాడుతున్నాను. రూల్సు సరిగా లేనందువల్ల చిత్తూరు జిల్లాలో ఈ సొసైటీ లోన్సు విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. కొన్ని సొసైటీలలో సన్నకారు రైతులకు తెలియకుండా ప్రెసిడెంట్సు వారి వేలి ముద్రలు తీసుకున్నారు. కొన్నిచోట్ల ఫోర్జరీ చేసారు. కొన్ని చోట్ల సంతకాలు లేకుండా తీసుకున్నారు. సొసైటీల నుంచి ఏమీ అప్పులు తీసుకోని సన్నకారు రైతులకు అప్పులుచెల్లించాలని ఈనాడు నోటీసులు ఇస్తున్నారు. అటువంటి రైతుల మీద జప్తులు చేస్తున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునేవరకు వాటిని నిలుపుదల చేయుటకు మంత్రిగారు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. 10-40 a.m

శ్రీ కె.వి.పతి :— అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అణావారీ అంచనాల ఆధారంగా ఈ సహకార సంస్థలనుంచి తీసుకున్నటువంటి తక్కావి రుణాలను వాయిదా వేయడానికి ఆస్కారం ఉన్నట్లు చెప్పారు. ఈనాడు అణావారీ లెక్కలు గ్రామాలలో, తాలూకా లెవెల్‌లో కావడంలేదు. విలేజి ఆఫీసర్ల స్ట్రయికు కావడంవల్ల ఆ అణావారీ లెక్కలు తయారు కాలేదు. ఈ అణావారీ లెక్కలు లేకపోవడంవల్ల ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇన్‌సెంటీవును ఉపయోగించుకోవడానికి వీలులేకుండా పోతున్నది. ఈ లెక్కలు చేస్తేనేకాని ప్రభుత్వం ఇచ్చే ఇన్‌సెంటివ్ అందుబాటులోకి రాదు. ఈ అణావారీ లెక్కలు తయారు చేయడంలో రెవిన్యూ డిపార్టుమెంటువారు సరైన శ్రద్ధ తీసుకోలేదని మనవిచేస్తున్నాను. చిత్తూరుజిల్లా విషయం అందరికీ తెలుసు. ఆ జిల్లా ఎప్పుడూ కరువుకాటకాలకు గురిఅవుతూనే ఉంటుంది. వారు అనుకున్న మాసాలలో వర్షం రావడంలేదు అక్కడ. ఏదో అవసరంలేని మాసాలలో వర్షంపడితే అది రైతులకు ఉపయోగపడదు. కనుక ఈ సంవత్సరం పంటలు పండలేదు. ముఖ్యంగా వేరుశనగ వేస్తారు చిత్తూరుజిల్లాలో. ఆ పంట పూర్తిగా పోయింది. అది ప్రభుత్వానికి బాగా తెలుసు. కాబట్టి ఆ సన్నకారు రైతులు తీసుకున్నటువంటి రుణాలకు వాయిదా ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఆ విధంగా రుణాలను వాయిదా వేస్తున్నామని ఆదేశాలు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—అధ్యక్షా, నేను మనవి చేశాను. మేము కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఎక్కడైతే పంటలు పూర్తిగా పోయాయో అక్కడ అణావారీ ధ్రువపత్రాలు ఇవ్వడం ఆలస్యం అయినా సహకార సంఘాల రుణాలను వసూలు చేయడం అపుదల చేయాలని అన్నాము. సెంట్రల్ అగ్రికల్చరల్ మినిస్టరుగారు ఎక్కడైతే డ్రాట్ ఉందో అక్కడ కొంచెము లిబరల్‌గా చేస్తాము అని అన్నారు. అటువంటిది చేస్తాము అంటే సంతోషం. ఈవేళ పేపరులో ఒక విషయం వచ్చింది, అది గౌరవసభ్యులు చూసే ఉంటారను కుంటాను. సెంట్రల్ క్యాబినెట్ మంత్రులు ఐదుగురును పాపులర్ గవర్నమెంట్సు లేని రాష్ట్రాలకు కరువు పరిస్థితులను గమనించి నిర్ణయాలు తీసుకొనుటకు పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పారు. అలాగ జరిగినప్పుడు, ఇంకా ఏమైనా మార్పులు తీసుకొని వచ్చినప్పుడు ఇంకా సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ బి.ఆర్. దొరైస్వామి నాయుడు :—సెంట్రల్ మినిస్టరుగారు చెప్పినది రెండు అరవ పేపర్లలోను, ఆంధ్రపత్రికలోను వచ్చింది. ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటున్నామని ఆ మంత్రిగారు చెప్పారు. వారు ఒక నిర్ణయం తీసుకొనుటకు కొంత టైము పడుతుంది కనుక ఆరు మాసాలైన వీటిని వసూలు చేయ వద్దని మనవిచేస్తున్నాను అక్కడ అనావృష్టి ప్రాంతాలు ఉన్నాయి, కనుక నిలుపుదల చేయండి. అణావారీ లెక్కలులేని ప్రాంతాలు ఉన్నాయి. 600 రూపాయలు

అప్పు తీసుకుంటే 1000 రూపాయలు, 2000 రూపాయలు వడ్డీలతో కట్టారు. అటువంటివారికి కేంద్ర ప్రభుత్వంవారు తీసుకునే నిర్ణయం వల్ల మేలు కలుగుతుంది. కాబట్టి మన మంత్రిగారు ఇప్పుడే ఒక నిర్ణయం తీసుకొని మన ఆంధ్రప్రదేశ్‌లో ఆరు మాసాల వరకు కోఆపరేటివ్ లోన్సును వసూలు చేయకుండా వాయిదా వేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—కేంద్రప్రభుత్వం ఆదేశాలు లేకుండానే మేము చర్య తీసుకున్నాము. ఎక్కడ పంటలు పోయాయో అక్కడ తీసుకున్నాము, ఇప్పుడు కేంద్రమంత్రి స్వామినాధంగారు ఏమి చేస్తారో వేచి చూసి అప్పుడు చేద్దాము. 10-50 a.m

శ్రీ బి.ఆర్. దొరైస్వామినాయడు :—పూర్తిగా ఆంధ్ర రాష్ట్రమునకు అంతటికి ఎందుకు నిలపకూడదు? ఒక ఆరు నెలల కాలము నిలిపితే తరువాత సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వక పోతే వసూలు చేసుకోవచ్చు. 6 నెలలు నిలుపు చేస్తే ఏమి నష్టము రాదు కాబట్టి నిలుపుదల చేయమని మళ్లీ మళ్లీ ప్రార్ధన చేస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—పంటలు ఎక్కడ పోయినాయో అక్కడ వసూలు చేయకుండా ఉండడం న్యాయం.

## Papers Laid on The table

1. The 36th Annual Report of M/s. Hyderabad Allwyn Metal Works Limited for the year 1977-78.

Sri M. Baga Reddy :—Sir, with your permission, on behalf of the Hon'ble Chief Minister, I beg to lay on the Table a copy of the 36th Annual Report of M/s. Hyderabad Allwyn Metal Works Limited for the year 1977-78 together with the Audit Report and the comments of Comptroller and Auditor General of India, thereon, in compliance with Section 619 A (3) of the Companies Act, 1956.

2. The Annual Report of the Singareni Collieries Company Limited for the year 1978-79.

Sri M. Baga Reddy ;—Sir, with your permission, on behalf of the Hon'ble Chief Minister, I beg to lay on the Table a copy of the Annual Report of the Singareni Collieries Company Limited for the year 1978-79 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India, in compliance with Section 619 A (3) of the Indian Companies Act, 1956.

Mr. Speaker :—Papers laid on the Table.

## Adoption of the Report of the Committee on Privileges

Sri K. Prabhakar Reddy:—Sir, I beg to move :

"That the Third Report of the Committee on Privileges of the Sixth Legislative Assembly presented to the House on 5th March, 1980 be taken into consideration."

Mr. Speaker:—Motion moved,

The question is :

"That the Third Report of the Committee on Privileges of the Sixth Legislative Assembly presented to the House on 5th March, 1980 be taken into consideration."

The Motion was adopted.

Sri K. Prabhakar Reddy:—Sir, I beg to move :

"That the House agrees with the recommendations contained in the Report.

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the House agrees with the recommendations contained in the Report.

The Motion was adopted.

GOVERNMENT MOTIONS

1. Constitution of the Committee on Public Accounts

Sri M. Baga Reddy:—Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by rule 250 of the Rules of of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1980-81.

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the Financial Year 1980-81.

Mr. Speaker .—Motion moved.

2. Constitution of the Committee on Estimates:

Sri M. Baga Reddy:—Sir, on behalf of the Chief Minister. I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Estimates for the financial year 1980-81.

"That this House recommends to the Andhra Pradeh Legislative Council that they do agree to nom'nate five members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1980-81."

Mr.Speaker :—Motion moved.

3. Constitution of The Committee on Public Undertakings:

Sri M. Baga Reddy:—Sir, on behalf of the Chief Minister I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Public Undertakings for the financial year 1980-81"

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Conneil to be on the Committee on Public Undertakings of this House for the financial year 1980-81.

Mr. Speaker :— Motion Moved.

(Pause)

Announcement:

re : Constitution of three Financial Commtttees, viz., Committee on Public Accounts, Committee on Estimates, Committee on Public Undertakings,

Mr. Speaker:—In accordance with the Regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for elections to the Committee on Public Accounts for the year 1980-81 Committee on Estimates for the year 1980-81 and Committee on Public Undertakings for the year 1980-81 :

(i) The last date for making nominations: 2.00 p.m. on 13-3-1980

(ii) The date for scrutiny of nominations : 3.00 p.m, on 14-3-1980

(iii) The last date for withdrawal of candidature : 1-30 p.m. on 21-3-1980

(iv) The date on which a poll, shall, if necessary, be taken : 10-00 a.m. to 2.00 p.m. on 26-3-1980 in the Committee Room of Assembly Buildings.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1980-81 DEMANDS FOR GRANTS

### Relief and Rehabilation. Community Development, Urban Development, Labour and Employment

Mr. Speaker :—Mr. P. Janardhan Reddy will continue his speech.

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాద్):— అధ్యక్షా, ఐదుగురు మంత్రులు ప్రతిపాదించిన డిమాండ్సు కొన్ని సూచనలు చేస్తూ సమర్థిస్తున్నాము. హౌసింగు స్కీము విషయంలో కార్మిక మంత్రిగారు ఇంతకముందు ఇక్కడ హౌసులో చెప్పడం జరిగింది. ఇండస్ట్రీకి చుట్టుప్రక్కల ఏదైనా గవర్నమెంటు భూమి ఉన్నట్లయితే కలెక్టరుతో మాట్లాడి అక్కడ ఆ భూమిలో కార్మికులకు ఇళ్లు కట్టిస్తాము అని అన్నారు. ఎ.పి. ఎలక్ట్రికల్స్‌కి ప్రక్కన అట్లా ఖాళీ భూమి ఉంది కాని అది ప్రయివేటు భూమి. దానిని ఇప్పించమని కంపెనీ కార్మికులు దరఖాస్తు పెట్టుకున్నారు. ఒక సంవత్సరం అయిపోయింది. అప్పుడు ఇవ్వడానికి రెడీగా ఉన్నామని ప్రభుత్వం చెప్పారు. ఇప్పటివరకు దీనిమీద ఏమి చర్య తీసుకోలేదు. ఇ.ఎస్.ఐ హాస్పిటలు ఒక్కటే ఉన్నది. ఎన్నో లక్షలమంది కార్మికులు ఉన్నారు. వారికి ఆ హాస్పిటలు చాలడం లేదు. లేబరు డిమాండు గురించి శాంక్షన్ చేసిన బడ్జెట్ చాల తక్కువగా ఉంది. దానికి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించి కార్మికుల కొరకు ఇంకొక హాస్పిటలు కట్టిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. తరువాత కాంట్రాక్టు లేబరు విషయంలో ఇప్పటికి వారికి 2, 3 రూపాయలే ఇస్తున్నారు. ఈ రోజులలో కూడా అంత తక్కువ ఇచ్చి వారితో వెట్టిచాకిరీ తీసుకుంటున్నారు. కాబట్టి కాంట్రాక్టు లేబరు సిస్టమ్ ఎబాలిష్ చేయాలని మనవి చేస్తున్నాను. 6 సంవత్సరాలనుంచి కూడా కంట్రాక్టు లేబరుగా పనిచేస్తున్న వారు ఉన్నారు. వారికి మూడు నాలుగు రూపాయలు జీతము మాత్రమే ఉంది. వారిని అడిగే దిక్కు లేదు. అటువంటి కంట్రాక్టు లేబరు ఉన్న ఇండస్ట్రీస్ పైన గట్టి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత ఐడియల్ కెమికల్స్ కంపెనీలో మేనేజిమెంటువారు 95 మందిని లే ఆఫ్ చేశారు. పవర్ కట్ వల్ల లే ఆఫ్ చేశామని వారుచెబితే మేము ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ దగ్గరికి పోయి అడిగితే ఆయన మేము వారి కోటా ఏమి తగ్గించ లేదు. వారికి ఉన్న కోటా వారు వాడడమే లేదు. అనవసరంగా లే ఆఫ్ చేశారు అని చెప్పారు. వారిపై ఇప్పటివరకు ఏమీ చర్య తీసుకోవడం జరగలేదు. మేము కమిషనరుని కూడా కలిశాము. కావున మేనేజిమెంటు కావాలని కార్మికుల పైన దౌర్జన్యం చేస్తున్నారు. లేఆఫ్ ప్రకటిస్తున్నారు. అటువంటి వారిపైన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నారు. కార్మికులను డిస్మిస్ చేసినప్పుడు సబ్సిస్టెన్సు ఎలవెన్సు ఇవ్వాలి. కానీ ఇవ్వడంలేదు. ట్రిబ్యునల్‌లో ఒక సంవత్సరం కేసు నడుస్తున్నది అందువల్ల కార్మికులకు బాధ కలుగుతున్నది. ఎక్కడైనా ఉద్యోగాలకు పోవాలంటే వారు యూనియన్‌లో ఏక్టివ్ పార్టు

తీసుకున్నారని ఉద్యోగాలు దొరకడం లేదు. కేసుల విషయంలో కూడా 11-00 a.m.
కష్టంగా ఉంది. డిస్మిస్ చేసినవారికి కోర్టులలో కేసులు అయ్యేవరకు సగం జీతం ఇవ్వాలి. వకీలు పెట్టుకునేందుకు వారు నిరుద్యోగులు అయినందున అవకాశం ఉండదు. వారికి ప్రభుత్వమే ఈ విషయంలో సహాయం ఇవ్వాలని కోరుతున్నాను. కార్మికులు పొద్దున్నే ఫ్యాక్టరీకి పోతారు. వారికి భోజనానికి కష్టంగా ఉంటుంది. అందుకని కొత్త పరిశ్రమలు ఏమి వచ్చినా కార్మికులకు మిడ్ డే మీల్సు ఇవ్వాలని చట్టం పాసుచేస్తే బాగుంటుంది. వాటర్ వర్క్సు డిపార్టుమెంటులో 31 డిసెంబరు నాడు మంత్రి దగ్గిర ఒక సమావేశం జరిగింది. మునిసిపల్ సెక్రటరీ, ఛీఫ్ ఇంజనీరు, లేబర్ మంత్రి ఉన్నారు. వారు సమస్యలు ఒప్పుకున్నా ఇప్పటివరకు అమలు జరగలేదు ప్రభుత్వంలోనే అమలు జరగకపోతే ఇంక బయటివారు ఏమి అమలుచేస్తారు? కార్మికుల పైన చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. అటువంటివి జరుగకుండా చూడాలని కోరుతున్నాను. ఎగ్రిమెంట్సు చేసిన వాటిని అమలు చేయాలని కోరుతున్నాను. అసోసియేటెడ్ గ్లాసు ఫ్యాక్టరీ ఉంది. దానిలో 1200 మంది పనిచేస్తున్నారు. 31 డిసెంబరున లేఆఫ్ ఇచ్చారు. మేము హంగర్ స్ట్రయిక్ చేశాము. ఇప్పుడు ఫ్యాక్టరీ మూసివేస్తామని అంటున్నారు. క్లోజు చేస్తామని నోటీసు ఇచ్చారు. కార్మిక మంత్రి సెక్రటరీని పిలిచి ప్రయత్నం చేసినప్పుడు వారి మాట కూడా వినకుండా ఉన్నారు. 1200 కుటుంబాలకు కష్టమై, నిరుద్యోగులు అయిపోతారు. మలమలా మాడిపోతారు. ఫ్యాక్టరీ మూయకుండా చూడాలని మనవిచేస్తున్నాను. అక్కడ 5 కోట్లు నష్టం అంటున్నారు. ఆ నష్టం చేసిన ఆఫీసర్ల మీద చర్య తీసుకోవాలి. వారు బిల్డింగులు కట్టుకొని, బిజినెస్ చేస్తున్నారు. వారిని తీసివేయాలిగానీ నష్టాలకు కారకులుగాని కార్మికులను తీసివేయడం అన్యాయమని మనవిచేస్తున్నాను. ఇందిరాగాంధీ పరిపాలన మీద కార్మికులకు నమ్మకం ఉంది కార్మికుల పైన ఎటువంటి చర్య తీసుకోరనే నమ్మకం వారికి ఉంది. కాబట్టి ఆ ఫ్యాక్టరీ క్లోజు కాకుండా చూడాలని కోరుతున్నాను. లింగంపల్లిలో ఇ.ఎస్.ఐకు డబ్బు వసూలు చేస్తున్నారు. కాని అక్కడ ఆస్పత్రులు లేవు. అక్కడ కూడా ఆస్పత్రులు కట్టాలని కోరుతున్నాను. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. అది ఇవ్వాలని కోరుతున్నాను. మినిమమ్ వేజెస్ అన్నిటిలో ఫిక్సు చేశారు. కానీ ఇంజనీరింగు పరిశ్రమలో చేయలేదు. ఇంజనీరింగు పరిశ్రమకు కూడా వేజ్ బోర్డు చేసి అందరికి ఒకేవిధమైన జీతాలు దొరికేట్లు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. సిటీలో త్రాగే నీటికి కొరత ఉంది. వేసవి కాలంలో త్రాగే నీటికి చాలా కష్టంగా ఉంది. బోర్ వెల్స్ వేయించి ఈ సమస్యను తీర్చాలని కోరుతున్నాను. మునిసిపల్ మంత్రిగారు ఎల్లారెడ్డిగూడ వెళ్ళినప్పుడు అక్కడి బిల్డింగు పడిపోయే పరిస్థితిలో ఉండడం చూశారు. అక్కడ స్పెషల్ ఆఫీసరు కూడా ఉన్నారు. ఆ ఓనరు బిల్డింగు నిర్మాణం చేసుకుంటానని అప్లికేషన్ పెడితే ఇప్పటివరకు పర్మిషన్ ఇవ్వలేదు. మంత్రులు చెప్పినా కూడా ఆఫీసర్లు వినకపోతే ఎట్లా అని ప్రజలు భయాందోళన పడుతున్నారు. ప్రజలకు అవసర మైన అనేక పనులు జరగడం లేదు. మునిసిపల్ ఆఫీసర్లను అడిగితే బడ్జెటు లేదు.

చేయడానికి వెనకా ముందూ అవుతున్నాము అంటున్నారు. దయచేసి మంత్రి గారు దీని విషయంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను. సిటీలో అనేక అనకతవకలు అవుతున్నాయి. హౌసింగు స్కీము విషయంలో ఫ్యాక్టరీల దగ్గిర ల్యాండు చాలా ఖాళీగా ఉంది. ఆ స్థలాలలో ఇళ్ళు కట్టించి కార్మికులకు ఇచ్చినట్లయితే కార్మికులు ఫ్యాక్టరీలకు వెళ్ళి పనిచేసుకోడానికి వీలుగా ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:— అధ్యక్షా, బడ్జెటులో పంచాయతీరాజ్ కు సంబంధించి ప్రవేశపెట్టినది. అది అసలు ఏ కార్యక్రమాలు ప్రధానంగా ఎంచుకొని చేయాలి అనే ముఖ్యమైన అవగాహన లేకుండా ఉన్నది. ప్రజలను పీడిస్తున్న సమస్యలను తీసుకొని వాటికి పరిష్కార మార్గాలను చూపడంలో అది విఫలమయిందని తెలియజేస్తున్నాను. విఫలమయిందని ఎందుకుఅంటున్నానంటే ప్రజలు తక్షణం ఎదుర్కొంటున్న సమస్యల మీద అనేక మంది సభ్యులు మంత్రుల దృష్టికి తీసుకురావడం, సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అది మంచినీటి సమస్య. అట్లాగే గ్రామాలలో సగభాగంగా ఉన్న స్త్రీలు, వారికి కావలసిన సదుపాయాలు. గ్రామాలలో పంచాయితీలు అసలు ఉన్నాయా లేవా అన్న పరిస్థితిలో స్థంభించి ఉన్నది. ఈ పరిస్థితి దృష్టిలో తీసుకుని ఈ బడ్జెటును పరిశీలిస్తే అందులో ఏమీ కనిపించదు. మంచినీటి సమస్య విషయమై తమదృష్టికి, మంత్రుల దృష్టికి సభ దృష్టికి ఇన్నిసార్లు తీసుకువచ్చినా గ్రామ పంచాయితీలు ఈ సమస్యను ఎలా తీసుకోబోతున్నది తెలపడంలేదు. ఆ సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకం కలగడం లేదు. దానికి కావలసిన బడ్జెటు తగిన మోతాదులో చేర్చలేదు. మరుగుదొడ్ల విషయం పంచాయితీలలో, సమితులలో ఏ కార్యక్రమాలలోకూడా పెట్టడంలేదు. గ్రామాలలో ఉండే స్త్రీలు మరుగుదొడ్లు లేక ఎంత అవస్థ పడుతున్నారో చెప్ప లేము ఒక ఉదాహరణ చెప్తాను. పోటమల్ల అనే గ్రామంలో స్త్రీలు మరుగు దొడ్లు లేక ఇబ్బంది పడుతూ అక్కడి పంచాయతీ సర్పంచ్ ను ఘెరావ్ చేసారు. మీరు ఇళ్ళు కట్టించకపోతే మాని, ఫలానా స్థలాన్ని మరుగుదొడ్డికి కేటాయించమని చెపితే మేము ఏదో ఇంత కంప పెట్టుకొని ఉపయోగించుకుంటాము అన్నారు. దానికి ఆ సర్పంచ్ చెప్పింది ఏమంటే— రూల్సులో అలాంటిది లేదు అని. నేను బాధ్యతగా వెళ్ళి అడిగితే కూడా ఆయన చెప్పిన సమాధానం అది. దానికి వేరే ఎమౌంటు పెడితే గాని చేయడానికి వీలులేదుట. పూడిక బావులలోని నీరు కల్మషంగా ఉండడం చేత గ్రామస్థులు ఆ నీరు త్రాగడం వల్ల కలరా లాంటి వ్యాధులకు గురౌతున్నారు. తొండ అనే గ్రామంలో మంచినీళ్ళకు గ్రామం నుంచి రెండు మైళ్ళుపోయి మోటబావుల్లోంచి తెచ్చుకుని త్రాగుతున్నారు. అందువల్ల అనేకరోగాలు వస్తున్నాయి. ఆ రోగులకు మురికి గుంటల్లోంచి నీళ్ళు తీసుకువచ్చి పోస్తున్నారు. ఇది చూపిన అక్కడి పెద్దవారు ఏదో పద్ధతిని వారికి నీరు ఏర్పాటు చేశారు తప్పితే ప్రభుత్వం ఏమీ ఏర్పాటు చేయలేదు.

చివరకు ఇది ఎంత దయనీయమైన పరిస్థితికి వచ్చింది అంటే ఆ మోట బావులలో 11-10 a.m.
కూడ నీరు దొరకడం లేదు. ఆడవారు నీరు తీసుకుంటామని ఆ బావులకు పోతే రైతులు మేము ఆ బావులలో నీరు తీసుకోనీయము అని దిగే చోట బండ వేసేసి ఈ నీరు మీరు తీసుకుపోయినట్లయితే మా పొలాలకు నీరు పారదు, మొత్తం ఊరు ఊరు ఈ నీళ్ళు మంచి నీళ్ళ క్రింద తీసుకుపోతే మా పొలాలు ఎండి పోతా యని చెప్పి మంచినీరు తీసుకోనివ్వడం లేదు. ఈ స్థితిలో ఖాళీ కుండలు వేసుకొని ఏడ్చే పరిస్థితి కూడా వచ్చింది. అప్పుడు నేను ఆ తోండ గ్రామం సర్పంచిని ఏదైనా ఏర్పాటు గవర్నమెంటు మీద పెట్టకుండా ఇప్పటికిప్పుడు ఆ ఏడ్చేవారి కళ్లనీళ్ళు తుడవడానికి అయినా ఏదో ఒక ఏర్పాటు చేయకపోతే ఎట్లా అని అడిగితే ఒక్క నయాపైసా కూడా పంచాయతీ బోర్డుకు లేదు. ఈ పూడిక తీసుకోవడానికి బిడివో దగ్గరకు వెళ్ళాలి. ఆయన చేత సంతకం చేయించుకోవాలి, తరువాత సాంక్షను చేయించుకోవాలి, ఆ తరువాత పూడిక తీసుకోవాలి అంటున్నాడు. మేము బోరింగుల కోసం ఎన్నో దరఖాస్తులు పెట్టి ఉన్నాము. వాటిని సాంక్షను చేయలేదు. ఇది సీరియస్‌గా ఉన్న పరిస్థితి. ఎన్నో సార్లు చెప్పినప్పటికి మీరు ఈ బడ్జెటులో కేటాయిస్తున్నాము, లేక పంచాయతీలకు అధికారం ఇస్తున్నాము, గ్రాంట్సు ఇస్తున్నాము అని గాని లేదు. బావి పడదే అన్న సమస్యలేదు, బండలు ఉన్నాయి అన్న సమస్య లేదు. ఊళ్ళల్లో మంచినీటి సమస్య ఇంత తీవ్రంగా ఉంటే వారికి వారే పంచాయతీ వారు చొరవ తీసుకొని అక్కడ చేయడానికి కూడా మీ చట్టము అనుమతించడం లేదు. మీరు పెట్టిన బడ్జెటు అటువంటి అవకాశాన్ని ఇవ్వడం లేదు. ఈ రోజు ఎంతో బాధ పడుతున్నాము. ఇన్ని గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పించాము, ఇన్ని గ్రామాలలో ఖర్చు పెట్టామని ఈ ఎమౌంట్ క్రింద వ్రాసుకొన్నారు. మీకు అధికారులు పంపిన రిపోర్టులు అయితే అయి ఉండవచ్చును. కాని మీరు దానిని తిరిగి పరిశీలించినట్లయితే బాగుంటుందని కోరుతున్నాను. ఏదో 8858 గ్రామా లలో...అని సంఖ్య ఇచ్చి మేము వేయడం జరిగిందని వ్రాశారు. ఈ లెక్కలు నా నియోజకవర్గానికి వర్తింపచేసుకుంటే, సూర్యాపేట తాలూకాకు వర్తింపచేసు కొని చూస్తే మీరు ఇన్ని బావులు వేశామని చెపుతున్నారు. అవి ఎక్కడ వేశారో తెలియను. సమితి ప్రతి మీటింగుకు నేను అధ్యక్షత వహిస్తున్నప్పుడు అక్కడకు అప్లికేషన్సు వస్తే ఏమి సమాధానం చెప్పవలసి వచ్చింది అంటే మంచి నీటికి ఎమౌంటు లేదని బిడివో ఖచ్చితముగా చెప్పారు. ఒక్క బావి కూడా వేయలేదు. మనము ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాము క్రింద హరిజనకాలనీలలో వేసిన చేదు బావి తప్ప ఈ రెండు సంవత్సరాలలో మేము ఒక్క చోటా కూడా బావి తీసామని చెప్పుకొన్నపాపానపోలేదు పంచాయితీ సమితి. ఈబావులు ఎక్కడ తీశారోఅన్నది మీరు నిజముగాచెప్పాలి. బహుశా ఏవైనా కొన్ని జిల్లాలనుఎన్నుకొన్నారా? కొన్ని ప్రాంతాలనే ఎన్నుకొన్నారా? అటువంటి చోట మాత్రమే వీటిని తీసారా, అది కూడా ఏమీ చెప్పలేదు మీరు మంచినీటి విషయం తీసుకొన్నప్పుడు ఎక్కడ మెట్ట

ప్రాంతాలు ఉన్నాయో అక్కడ బావులు పడే ప్రాంతాలను ఎంచుకొని గ్రామాలకు మంచినీటిబావికోసం రూ. 3 వేలు, రూ. 4 వేలు ఇచ్చినప్పుడు అక్కడ మంచి నీటి సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి ఉంది. ఏడు వేలకు బోరింగుకోసం వారు పెట్టుకొన్న దరఖాస్తులు కలక్టరు ఆఫీసులో కట్టల కొద్దీ ఉంటే చివరకు సాంక్షను చేసిన వాటికి ఆర్.డి.వో.గారు సాంక్షను ఇచ్చిన 25 బోరింగులు లిస్టు పుచ్చుకొని నేను ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరాల నుంచి తిరుగుతూ ఉంటే కలెక్టరుగారు ఎమౌంటులేదని చెప్పారు. మిషన్లు పంపించడానికి వీలులేదు, ఉన్న గవర్నమెంటు మిషన్లు రెండూచెడిపోయాయి, ఇంకా వేరేమిషన్లు తీసుకోవాలంటే కంట్రాక్టర్లకు చాలా డబ్బు ముట్టచెప్పవలసి వస్తుంది, నా దగ్గర డబ్బు లేదని కలక్టరు గారు చెప్పారు. ఆ సమస్య మీదనే మినిష్టరుగారిని ఒకసారి కలిసాను. మినిష్టరుగారు చెప్పింది ఏమిటంటే—అర్జంటు అనుకుంటే కలక్టరుగారు ఏ ఫండు నుంచి అయినా తీసి ఇచ్చే అధికారంఉందని. కలక్టరుగారిని అడిగితే అటువంటి అధికారం నా దగ్గర లేదు అంటున్నారు. ఇట్లా వైరుధ్యం ఉండేటట్లు చెపితే ఇంక మేము ఎవరికి చెప్పుకోము? ఎవరి ద్వారా ఈ సమస్యలు పరిష్కారం అవుతాయిఅని మంచి నీళ్లుతెచ్చి గృహాన్ని నిర్వర్తించవలసినఆడవారు ఉదయమే నాలుగుగంటలనుంచి ఏమిచేయాలి అని తల పట్టుకొనే పరిస్థితి వస్తే—ఈ రాష్ట్రములో కష్టపడుతున్నామ. ఆడవారను అని చెప్పడానికి మరింకేమి కావాలి? మరుగుదొడ్ల సమస్య కూడా అలాంటిదే. మరుగుదొడ్ల విషయంలో ఒకటే నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు ఏమైనా పంచాయతీలకు తప్పనిసరిగా ప్రతి గ్రామము లోను మరుగుదొడ్లు ఉండాలి—ప్రతి గ్రామము అని అవసరం లేదు కనీసం మేజర్ పంచాయతీలలో మరుగుదొడ్ల కోసం స్థలాలు కేటాయించండి. అనే రకమైన ఆర్డర్సు పంపించి ఉన్నారా? ఎక్కడయినా అటువంటి ఏర్పాటు చేశారా? తెలంగాణా ఏరియాలో అంతా తిరిగి చూస్తే మరుగుదొడ్లు ఎక్కడా లేవు. ఈ అన్యాయము ఏమిటో నాకు తెలియదు. నేను ఆంధ్ర ఏరియాకు కూడా వెళ్ళాను. ఆకివీడు అనే గ్రామములో ఒక మహిళాసభలో మహిళలందరూ లేచి ఇది ఇంపార్టెంటు సమస్య, గ్రామం ప్రక్కనే ఉన్న రాజుల పొలాలలోకి మేము వెడితే వారు బైలుకు కూర్చోనివ్వడం లేదని చెప్పారు. అయితే ఇప్పుడు మన బాపిరాజుగారు అది కాదంటున్నారు. మహిళాసభలో వారు ఒక తీర్మానం కూడా పెట్టారు. ప్రక్కన ఉండేటటువంటి పొలాలలోకి పోనివ్వమని కంప్లయింటు చేసిన మాట వాస్తవమే అయి ఉండవచ్చును ఏది ఏమైనా ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకొని మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలి. బడ్జెటులో ఎటువంటి ఏర్పాటు చేయలేదు. అందుకనే ప్రత్యేకంగా నేను కోరేది ఏమంటే తప్పనిసరిగా మీరు గ్రామాలలో ప్రజలను పీడిస్తున్న తక్షణ సమస్యల విషయంలో జోక్యం చేసుకొని పంచాయతీ వారి సమస్యలు పరిష్కరించే విధముగా మీరు వారికి గ్రాంట్సు, అధికారము ఇచ్చే ఏర్పాటు చేస్తే తప్ప ఇవి పరిష్కారం కావు. ప్రతి ఊరి వారు కలక్టరు దగ్గరకు పోతేరు. అక్కడ ఉన్న ఎమౌంటు ఏ రకంగా పంచుతారో తెలియదు, సమితులకు వచ్చినప్పుడు బావులు

ఈ రక్షిత పథకాన్ని చేపట్టాలి, ఇది అసమర్థత వల్ల అవలేదు అంతేకాని డబ్బు సమస్య కాదు. ఈ అసమర్థత కారణంగా అది ఆగిపోయి దని మనవి చేస్తూ దీనిని ఈ రోజున సవాలుకన్నా తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను అది కొద్దిగా బాగు చేసి ఉంటే ఎంతో సౌకర్యముకల్గి బిందె మీద బిందె పెట్టకొని నీరు తెచ్చు కోవచ్చు. తొండలో కలరా వచ్చినప్పుడు మంచినీళ్ళ కోసం మైలు దూరము పోయినా సప్లయి చేసే పరిస్థితి లేకుండా ఉండెను. ఇక కార్మికులకు ఉపాధికల్పించే సమస్యకూడా ఉంది. ఉపాధి కల్పించడానికి మీరు అప్లికేషన్స్ తీసుకొని ఎవరెవరికి ఏమి ఇవ్వాలని ఆలోచన చేసేలోపల ఒక ప్రాథమికమైన కార్యక్రమాన్ని చేయమని కోరుతున్నాను. అదేమిటంటే బెంగాల్‌లో ఇచ్చినట్లుగా పనిలేని రోజులలో వ్యవసాయ కూలీ కు తప్పనిసరిగా ఒక రూపాయి. కిలో బియ్యం సప్లయి చేసే విధంగా ఒక స్కీమును కార్మికమంత్రి గారు తీసుకున్నట్లయితే తప్పకుండా మనం సహకరించినవాళ్ళం అవుతాము. అది ఎప్పటికీ కాదు. పని లేని రోజుల సంఖ్యను ఎంచుకొని ఆ రోజుల్లోమాత్రము మీరు సప్లయిచేస్తే వాళ్ళకు చాలా సహకరించినవాళ్ళవుతారు. ఒక సమస్య విషయంలో కార్మికమంత్రి తోడ్పడిన విషయం గుర్తుంచుకొని తరువాత నేను ప్రత్యేకంగా ఈ విషయంచెబుతున్నాను అది ఏమిటంటే ప్రైవేటు మేనేజిమెంటు క్రింద పనిచేస్తున్న కార్మికులకు సమస్యలు వచ్చినప్పుడు మన చేతుల్లో పూర్తి అధికారంలేని మాట నిజమైనప్పటికీ మోరల్‌గా వాళ్ళపైన వత్తిడి తీసుకువచ్చి నట్లయితే ప్రైవేటు మేనేజిమెంట్సు కార్మికులకు తప్పనిసరిగా లొంగిపోయే పరిస్థితివుంటుంది. ఒక ఉదాహరణ చెబుతాను. మా తాలూకాలో ప్రైవేటుమిషనరీ హాస్పిటల్లో పనిచేస్తున్న స్త్రీ స్వీపర్లను వెళ్ళగొడితే మీరు జోక్యంచేసుకున్నందు వల్ల వాళ్ళకు చాలా ఉపయోగం కలిగింది. అలాగే ప్రైవేటు మేనేజిమెంట్లక్రింద వందల వేలసంఖ్యలో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం బాధ్యతతీసుకొని వాళ్ళసమస్యలు పరిష్కరించాలి ఇకపోతే గ్రామాలలో తప్పకుండా వ్యవసాయ కూలీలకు కిలో బియ్యం. ఒక రూపాయి చొప్పున ఇచ్చే పద్ధతిని అంగీకరించాలనీ, ఈ బడ్జెట్‌లో దానిని అమలుపరచాలనీ నేను కోరుతున్నాను. ఒక పంచాయితి సమితులలో ఇష్టారాజ్యం చేస్తున్నారు. సమావేశాల్లో అధ్యక్షత వహించమని ఎం.ఎల్.ఏ. కుచెప్పినందున వారినెత్తిపై బాధ్యతలుపడ్డాయి. ప్రజలు ఎం.ఎల్.ఏ.లను ప్రభుత్వ ప్రతినిధులుగా భావించి వాళ్ళ సమస్యలు చెపుతున్నప్పుడు బి.డి.ఓ.లుఏమాత్రం లెక్కించడంలేదు. మాదగ్గర ఒక బి.డి.ఓ. దాదాపు 5 వేలు లంచంతీసుకొని ఉద్యోగులను మార్పులుచేసిన సంఘటన ఒకటి వస్తే నేను విచారణ పెట్టమని ఒక సంవత్సరం క్రింద వ్రాసాను. దానిమీద తిరిగ్గా తిరగ్గా కలెక్టరుగారు మూడు నెలల తరువాత విచారణ పెట్టారు. ఆరోపణలు రుజువు అయినవి. దాదాపు అందరు సాక్షులను తీసుకువచ్చాము. అయినా బి.డి.ఓ. మీద ఏ చర్యా తీసుకోలేదు. కేవలం ఆ బి.డి.ఓ. కోరికపైన అతనిని మరొకచోటికి ట్రాన్స్‌ఫర్ చేసారు. అంతేకాని బి.డి.ఓ. మీద ఏ చర్యాతీసుకోలేదు. లంచం ఇచ్చినవాళ్ళకు డబ్బు తిరిగి ఇవ్వలేదు, అల్లాగే జూనియర్ ఎకౌంటెంట్ దానిలో

బాధ్యత తీసుకొని లంచాలు పోగుచేశారు. అతని మీదకూడా ఏ విధమైన చర్య తీసుకోలేదు,

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఈ విధంగా మీరు ఉపన్యాసం ఇస్తే ఎట్లా ? ఈ విధంగా నేను సమయం ఇవ్వలేను. ఆఫీసర్లగురించి ఈ విధంగా అసెంబ్లీలో మాట్లాడడం ఉచితంకాదు. ఏమైనా స్పెసిఫిక్ ఇనిస్టెం ఇన్‌స్టెన్సెస్ ఉంటే మా అనుమతితో మంత్రిగారి దృష్టికి తీసుకురావాలి. 11-30 a.m

శ్రీమతి సుల్లు స్వరాజ్యం :—కొంచెం టైము ఇవ్వాలి అధ్యక్షా !

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పటికి 15 నిముషాలు అయింది.

శ్రీమతి సుల్లు స్వరాజ్యం :-అధ్యక్షా మేము సమస్యలగురించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే మేము చేయగలిగింది ఏమిలేదు. అందుకు మా అసమ్మతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. శ్రీపతిరావు (చొప్పదండి) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదించిన బడ్జెట్‌ను బలపరుస్తూ నేను ఈ క్రింది సూచనలు చేయదలచుకొన్నాను. ఈ పంచాయితీరాజ్ సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైన సమయంలో చేపట్టబడిన ఈ పనికి ఆహార పథకం చాలా ప్రతిభావంతంగా నడుస్తున్నది. అయితే ఆ విషయంలో కొన్ని సమస్యలను ఇప్పుడు మీముందు ఉంచదలచుకొన్నాను. ఈవేళ పనికి ఆహార పథకం క్రింద చేస్తున్న ఎలాట్‌మెంట్స్ ఏమాత్రం సరిపోవడంలేదు. ఇంకా ఎన్నో బిల్లులు వాళ్ళకు చెల్లించవలసిఉన్నది. కాబట్టి ఈ సమస్యను తొందరలోనే పరిష్కరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇకపోతే మీరు కరవునుంకోసం రిలీజ్ చేసిన నిధులను ఆర్. డి. ఓ ల చేతులలో ఉంచడం వల్ల, సూపర్‌వైజర్లు, అసిస్టెంటు ఇంజనీరు మొదలైన వారు చూడడంవల్లా, కాలయాపన జరుగుతూ ఉండడంవల్లా వీటిలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి ఇవన్నికూడా పంచాయితీరాజ్ సంస్థల కైవసం చేయాలని నేను సూచిస్తున్నాను. ఇక మూడవ విషయం ఏమిటంటే ఈ పనికి ఆహారం పథకం క్రింద ఏదైతే కేటాయిస్తున్నారో అవి జిల్లాలవారీగా కలెక్టర్లకు మాత్రమే తాత్కాలికంగా కేటాయిస్తున్నారు. అట్లా కాకుండా పూర్వం మాదిరిగా వాటిని పంచాయితీ సమితులకు కేటాయించాలని నేను మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. పనికి ఆహార పథకం క్రింద కార్యక్రమాలను అసలు అవసరం ఉన్నవారికి కాకుండా కలెక్టర్లు వేరేవారికి కేటాయిస్తున్నారు; కాబట్టి పూర్వం మాదిరిగా పంచాయతీ సమితులకే ఎలాట్ చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, ఈ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ గ్రాంటులను నేను సంపూర్ణంగా బలపరుస్తూ ఈ సందర్భంలో కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలిచాను. ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ చాలాకాలంగా జీవలేకుండా ఉన్న దశలో మన ప్రభుత్వం వచ్చిన తరువాత,

ముఖ్యంగా బాగారెడ్డిగారు పంచాయతీ రాజ్ శాఖామాత్యులుగా నియమింపబడ్డ తర్వాత ఈ శాఖను పునరుజ్జీవింపజేసి ఆపదలో ఉన్న వాళ్ళను ఆదుకునే విధంగా సమగ్రమైన పథకాలను ముందుకు తీసుకుపోయిన సంగతి మనందరికి తెలుసు. ఈనాడు అనేక పథకాలను పంచాయతీరాజ్ ద్వారా మారుమూల ఉన్న గ్రామాలలో అమలుజరుపుతున్న విషయాలుకూడా ఉన్నాయి, అందులో ముఖ్యంగా ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద పంచాయతీరాజ్ శాఖ నిర్వహించిన పనులు చాలా చెప్పుకోతగ్గవి. ఈ రాష్ట్రంలో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాంక్రింద సాధించిన విజయాలగురించి ఘనంగా ఇప్పటికికూడా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని గ్రామాలలో గ్రామపంచాయతీలకు ఆదాయం సరిగా లేని దశలో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద ఇంటర్నల్ రోడ్స్, డ్రింకింగ్ వాటర్ వెల్స్ స్కూలు భవనాల నిర్మాణం మొదలైన అనేక కార్యక్రమాలు మనం చేపట్టి అవి సమకూర్చు కొనవలసిన అవసరం ఉంది. ఈ డిమాండ్స్‌లో చూపించిన విధంగా ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద సుమారు 126 కోట్ల రూపాయల పనులు మనం చేపట్టాం అంటే ఇంతక ముందు ఇంత భారీ ఎత్తున పనులను పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్వహించడానికి అవకాశం చిక్కలేదనడంలో సందేహంలేదు. ముఖ్యంగా రూరల్ వాటర్ సప్లయి స్కీమ్సు, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్సు మనం పెద్ద ఎత్తున తీసుకొన్నాం ఏనాడు కూడా ఇంత పెద్ద ఎత్తున ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్సు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అమలు జరపలేదన్న సంగతి మనందరికి తెలుసు. ఒక్క నార్మల్ స్కీముల క్రిందే కాకుండా, నెదర్లాండ్ స్కీం, క్రింద, లైఫ్ ఇన్స్యూరెన్స్ స్కీము క్రింద ఈ విధంగా రకరకాల స్కీములు సమీకరించి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము ముందుకు తీసుకుపోయిన సంగతి మనందరికి తెలుసు. అయితే ఈ దశలో క్యాష్ కాంట్రిబ్యూషన్ అనేది మన గ్రామ పంచాయతీలకుగాని, పంచాయతీసమితులకు గాని సరైన విధంగా లేనందున . మనం అభివృద్ధికోసం చేయవలసిన పనులను అంతగాచేయలేక పోయాం తెలంగాణలోని పంచాయితీలు మన అందరికీ తెలుసు. అక్కడ యిన్‌కం సరిగా లేదు. ఇన్‌కం సరిగా లేని పంచాయితీలకు కాష్ కంట్రిబ్యూషన్ యివ్వమంటే ఒక పెద్ద సమస్యగా రూపొందింది. అందుకని ప్రభుత్వము నుండే కాష్ కంట్రిబ్యూషన్‌కు కొంత నిధిని గ్రామ పంచాయితీకి సమకూర్చాలి. ఇప్పుడు ఏదైతే డిమాండ్స్‌లో ప్రొవిజన్ చేసినారో అది సరైనది కాదు. హెచ్చు మొత్తాలను కేటాయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రెండు మూడు పాయింట్స్ మాత్రం పంచాయితీ రాజ్ వ్యవస్థ గురించి మనవి చేయదలిచాను. 1964 లో మన ముఖ్యమంత్రిగారు పంచాయితీ రాజ్ శాఖా మాత్యులుగా పని చేసినారు. ఆ రోజులలో పంచాయితీలకు ఏదైతే స్టేటస్ ఉండెనో ఆ విధంగా చేస్తున్నామా? దానిలో చాల మార్పులు వచ్చినాయి. అనేక డిపార్ట్‌మెంట్స్‌ను ఈ పంచాయితీరాజ్ ఆధీనం నుంచి తీసివేసి ఇండిపెండెంట్‌గా

చేయడంవల్ల ఇప్పుడు పంచాయితీ సమితులు అంతగా సమర్థవంతంగా పని చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ సక్రమంగా నిర్వహించాలంటే పూర్వపు రీతిగా 1964 లో పంచాయితీ రాజ్ వ్యవస్థకు ఏదైతే అజమాయిషి అధికారములు వివిధ డిపార్ట్‌మెంట్స్ మీద ఉండెనో అవన్నీ ఈ పంచాయితీ రాజ్ వ్యవస్థకు అప్పగించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

లాండ్ ఎక్విజిషన్ గురించి తాసిల్దారుగారికి అధికారం ఇచ్చినారు. తాసిల్దారుగారు అధికారం ఇచ్చినందువల్ల అనేక పనులలో చిక్కి ఉన్న తాసిల్దారు గారు ఈ పని గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించడం లేదు. బి.డి.ఓ. గారికి లాండ్ ఎక్విజిషన్ విషయంలో చర్యలు తీసుకుంటే ఎక్విజిషన్ పనులు సక్రమంగా జరుగుతాయని మనవి చేస్తున్నాను.

విద్య విషయంలో డ్యూయల్ పద్ధతి నడుస్తున్నది. కొంత అజమాయిషి 11-40 a.m. పంచాయితీ రాజ్‌ది. కొంత డి.ఇ.ఓ. గారు. ఆ విధంగా కాకుండా అంతా డి.ఇ.ఓ. ఆధీనంలో ఉంచండి. లేదా సర్వ అజమాయిషి హక్కులతో పంచాయితీరాజ్ శాఖకు అప్పగించండి అప్పుడే సక్రమమైన పద్ధతిలో విద్యాశాఖ నిర్వహించిన వారం అవుతామని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) :- جناب اسپیکرصاحب - یہاں دو تین ڈیمانڈس جو پیش کئے گئے ہیں اس میں عجیب و غریب بات یہ نظر آتی کہ اہم ڈیمانڈس ایک ہی جگہ ملادئےہیں - ہونا تو یہ چاہئےتھا کہ اہم ڈیمانڈس کو الگ الگ بحث کے لئے رکھا جانا - لیکن پنچایت راج اور میونسپل اڈمنسٹریشن کو ملا دیا گیا ہے - کم از کم اس اسمبلی کے وقار کو تو پیش نظر رکھا جانا چاہئے تھا - شری باگا ریڈی صاحب اس اسمبلی کے ایک سینیر ممبر ہیں ان کو تو معلوم ہوگا کہ بجٹ سشن آج تک کیسا چلتا رہا اور آج کیسا چل رہا ہے - محمد تغلق نے ایک مرتبہ حکومت کو دلی سے اورنگ آباد منتقل کردیا تھا - اگر ہم آج کے حکومت کے اقدامات پر غور کریں تو معلوم ہوگا کہ یہ کچھ اسی قسم کے اقدامات ہیں - پہلے تو صبح کے دفاتر کردئے گئے تھے پھر بدل کر پرانے اوقات رکھدئے گئے - بہرحال عجیب و غریب قسم کا حال معلوم ہورہا ہے - اس ماحول کو دیکھ کر ایک قسم کی گھٹن محسوس ہو رہی ہے -

میونسپل اڈمنسٹریشن کے متعلق میں کہونگا کہ پرانے شہر کے تعلق سے نہایت ہی بلند و بانگ دعوی کئے جاتے رہے - لیکن ادرو کی ایک کہاوت کے بقول " پہاڑ کھودا تو چوہا نکلا " کچھ بھی کام نہیں ہوا بلکہ چوہا جو نکلا وہ بھی مردہ ہی نکلا - چیف منسٹر صاحب پرانے شہر کے دورے پر جاتے ہیں -

منسٹر صاحب جاتے ھیں لیکن ان کے وھاں جانے کے بعد کیا کام ھوا ھمارے سامنے نہیں آتا ۔ میں نے برابر چیف منسٹر صاحب کے علم میں یہ بات لائی اور لکھ کر بھی بھیجا اور آفیسرس کی میٹنگ میں بھی اس بات کو تسلیم کیا گیا کہ پرانے شہر کیلئے جو بجٹ رکھا گیا تھا اس کا پندرہ فیصدھی خرچ ھوا باقی خرچ نہیں ھوا ۔ میں نے اس تعلق سے تفصیل سے لکھ کر بھیجا تھا ۔ اور آفیسرس کی میٹنگ میں یہ بات معلوم ھوئی کہ (۲۰) لاکھ روپیہ صرف نہیں کئے گئے ۔ ایک طرف قومی یکجہتی کی بات کہی جاتی ھے ۔ سیکولرازم کی بات کیجاتی ھے لیکن عملاً کچھ بھی نہیں ھوتا ۔ آخر پرانے شہر پر ببسہ کیوں خرچ نہیں کیا جاتا ۔ میں سروجنی پلا ریڈی صاحبہ سے کہونگا کہ وہ شہر کی میئر رہ چکی ھیں انھیں پرانے شہر کے مسائل سے واقفیت ھے ۔ آپ مجھے جواب دیں کہ کیوں اس شہر کی ترقی کے لئے اب تک کوئی کام نہیں ھوا ۔ اگر کچھ کام ھوا ھے تو بتائے ۔ کرپٹ آفیسرس وھاں جمع ھیں ۔ ایک آفیسر ھیں اعانت علی خان . . . . .

مسٹر ڈپٹی اسپیکر :- اویسی صاحب جہاں تک ھوسکے اگر آپ کسی کا نام نہ لیں تو بہتر ھوگا ۔

شری سلطان صلاح الدین اویسی :- میں ان کا نام نہیں لونگا لیکن صاف صاف اور کھلے دل سے بعض باتیں آپکے سامنے رکھنا چاھتاھوں ۔ انکو تین سال کا ری اپائنٹمنٹ ملا ھے ۔ آخر انکی قابلیت کیا ھے ۔ جب انکا کیس فینانس ڈپارٹمنٹ میں گیا تو وھاں سے اعتراض ھوا کہ یہ کرپشن کا معاملہ ھے اس پر غور نہیں ھوسکتا ۔ لیکن ان کو تین سال کا ری اپائنٹمنٹ ملا ۔ آخر انکے کوالیفیکشین کیا ھیں ۔ میں سمجھتاھوں کہ ھمارے بہت سے منسٹرصاحب اس معاملہ سے واقف ھیں ۔ اردو میں ایک مثل مشہور ھے " سیاں بھئے کوتوال اب ڈرکا ھے کا " سیاں کوتوال بن گئے ھیں اب کا ھے کو ڈر ھوگا ۔ بہرحال وہ کسی منسٹر کے بہنوئی ھیں ان کو تین سال کا ری اپائنٹمنٹ ملا ھے ۔ نام نہیں بتانا چاھتا لیکن آپ کہتے ھیں تو نام بتاسکتا ھوں ۔

شریمتی سروجنی پلا ریڈی :- ایسی باتیں نہ کریں تو بہتر ھوگا ۔

شری سلطان صلاح الدین اویسی :- آپ نے کہا تو میں نے بتا دیا ۔

شریمتی سروجنی پلا ریڈی :- یہ میرے زمانہ کی بات نہیں ھے ۔

شری سلطان صلاح الدین اویسی :- آپ کے زمانے میں بھی آپ کو یاد ھوگا کہ بالرام نامی ایک شخص کا کیس آیا تھا ۔ میں حیدرآباد کی ایک ایک چیز سے واقف ھوں ۔ یہ بالرام وہ ھے جسے جوئے خانہ چلانے کی اجازت دیگئی اس کے بیٹے کے نام پر جو بلڈنگ ھے وہ پانچ فیٹ آگے نکلی ھوئی ھے ۔ میں جو باتیں

کہہ رہا ہوں بقول ''سند رہے اور وقت ضرورت کام آئے ''، وقت پر کام آسکتی ہیں۔ بہر حال میں کہ رہا تھا کہ اولڈ سٹی پر صرف بندرہ فیصد رقم ہی صرف کیگئی اور باقی رقم صرف نہیں کیگئی ۔ کشن باغ کا ایریا جہاں پر ۱۰ ہزار ووٹرس رہتے ہیں منسٹر صاحب جاتے ہیں اور وہاں ایک ریزروائر کا افتتاح کرتے ہیں وہاں سے پنچایت سمیتی کو پانی بھیجا جاتا ہے ۔ لیکن افسوس کی بات ہے کہ اس ریزروائر کے سامنے جو آبادی رہتی ہے اوسکو پینے کا پانی نہیں مل سکتا ۔ اگر آپ وہاں پانچ چھ نل دیتے تو کیا ہو جاتا ۔ ہندوستان کی پارلیمنٹ میں ایک بار تقریر کرتے ہوئے شری واجپائی نے کہا تھا کہ اگر مسائل کو حل نہ کیا جائے تو ہندوستان میں انقلاب آجائیگا اس وقت اچاریہ کرپلانی نے ان سے کہا تھا کہ تم ابھی بچے ہو ہندوستان میں انقلاب نہیں آسکتا ۔ میں نے کلکتہ میں دیکھا تھا کہ پانچ فیٹ تک ایک گودام میں غلہ بھرا ہوا تھا اور قریب ہی لوگ بھوک سے دم توڑ رہے تھے ۔ لیکن گودام کو لوٹنے کی کوئی کوشش نہیں کیگئی ۔ کیا آپ بھی یہ چاہتے ہیں کہ ریزروائر کو توڑ کر پانی لیا جائے ۔ کیوں نہیں وہاں کی آبادی کو پانی دیا جاتا ۔ پانی کے تعلق سے بھی امتیازی سلوک برتا جارہا ہے۔ اگر کسی کو مارنا ہے تو کہتے ہیں کہ پانی پلا کر مارو ۔ لیکن ان لوگوں کو پانی نہیں دیا جاسکتا ۔

حیدرآباد کی سڑکوں کا حال بھی عجیب و غریب ہے ۔ ایک طرف کہا جاتا بجٹ میں گنجائش نہیں ہے لیکن دوسری طرف سمنٹ روڈ پر تار ڈالا جاتا ہے ۔ ہے اسکے بعد کیا بلور ڈالا جائیگا یا ربر ڈالا جائیگا ۔ جہاں پر سڑکیں نہیں ہیں وہاں تو سڑکیں نہیں بناتے ہیں لیکن جہاں اچھی خاصی سڑکیں ہیں ان پر ٹار ڈالا گیا ۔ آپ سڑک وہاں بنائیے جہاں پر سڑکیں نہیں ہیں ۔ چنانچہ اسمبلی کے سامنے کی جو روڈ ہے اس پر ٹار ڈالا گیا ۔ وہاں ایک گارڈن لگایا گیا ۔ اسمبلی کے لئے ایک نئی گیٹ بنائی گئی ہے ۔ لیکن جہاں کے لوگوں کی نمائندگی آپ کرتے ہیں جہاں کے لوگوں کے لئے آپ بڑی بڑی باتیں کرتے ہیں وہاں کے لوگوں کے لئے تو سہولتیں پہنچائیے ۔

شہر حیدرآباد میں صفائی کا انتظام بالکل ناقص ہے۔ اگر میونسپل کارپوریشن کا بجٹ دیکھیں تو معلوم ہوگا کہ اس کا (۴۰) فیصد حصہ اڈمنسٹریشن پر صرف ہوتا ہے۔ یہاں دنیا سے الگ ایک عجیب و غریب قسم کا بجٹ تیار ہوتا ہے۔ بجٹ کا (۴۰) فیصد حصہ اڈمنسٹریشن پر صرف ہوتا ہے اور اس کے بعد اڈمنسٹریشن کا حال یہ ہیکہ آٹھ آٹھ دن کچرا صاف نہیں ہوتا ۔ پوچھنے پر جواب دیا جاتا ہے کہ گاڑیاں نہیں ہیں ۔ آدھی گاڑیاں چلتی ہیں اور آدھی گاڑیاں

کارخانوں میں پڑی رہتی ہیں۔ میونسپل کارپوریشن کیا ہے ایک ''کار پریشان'' ہے۔ لوگ کھلے بندوں کہتے ہیں کہ —

'' بلدیہ — دیا تو کردیا نہیں تو حل دیا ''

یہ مت سمجھئے کہ میں چونکہ اپوزیشن میں ہوں اس لئے ایسا کہہ رہا ہوں۔ آپ خود دیکھئے کہ شہر کا کیا حال ہے۔ موریاں کھلی پڑی ہیں۔ مہینے بھر سے پانی سڑکوں پر بہہ رہا ہے۔ رنگیلی کھڑکی کے مقام کا حال یہ ہے۔ معاف کرنا منسٹر صاحب برا نہ مانیں۔ میں آپ کی عزت کرتا ہوں۔ لیکن یہ کہوں گا کہ اگر آپ کا آلسیشن کتا رنگیلی کھڑکی میں ایک رات کے لئے رکھا جائے تو صبح تک آپ اس کو زندہ نہ پائینگے۔ وہ مر جائیگا۔ لیکن وہاں انسان رہتے ہیں۔ انسانیت کی اس سے بڑھ کر توہین اور کیا ہو سکتی ہے آپ کا کتا روزآنہ نہاتا ہے لیکن انسانوں کے پینے کے لئے پانی نہیں ملتا۔ جب کبھی ہم کہتے ہیں تو کہا جاتا ہے کہ پریشر نہیں ہے۔ انتظام ہو رہا ہے۔ فرسٹ فیز ، سکنڈ فیز آرہا ہے۔ لیکن یہاں تو لوگوں کا فیس (چہرہ) ہی بگڑ جا رہا ہے۔ سڑکوں پر بڑے بڑے پائپ ڈالے جاتے ہیں لیکن یہ کام جلدی تکمیل نہیں کیا جاتا۔ چھ چھ مہینے روڈ بند پڑی رہتی ہے۔ پہلے جب پائپ ڈالے جاتے تھے تو ان میں شیش کو پگھلا کر ڈالا جاتا تھا اب رسی سے باندھ دیتے ہیں اس کا نتیجہ یہ ہوتا ہے کہ پھر تھوڑے دنوں کے بعد پانی بہنے لگتا ہے۔

آپ نے میونسپل الکشن ملتوی کردیئے ہیں کاربو یشن تو کسی رٹ میں میں نہیں گئی تھی۔ پھر الکشن کیوں ملتوی کر دیئے گئے۔ اس کے حلقہ بھی عجیب طور پر بنائے جاتے ہیں۔ میں چونکہ اسمبلی میں ہوں اس لئے مجھے سزا دیجاتی ہے۔ میرے حلقہ میں (۷) کونسلرز کے حلقے ہیں۔ لیکن وہاں (۳) حلقے تو لیڈیز کے لئے بنائے گئے ہیں۔ آپ چاہیں تو یہ سات کے سات حلقے کسی لیڈی ممبر کے حلقے میں رکھ سکتے ہیں لیکن میری ہی کانسٹی ٹیونسی میں کیوں۔ بعض ایسے حلقے جہاں تین ہزار ووٹرس ہیں لیکن میری کانسٹی ٹیونسی میں (۷۲) ہزار ووٹرس کا حلقہ بنایا گیا ہے۔ کیوں کہ صلاح الدین وہاں ہے۔ خیر اس پر بھی ہم چاہتے ہیں کہ الکشن ہو۔ جب الکشن ہو گا تو آٹے دال کا بھاؤ معلوم ہوجائے گا۔

اس کے علاوہ میں کہوں گا کہ اولڈ سٹی کے لئے ایک ڈیولپمنٹ اتھاریٹی بنائی جائے۔ اور چیف منسٹر وہاں کا دورہ کرتے ہیں تو وہاں کیا کام ہوا اسکی رپورٹ بھی مانگی جائے تاکہ معلوم ہوسکے کہ آخر آپ کے دورہ کا کیا انجام ہوا۔

وقف بورڈ کے تعلق سے عرض کروں گا کہ منسٹر صاحب باز آبادکاری کا ڈیمانڈ بھی لائے تھے میں ان سے کہوں گا کہ بھائی آپ پہلے اس کی ( وقف بورڈ کی) باز آبادکاری کیجئیے - جو جائیدادیں بیچ کی جا رہی ہیں جو قبرستان توڑے جا رہے ہیں انکی حفاظت کیجئیے - پہلے جو بورڈ تھا اس پر آپ نے الزامات لگاکر تحلیل کر دیا - اب لوگوں کے حوصلے بڑھ گئے ہیں - اور من مانی کر رہے ہیں۔ اس تعلق سے ایک کمیٹی مقرر کیجئیے اور تحقیقات کر کے ان لوگوں کو سزا دیجئیے جنکی وجہ سے بورڈ کو نقصان ہوا - تاکہ دوسروں کو بھی عبرت ہو۔ وقف بورڈ کے لئے ایک منسٹر مقرر کرنے سے کچھ خاص فائدہ ہونے والا نہیں ہے میں محترمہ سروجنی پلا ریڈی سے کہوں گا کہ سیاست سے بلند ہوکر آپ پرانے شہر کی حالت دیکھیں تو معلوم ہوگا کہ وہاں کیا حال ہے -

(శ్రీ) జయరాములు (వనపర్తి) — అధ్యక్షా, సమాజాభివృద్ధి డిమాండుపై కొన్ని విషయాలు చెబుతాను. పంచాయతీరాజ్ వ్యవస్థ అనేక సంవత్సరాలుగా ఎన్నికలు లేకుండా నడుస్తున్నది. అయినప్పటికి, యీ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. చెన్నారెడ్డి గారి ప్రభుత్వము వచ్చిన తరువాత, బాగారెడ్డి గారు పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా అయిన తరువాత యీ శాఖకు సంబంధించి జరిగే కార్యక్రమాలలో స్తబ్దత ఏర్పడిన దానిని దృష్టిలో పెట్టుకుని పనికి ఆహారం పథకము క్రింద కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లు భవనాలు, వంతెనలు వీటి నిర్మాణము చేపట్టారు మా వనపర్తి తాలూకాలో 2 కోట్ల 50 లక్షల రూ.ల విలువైన కార్యక్రమాలు చేపట్టాము. ఆ కార్యక్రమముల క్రింద ఇప్పటివరకు 37 లక్షల బిల్లు పెండింగుగా ఉన్నాయి. బాగా రెడ్డిగారు మా వద్దకు వచ్చారు. ఉత్సాహంగా పని చెయ్యమని ప్రోత్సహించారు. పంచాయతీరాజ్‌లో రోడ్లు వేయడానికి, భవనాలు కట్టడానికి డబ్బు లేదు; అందుచేత పనికి ఆహారం పథకము క్రింద తీసుకోమని చెప్పారు, తీసుకున్నాము.

తొమ్మిది నెలలుగా కాచుకొని కూర్చున్నాము. ఎన్నో ప్రయత్నాలు 11-50 a.m. పనికి-ఆహార పథకం క్రింద రావలసిన కోటా రాలేదని చెప్పాము. ఉసిరికాయ లాగా స్వల్పంగా ఇస్తే ఎవరికో ఫలహారమైపోతుంది. స్కూలు భవనాలు, వంతెనలు: రోడ్లు ఏవైతే ఆరంభము చేసామో, పనికి-ఆహార పథకం ఆగిపోయింది కనుక ఇంతవరకు పెండింగుగా ఉన్న 37 లక్షల బిల్లు ఇస్తే మరల కార్యక్రమం చేపడతాము క్రొత్త పనులు చేపట్టవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఇట్లా ఇస్తే ఇది సరైన విధానము కాదు. పనికి-ఆహారం పథకము క్రింద మా వద్ద డబ్బు లేదు. ఈ కార్యక్రమాన్ని ఎందుకు ఆపివేసారు? క్రొత్త పనులు చేపట్టడానికి పంచాయతీరాజ్ నుంచి ఆదేశాలు ఇస్తారని కోరుతున్నాను. గ్రామీణ నీటి సరఫరా పథకము గురించి చెప్పాలంటే మా తాలూకాలో 144 గ్రామాలుంటే వాటిలో నవి దాదాపు 9 నెలలుగా పెండింగుగా ఉన్నాయి. పెద్ద గ్రామాలైన 78కి మంచి నీళ్ళు లేవు. మంత్రి గారికి చెప్పాను, వ్రాసాను.

కలెక్టరు గారికి చెప్పాను, వారిచేత వ్రాయించాను. ఎస్.ఇ గారికి, సి.ఇ గారికి కూడా వ్రాసాను. కాని వాటిలో ఒక్క గ్రామము కూడా పిడబ్ల్యుఎస్ క్రింద తీసుకోలేదు. 63పాయింట్ల స్కీములు, ఎల్ ఐసి స్కీములు పోయాయి. ఇతర తాలూకాలకు కూడా ఇవ్వకపోతే నా తాలూకాకు ఇవ్వలేదని అనుకునే వాణ్ణి. ఆత్మకూరు, అచ్చంపేట, గద్వాల కల్వకుర్తి తాలూకాలలో ఇస్తూ వనపర్తి తాలూకా ప్రజలకు మాత్రము పిడబ్ల్యు స్కీము క్రింద ఆదుకోకపోవడానికి కారణము ఏమిటి? 78 గ్రామాల వారు నీళ్ళు లేక ఎండా కాలంలో చాలా దూరం పోవలసి వస్తున్నది. పశువులను దూరంగా తోలుకొనిపోవలసి వస్తున్నది ఎక్కడ నుంచో రాత్రికి నీళ్ళు తీసుకుని వస్తున్నారు. నీటిపారుదల విషయం చెప్పాలంటే—చిన్న చెరువులు పంచాయతీరాజ్ క్రింద ఉన్నాయి. 25–100 ఎకరాల లోపల ఉండేవి. అవన్నీ చవుడు మట్టితో వేయబడిన గట్లు. అక్కడ అంతా బొక్కలు పడి ఉంటాయి. వర్షాకాలం వచ్చేలోపల వీటికి రిపేర్సు చేయించకపోతే చాలా పంట నష్టము జరుగుతుంది. వీటిలో నల్ల మట్టి వేసి నింపితే ప్రయోజనము లేదు. మొరం వేసి పూడ్చడానికి ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను. కమ్యూనిటీ ఇరిగేషను వెల్సు అనే పేరుతో 25 బావులు త్రవ్వారు. ఒక్కొక్క బావికి 45 వేల రూపాయలు ఖర్చు చేసారు, హరిజనులకు ఆ బావులను ఇచ్చి వారికి పట్టా ఇచ్చిన బంజరు భూములు సాగుకు ఉపయోగించాలని మొదట్లో ఉద్దేశించిన స్కీము ఇది బావికి 45 వేల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ నీళ్లు రాలేదు. వీటికి ఏదైనా పథకం వేసి వాటిని బాగు చేసి వ్యవసాయ యోగ్యం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :—అధ్యక్షా, ఈనాడు సభ ముందు చర్చలో ఉన్న డిమాండ్లు చాలా ముఖ్యమైనవి. పట్టణ అభివృద్ధికి సంబంధించి కొన్ని విషయాలు తమ దృష్టికి తెస్తున్నాను. ఇంతకు పూర్వం మాట్లాడిన సభ్యులు పట్టణ ప్రాంతాల లోని ప్రజల సమస్యలు గూర్చి, ముఖ్యంగా మంచి నీటి సమస్య గురించి ప్రస్తావించారు. నీటి సమస్య చాలా ముఖ్యమైన సమస్య. మంచి నీటి ఎద్దడి అనేది పట్టణ ప్రాంతాలలో అన్ని చోట్ల చాలా ఎక్కువగా ఉంది. ఇప్పుడు ఫిబ్రవరి నెల దాటి మార్చి నెలలోకి వచ్చాం. ఏప్రిల్, మే జూను నెలల్లో నీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ కాలంలో మంచి నీటినైనా కనీసం అందించడానికి శ్రద్ధ వహించవలసిన సమయం. నెల్లూరు పట్టణానికి ప్రక్కనే పెన్నారునది ఉన్నప్పటికీ మంచి నీటి స్కీమును అమలు చేసినప్పటికీ, ఆ నాటికీ ఈ నాటికీ రెండింతలు మూడింతలు జనాభా పెరిగి బైలేన్సు, లేన్సులో అన్నిటికి నీరు ఇవ్వలేని పరిస్థితి ఈ నాడు ఉన్నది. ముఖ్యమంత్రి గారు నెల్లూరు వచ్చినప్పుడు 18 లక్షల ఖర్చుతో ఒక స్కీము మంజూరుచేసారు. ఆ పని జరుగుతున్నప్పటికీ, రానున్న మూడు నాలుగు మాసాల్లో మంచి నీరు విషయంలో ప్రజల కనీస అవసరం తీర్చి నీటి ఎద్దడి కాలంలో వారిని ఆదుకోవలసి ఉంది, ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన బాధ్యత మునిసిపాలిటీపై ఉంది. నెల్లూరులో ఉండే దాదాపు

47 మురికి వాడలలో నీటి వసతి లేక బాధ పడుతున్నారు. ఈ కార్యక్రమం విషయమై శ్రద్ధ వహించకపోతే రానున్న మాసాల్లో తీవ్ర సంక్షోభానికి గురి అయ్యే పద్ధతి దాపురించింది. నెల్లూరు మునిసిపాలిటీలోని బిట్-1,2 ఏరియాలలో బలహీన వర్గాల ప్రజలు ఎంతోమంది నివసిస్తున్నారు. వారికి రక్షిత నీటి పథకం అమలు చేయలేమని కమిషనరు గారు చెబుతున్నారు. ఈ స్కీము ప్రకారం వారికి అందించాలంటే 60 లక్షల రూపాయలు కావాలి. ఆ నిధులు కేటాయించే పరిస్థితిలో లేమని వారంటున్నారు. బిట్ 1,2 ఏరియాలలోని ప్రజలకు నీరు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని వారు అంటున్నారు. బావుల్లో రిగ్గుల ద్వారా బోర్ వెల్సు కాని ఏర్పాటు చేసి నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. బావులు త్రవ్వకపోతే, రక్షిత నీటి పథకం సమయానికి రాని పరిస్థితులలో ట్యాంకర్ల ద్వారా వారికి మంచి నీటి సదుపాయం కలుగచేయవలసిందిగా కోరుతున్నాను. దీనికి ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతున్నాను. నెల్లూరు పట్టణంలో 1967-69 లో ఒక డ్రైనేజి స్కీము శాంక్షన్ ఐనది. దానిని నాలుగు భాగాలుగా విభజించారు. గత పర్యాయం కూడా మనవిచేసాను. ఆ రోజున ఈ స్కీము గురించి ఎంతో ఉత్సాహంగా మాట్లాడారు. ఈ రోజున ఈ స్కీము ఎందువల్లనో, నిధుల కొరత కారణంగానో అలక్ష్యం వల్లనో. కుంటుపడిందని చెప్పవలసి ఉంది. పట్టణాలు శ్రీఘ్రగతిని పెరుగుతుంటే అక్కడ డ్రైనేజి స్కీములు అమలు చేయలేకపోతే. 1969 లో 6 కోట్లు ఖర్చు కాగలదు అనుకున్న పని ఈ రోజున ఆరింతలకు పెరిగే ప్రమాదం ఉంది. ఈ డ్రైనేజి స్కీము అమలు వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను. పట్టణాలలో దోమల బాధ చాలా ఎక్కువగా ఉంది కనుక వెంటనే ఈ స్కీము పూర్తి చేయాలని కోరుతున్నాను: నెల్లూరు పట్టణంలో ట్రాఫిక్ చాలా అధ్వాన్నంగా ఉంది. లారీ స్టాండు వేరే కావాలి. దీనిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను అదుపులో పెట్టాలి, అక్కడ బై-పాస్ రోడ్డు వస్తుందని కలలు కని ఈ నాటికి నిరాశ, నిస్పృహలతో ఎదురు చూస్తున్నాము. దీనివల్ల మొత్తం ట్రాఫిక్ టౌన్ వైపుకు పోయి అనేక యాక్సిడెంట్సు వస్తున్నాయి. దీనిని వెంటనే మార్చే విధంగా చేయాలి. నెలూరు పట్టణంలో ఎ. సి. కూరగాయల మార్కెటు అని పది సంవత్సరాల క్రితం ఆ నాటి ప్రజల అవసరాలకు తగినట్లుగా ఏర్పాటు చేయబడింది. అది గొందెలలో ఉంది. వేరే స్థలంలో పెట్టాలని ప్లాన్ వేస్తున్నారు. శ్రీఘ్రగతిని ఆ కార్యక్రమం చేపట్టి దానిని అధునాతనంగా ఏర్పాటు చేయని పక్షంలో ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. లారీలకు కూడా ఇబ్బందిగా ఉంది. మెంగళరావు నగర్, ప్రగతినగర్. నక్కలకుంట, వెంకటేశ్వరపురం ఏరియాలలో కనీసం నీటివసతి బావులు త్రవ్వినా కలిగేట్లు లేదు కనుక పెన్నారు ప్రక్కన వేరే ఫిల్టరేషన్ పెట్టి కాని లేకపోతే టాంకర్ల ద్వారా నైనా వారికి మంచి నీటి సప్లయి చేయించాలని కోరుతున్నాను.

12-00 noon శ్రీ బి. జ్ఞాన ప్రకాశం (దర్శి) :—ఈ డిమాండ్లను బలపరుస్తున్నాను. పంచాయతీ రాజ్ అంటే పంచపరమేశ్వరి అని. పంచాయతీ రాజ్ జూరిస్‌డిక్షన్ తక్కువగా వుంది. ఈ డిపార్టుమెంటు మీద రెవెన్యూ డిపార్టుమెంటు, ఇతర డిపార్టుమెంట్ల అజమాయిషీ ఎక్కువగా వుంది. దానివల్ల ఈ డిపార్టుమెంటు డెవలప్‌మెంటు తక్కువగా వుంటున్నది. ఈ డిపార్టుమెంటులో పని చేసే ఇంజనీర్లు ఇన్‌ఫీరియారిటీని ఫీల్ అవుతున్నారు. పి.డబ్ల్యు.డి. ఇంజనీరు దగ్గర ఫండ్స్ వుంటాయి. వారిపైన కంట్రోల్ తక్కువగా వుంటుంది. పంచాయితీ రాజ్‌లో వున్న ఇంజనీరుపైన సర్పంచ్, గ్రామాధికార్లు కూడ అజమాయిషీ చేస్తూ వుంటారు. బ్రాడ్ బేస్డుగా తీసుకొనిపోవాలి. పంచాయతీ రాజ్‌ని ఒక యూనిట్ చేసి ఇతర బాధ్యతలను వారికి అప్పగించాలి. లాండ్ అక్విజిషన్ తాహశీల్దారుల్ల కావడంలేదు. దానిని పంచాయతీ రాజ్ వారికి అప్పగించాలి. పంచాయతీ రాజ్‌పైన ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కువయి దాని విలువ తగ్గిపోయింది. దీని లిమిటేషన్స్‌ని పెంచాలి. రెవెన్యూ డిపార్టుమెంటు కంట్రోల్ లేకుండా చేయాలి. బి.డి.ఓ.కి పవర్స్ ఇచ్చి ఒక యూనిట్‌గా డెవలప్ చేయాలని మనవిచేస్తున్నాను. గ్రామాలలో పంచాయతీ ప్రాపర్టీలు ఎంతో వుంటాయి. చెట్లు వుంటాయి. వాటిని పంచాయతీ అనుభవించే అవకాశం లేదు. రెవెన్యూ డిపార్టుమెంటు, ఫారెస్టు డిపార్టుమెంటుకి సంబంధించినవి అంటారు. గ్రామ స్థాయిలో ఎటువంటి లిటిగేషన్ లేకుండా పంచాయతీ రాజ్ వ్యవస్థక్రిందనే వుంటే డెవలప్ అవుతుంది. పంచాయతీ రాజ్ వ్యవస్థకి స్వతంత్ర ప్రతిపత్తిని యిచ్చి మెయింటెయిన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడుమోలు) : — అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నమస్కారములు. గ్రామాలలో ఇంటికి రూ. 400/-లు ఇస్తామంటే అది ఏమాత్రము చాలదు. ఇల్లు గట్టిగా వుండాలంటే కనీసం రూ. 750/- అయినా ఇవ్వాలి. పంచాయతీలలో హరిజనులకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. గుడివాడ తాలూకాలలో కుంటిముక్కల గ్రామంలో పని చేస్తున్న బిల్ కలెక్టరు లింగాల పూర్ణచంద్ర భాస్కరరావుని కౌతారం గ్రామానికి మార్చారు అక్కడ సర్పంచ్ బొబ్బా నాగేశ్వరరావు. ఆయన ఇప్పటికీ పని చేస్తున్నారు. ఆ బిల్ కలెక్టరు ఆఫీసు పని చేసుకొంటూ, వెట్టి చాకిరీ చేసుకొంటూ అనేక ఇబ్బందులు పడుతూవుంటే అతనిని మాదిగ లంజకొడకా అని బూతులు మాట్లాడి సస్పెండ్ చేయడం జరిగింది. గ్రామాలలో హరిజనులకు అన్యాయం జరుగుతున్నది. గ్రామప్రాంతాలలో మరుగు దొడ్లు చాల తక్కువగా వున్నాయి. ఈ సభలో 10 మందికి పైగా స్త్రీ సభ్యురాండ్రు వున్నారు. స్త్రీ జాతికి గౌరవాన్ని కాపాడడానికి అందరూ కృషి చేయాలి. బంగారు శివారు సింహాచలం హరిజనవాడలో మరుగుదొడ్డి సౌకర్యాలు లేవు. రోడ్ ప్రక్కన మల విసర్జన చేస్తూంటే ఎవరో ఏదో అన్నారని బొమ్మసారి బాలయ్య కుమారుని కర్రలతో కొట్టారు. మీ శవాలను చూస్తామంటూ అక్కడ హరిజనులను కొట్టడం జరిగింది. అందువల్ల స్త్రీలకు తగిన

సౌకర్యాలు కలుగచేయాలనీ. లేడీ మినిష్టరుగారు తగిన న్యాయాన్ని సమకూర్చాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సంతోష రెడ్డి (ఆర్మూరు) :—అధ్యక్షా, ఈరోజు చర్చలో వున్న డిమాండ్లను బలపరుస్తూ కార్మిక ఉపాధి పద్దులమీద, సమాజాభివృద్ధిమీద మాట్లాడదలచుకున్నాను ఏ పరిశ్రమలో పనిచేసే కార్మికునికి అయినా శ్రమకు తగిన ఫలితం లభించాలి. మన రాష్ట్రములో కర్నూలు, మహబూబ్ నగర్, చిత్తూరు, గుంటూరు, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాదు, మెదక్ జిల్లాల్లో బీడీ పరిశ్రమలో పని చేసే 5 లక్షల మంది కార్మికులు వున్నారు. ఇది ఒక విచిత్రమయిన పరిశ్రమ. ఇందులో వున్న కార్మికులలో 90 శాతము స్త్రీ కార్మికులు. సెమిస్కిల్డ్ లేబరు. ఈ పరిశ్రమలో ఎవరు పడితే వారు పనిచేయడానికి వీలుండదు. కొంత నేర్పు వున్నవారు పని చేయగలుగుతారు. ఇలాంటి పరిశ్రమలో ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించవలసివుంటే మన ప్రభుత్వము 3 సంవత్సరాల తరువాత సవరించడం జరిగింది. 1000 ఆకులు చుట్టితే రూ. 4. 35 పైసలు యిచ్చేది 8 సంవత్సరముల తరువాత మరొక రూపాయి పెంచారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందువల్ల వారికి పెంచిన కనీస వేతనము వారికి సంతృప్తిని కల్గించకపోగా నిరాశాజనకంగా తయారైనది. మన ప్రక్కన వున్న కేరళ, తమిళనాడు, కర్నాటకలలో వున్న వేతనాలకు మన వేతనాలకు రూ. 3 లు వ్యత్యాసం వుంది. 12 గంటలు పనిచేసే ఈ కార్మికులకు ఈ విధంగా అన్యాయం జరగడం బాధాకరంగా ఉంది. మన ప్రక్క రాష్ట్రాలలో వున్నట్లు మన రాష్ట్రములో కూడ ఇప్పుడున్న రూ. 6 లను రూ. 9 చేయాలని కోరుతున్నాను ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా వాటిని అమలుచేసేది అధికారులు. గతములో ఎన్నిసార్లు కనీస వేతనాలను నిర్ణయించి నప్పటికి యజమానులు దోపిడీ విధానముతో కార్మికులు అనేక విధాలుగా బాధపడుతున్నారు నిజామాబాదు జిల్లా తప్ప మిగతా జిల్లాల్లో ఈ కనీస వేతనాలు అమలులోకి రాలేదు. వీటిని అమలు చేయడానికి 30 సంవత్సరాల క్రితము అప్పాయింట్ అయిన అధికారులే వున్నారు. వారు మాట యాజమాన్యముతో లాలూచీ పడి అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని మనవిచేస్తున్నాను. కొంత స్టాఫ్ ని, వాహనాలను యిచ్చి కనీస వేతనాలను అమలుచేయడానికి పూనుకోవాలి. కేంద్రప్రభుత్వం ఎంతో పవిత్రముగా కార్మికులకు పి. యఫ్ వుండాలని, అది వృద్ధాప్యములో వారికి ఉపయోగపడుతుందని ఏర్పాటు చేస్తే మన రాష్ట్రములో కూడ అమలు చేస్తున్నారు. యాజమాన్యము కోర్టునుండి స్టే తీసుకొని వచ్చినప్పుడు పి. ఎఫ్ డిడక్ట్ చేయకుండా అయినా ఉండాలి. అందరికి డిడక్ట్ అయినా చేయాలి. కాని కొందరికి చేసి కొందరికి చేయకపోవడం వల్ల కార్మికులు అశాంతికి గురవుతున్నారు. మంత్రిగారు ఈ సమస్యను సానుభూతితో ఆలోచించి పరిష్కరిస్తామంటున్నారు. నేను కార్మికనాయకుడిగా పి. యఫ్. వద్దు అనను. దీనిని ఏవిధంగా అమలు చేస్తారు ? ఈ పరిశ్రమకు అనుకూలంగా ఉంటుందా లేదా అవి పరిశీలించడానికి ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసరుతో కమిటీని వేసి, విచారణ జరిపి

శాశ్వత పరిష్కారానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. బీడీ కార్మికులు చాలా మంది టి. బి కి గురి అవుతున్నారు. కాబట్టి నిజామాబాద్‌లో ఒక ఇ. యస్. ఐ హాస్పిటల్‌ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. కార్మిక మంత్రి వెంకటస్వామిగారికి కార్మిక నాయకుడిగా చాలా అనుభవం వుంది. పనికి ఆహార పథకం, సమాజాభివృద్ధి గురించి రెండు సూచనలు చేస్తాను. పంచాయతీరాజ్ శాఖద్వారా బాగారెడ్డిగారు చేస్తున్న కృషి ఎంతో శ్లాఘనీయమైనది. వారివల్ల మా నియోజక వర్గాలలో మేము తలఎత్తుకు తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఈ పథకము ఒక వరప్రసాదముగా లభించింది. వారు తమ పరపతిని ఉపయోగించి కేంద్రమునుంచి బియ్యాన్ని ఇంకా ఎక్కువగా తెప్పే కృషి చేయాలి. పట్టణాభివృద్ధి శాఖకు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డిగారు ఒక కొత్తదనాన్ని తీసుకు వచ్చారు. పరిపాలనలో మౌలికమైన మార్పులు తీసుకువచ్చారు. అలీసాగర్‌నుంచి టాప్ చేసి నిజామాబాద్ పట్టణానికి మంచినీరు సప్లయి స్కీము చాలా కాలముగా పెండింగ్‌లో వున్నది. ఈ మంచినీటి పథకాన్ని వెంటనే మంజూరు చేసి ఎక్కువ నిధులు కేటాయిసారని ఆశిస్తున్నాను.

شری شیوراؤ شیٹ کر ( نارائن کھیڑ ) :— جناب اسپیکر صاحب - اس حکومت کی کارکردگی کی بہترین مثال پنچایت راج کے محکمہ کی کارکردگی ہے- جس طرح حکومت کی ادنی کارکردگی کی مثال کوآپریٹیو ڈپارٹمنٹ ہے اسی طرح اس حکومت کی بہترین کارکردگی کی مثال بنچایت راج کے محکمہ کا فنکشن ہے- اور یہ سب چیف منسٹر صاحب اور شری باگاریڈی کی کوششوں کا نتیجہ ہے- پنچایت راج ڈپارٹمنٹ کے دروازے جو وینگل راؤ صاحب کے زمانے میں بند ہوگئے تھے اب وہ کھل گئے ہیں- آج پنچایت سمیتیوں اور ضلع پریشدوں میں جو ایم ایل ایز اور ایم پیز آئے ہیں وہ سمجھتے ہیں کہ ہمارے علاقے کے کام پورے ہو جائینگے - اور یہ کہ ہمارے علاقہ کا ڈیولپمنٹ اس آرگنائزیشن کے توسط سے ہوگا ہم دیکھتے ہیں اس حکومت نے گزشتہ دو سال سے پنچایت سمیتیوں اور ضلع پریشدوں کے کام کو نہایت اچھی طرح چلا رہی ہے - ورنہ پہلے ان پنچایت سمیتیوں اور ضلع پریشدوں میں رقابت ہوا کرتی تھی- بد نظمی کا جو دور دورہ تھا وہ اب ختم ہوگیا - اور اب وہاں ٹیم اسپرٹ میں کام ہو رہا ہے - ہر شخص چاہتا ہے کہ اس کے ضلع کی ترقی ہو - سمیتی کے ایریا کی ترقی ہو اور سب مل کر متحدہ طور پر کام کریں - چنانچہ خود اپوزیشن کے ممبروں نے اور ہمارے دوستوں نے اس کی داد دی ہے کہ پنچایت راج ڈپارٹمنٹ کو ری اکٹیویٹ کرنے کے لئے حکومت نے جو کام کیا ہے وہ قابل مبارک باد ہے یہ خود اس امر کی سند ہے کہ پنچایت راج کے تھرو کس طرح کام انجام پا رہا

اس حکومت نے فوڈ فار ورک کا جو پروگرام لیا ہے وہ بھی اچھی طرح چل رہا ہے۔ ہمارے سکھ منتری اور شری باگا ریڈی صاحب نے رورل ری کنسٹرکشن کے لئے جو خاکہ بنایا ہے اس کو فوڈ فار ورک کے ذریعہ مکمل کرنے کی کوشش کی جا رہی ہے۔ گاوں میں نئی زندگی نظر آ رہی ہے۔ جو گاؤں گذشتہ ۲۰ ۲۰ سال سے پچھڑے ہوئے تھے اب وہاں ہر قسم کی اکٹیویٹی نظر آرہی ہے۔ روڈس بن رہے ہیں مکانات بن رہے ہیں۔ انٹرنل روڈس بن رہے ہیں۔ ڈرینیج بن رہے ہیں۔ غرض ہر قسم کی اکٹیویٹی ہو رہی ہے اور گانوں کو ایک قسم کا فیس لفٹ دیا جارہا ہے۔ ہماری پنچایت سمیتیاں جس طرح کام کر رہی ہیں اسکی مثال پورے دیش میں نہیں مل سکتی۔ ہم یہاں ہاوز میں کئی باتیں بولتے ہیں لیکن اس کا کوئی نتیجہ نہیں نکلتا۔ بر خلاف اسکے با گا ریڈی صاحب اور چیف منسٹر صاحب نے فوڈ فار ورک کا جو پروگرام اپنے ہانھ میں لیا اسکی وجہ سے گاوں میں نئی جان پیدا ہوگئی ہے۔ آج ہم دیکھتے ہیں کہ فوڈ فار ورک کا پروگرام ہمارے اسٹیٹ میں جتنا اچھی طرح ہوا کہیں نہیں ہوا۔ یہاں فوڈ فار ورک کے سلسلہ میں لوگوں نے اچھا رسانس دیا۔ میرے دوست شری وٹل ریڈی نے بھی اس کی تعریف کی ہے۔ وہ ناناڈوں میں جاتے ہیں۔ ہریجنوں کی بستیوں میں میں جاتے ہیں اور انکے مسائل کو حل کرنے کی کوشش کرتے میں ہمیشہ ہمیشہ پیش پیش رہتے ہیں۔ اس لحاظ میں عرض کرونگا کہ فوڈ فار ورک کے تحت کیلئے بھی انٹنسیو ورک کو زیادہ اہمیت دی گئی ہے۔ اسکے علاوہ اسسٹس بھی بنانے کے لئے ہماری حکومت آگے رہی ہے۔ میں اپوزیشن کے دوستوں سے یہ معذرت عرض کرونگا کہ آپ نے ہمیشہ یہی کہا کہ اس کے فنڈس کو مس یوٹیلائز کیا گیا ہے۔ یہ بات غلط ہے۔ سراسر غلط ہے۔ جسطرح فوڈ فار ورک کے فنڈس کو ہمارے اسٹیٹ مین استعمال کیا گیا اسکی مثال ہندوستان میں نہیں ملتی۔ میں راجستان گیا۔ یو۔ پی گیا۔ مدھیہ پردیش گیا۔ میں نے وہاں کے بھی کام دیکھے ہیں لیکن اس معاملہ میں ہمارا اسٹیٹ درجہ اول پر ہے۔ سنٹرل گورنمنٹ کے نمائندے بھی یہاں آئے تھے انہوں نے اس کام کو دیکھا اور تعریف کی۔

اس کے علاوہ پنچایت راج کے محکمہ کے لئے ایک مسئلہ رورل واٹر سپلائی کا ہے۔ آزادی کے تیس سال بعد بھی ہم محسوس کررہے ہیں کہ گاوں میں رہنے بسنے والوں لوگوں کے لئے پینے کا پانی نہیں مل رہا ہے۔ حکومت نے اس کے لئے (۷۰) کروڑ روپیہ کا پلان بنایا ہے۔ اور اس پر غور کر رہی ہے۔ دیکھتے ہیں کہ ولیجس میں اوپن ولس۔ بورولس بن رہے ہیں اور رورل واٹر سپلائی اسکیم کوامپلمنٹ کیا جارہا ہے۔ پروٹیکٹیڈ واٹر سپلائی اسکیم کے لئے دن رات محنت کیجارہی ہے۔ چنانچہ پنچایت راج ڈپارٹمنٹ کے لئے چیف انجینیر کو ڈپارٹمنٹ سے علحدہ کرکے

اس کام کے لئے متعین کیا ہے - اس کے علاوہ سنٹرل پروٹیکٹیڈ واٹر سپلائی کا ایک بڑا پروگرام بھی حکومت نے اپنے ھاتھ میں لیا ہے - فیمین کا مقابلہ کرنے کے لئے پنچایت سمیتیوں اور ضلع پریشدوں کے توسط سے کام کیا جارہا ہے - ہم دیکھ رہے ھیں کہ فیمین کا مقابلہ کرنے کے لئے پنچیات سمتی اور ضلع پریشد سامنے سامنے ھیں - اس کے علاوہ میں ایک بات اور بہ عرض کرونگا کہ ویکر سکشنس کی زیادہ بہتر طور پر خدمت کے لئے یہ ضروری ہے کہ رورل ڈولپمنٹ کا ڈپارٹمنٹ پنچایت راج کے محکمے سے مربوط کیا جائے - ہمارے شیشا اوتا رام صاحب جو منسٹر ھیں وہ اس محکمہ کو پنچایت راج کے ساتھ ٹیاگ کردیں تو ویکر سکشن کی زیادہ اچھی طرح خدمت کی جاسکتی ہے - اور ایس ایف ڈی سی - ڈی - پی - اے - بی- اور آئی آر ڈی کے جو کاریہ کرتا ھیں وہ بہتر طریقہ پر کام دے سکتے ھیں - بی ڈی اوز کو لینڈ اکویزیشن کے پاورس دئے جائیں اور پرائمری ھیلتھ سنٹرس کے ڈاکٹرس کو پنچایت سمیتی کے اڈمنسٹریشن میں لانا چاھئے - میں خاص طور پر ریکویسٹ کرونگا کہ وہ ان دونوں ڈپارٹمنٹس کو مربوط کریں - میونسپل اڈمنسٹریشن کے منسٹر صاحبہ سے میں خاص طور پر درخواست کرونگا کہ شہر حیدرآباد ہمارے آندھرا پردیش کا کیپٹل ہے - یہاں دن رات انڈسٹریز آرھی ھیں - اس نقطہ نظر سے حیدرآباد کو کلیدی اھمیت حاصل ھوتی ہے - اس کو ھمیں بھولنا نہیں چاھئے - حیدرآباد میں آئندہ کئی انڈسٹریز آئینگی اس لحاظ اس پر غور کرتے ھوئے مونسپل اڈمنسٹریشن کو ایک پلان بنانا چاھئے - مانجرا سے جو پانی حیدرآباد کے لئے فرسٹ فیز اور سکنڈ فیز میں لایا جائیگا وہ صرف ۲۰ سال کے لئے کافی ھوگا - حیدرآباد کی بڑھتی ھوئی آبادی کے لحاظ سے اور آنے والی انڈسٹریز کے لحاظ سے یہ پانی نا کافی ہے - اس لئے میں درخواست کرونگا کہ گوداوری اور کرسنا سے حیدرآباد کو پانی لایا جائے تو ٹھیک ھوگا - اس اسکیم کو آپ عمل میں لائے - سابقہ حکومت کے فیصلے اس معاملہ میں غلط تھے - وہ آربیٹرری فیصلے ھیں - اس لئے حیدرآباد کو گوداوری اور کرشنا سے پانی لانے کے لئے آج سے ھی پلان بنایا جائے - اور اس کے لئے ایک کمیٹی بنائی جائے جو یہ دیکھے کہ حیدرآباد میں پینے کے پانی کے مسلہ کو کس طرح حل کیا جاسکتا ہے -

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు (విశాఖపట్నం—1):— అధ్యక్షా, మనది ఫెడరల్ వ్యవస్థ. దేశ సమగ్రతకు భంగం కలుగుతుందని తెలిసినా రాష్ట్రాలు యింకా యితోధిక అధికారాలు యివ్వాలని పోరాటం చేస్తున్నా అది జరగడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి తమవద్ద వుండే అధికారాన్ని మాత్రము పంచాయతీలకు గాని మున్సిపాలిటీలకు గాని పంచడానికి ఏమాత్రం అంగీకరించడం లేదు. మన దేశములో నిజమైన ప్రజాస్వామ్యం వర్థిల్లాలంటే నిజమైనటువంటి అధికారం అట్టడుగున వుండే పంచాయతీలకు మునిసిపాలిటీలకు

చెందాలి. అవే ప్రజలకు దగ్గరగా వుంటాయి. ప్రజలు ఎవరి కార్యాలు వారు చేసుకోడానికి అవకాశాలు వుంటాయి. అయినప్పటికీ యితోధిక అధికారాలు యివ్వకపోగా వాటికి ఎలక్షన్సు కూడా జరుపకుండా వున్నారు. మినిస్టరుగారు వినడం లేదు. ఎవరికి చెప్పాలి. వింటేనే చేయరు, యిక వినకపోతే ఏమి చేస్తారు మన మంత్రులు.

శ్రీమతి బి. సరోజినీపుల్లారెడ్డి:— ఏమిటీ అన్యాయం? రోశయ్యగారి ఛాంబరులో మాట్లాడి డిసిషను తీసుకున్న తరువాత కూడ వారు అలా మాట్లాడితే ఏమిటీ అన్యాయం? 1

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు:— గత 15 ఏండ్ల నుండి హైదరాబాదు కార్పొరేషనుకు ఎలక్షన్సు లేవు, 7 ఏండ్ల నుండి 80 మునిసిపాలిటీలకు ఎలక్షన్సు లేవు, 5 ఏండ్ల నుండి ఏ పంచాయతీకి లేదే. మరి ప్రజాస్వామ్యవాదులమని ఏ విధంగా చెప్పుకుంటాము? ఇతోధిక అధికారాలు యిచ్చినదాని వల్ల ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడమే గాకుండా ప్రాంతీయ తత్వాన్ని కూడ నిర్మూలించడానికి వీలు వుంటుంది. జిల్లా పరిషత్తులకు గాని పట్టణాలకు గాని నిజమైన అధికారాలు వున్నప్పుడే ఎవరు కూడ హైదరాబాదు ప్రక్కకు ఢిల్లీ ప్రక్కకు చూడరు. అంతేకాదు దేశ రక్షణ ఎక్కువగా బలపడి దేశ సమగ్రతకు భంగం కలగకుండా వుండి దానివల్ల లాభం చేకూరుతుంది. దేశానికి భద్రత చేకూరుతుంది అయినప్పటికికూడ యింతవరకు యీ ఎలక్షన్సు జరుపక పోవడానికి కారణం ఏమంటే ఎంత వీలైతే అంత అధికారం మన చేతుల్లో వుంచుకుందామన్న తాపత్రయమే. ప్రతిసారి ఎదో ఒక ఎక్స్‌క్యూజ్ తెస్తున్నారు బ్రహ్మానందరెడ్డిగారు వెంగళరావు గారు కలసి ప్రజాస్వామ్యాన్ని చంపారు. దానికి మనం ఎందుకు తోడ్పడాలి. అని మనవి చేస్తున్నాను. అందుకని యిప్పటికైనా యీ పంచాయితీల యాక్టు నుండి గాని మునిసిపాలిటీల యాక్టు నుండి గాని సూపర్ సెషన్ అన్న క్లాజును తీసివేసి ఎక్కడైనా అవకతవకలు జరిగితే ఎలక్షన్సు పెట్టించండి— ఎవరో కేర్ టేకర్ గా ఒకటి రెండు నెలలు వుంటారు. దానికి ఇబ్బంది ఏమి వచ్చింది? కేంద్ర ప్రభుత్వం లిస్టు ఎట్లా వుందో స్టేటు లిస్టు ఎట్లా వుందో అట్లాగే యీ లోకల్ బాడీస్ లిస్టు కూడా యింక్లూడ్ చేయవలసి వుంది. ఎలక్షను కమీషను పర్వ్యూలోకి తీసుకోనిపోవడం వల్ల ప్రజాస్వామ్యానికి భద్రత వుంటుంది. వాటికి ఎటానమీ వుంటుంది. ఏదో కేసు పెట్టారు నిన్న డిన్నరులో ఏదో జడ్జిగారు కనబడితే అడిగాను. ఏమండీ మీరు అన్నింటికి అడ్డు వస్తున్నారు అంటే ఎక్స్‌పిడైట్ చేయమని మీ ప్రభుత్వం పిటిషను పెట్టలేదు, పెడితే ఎందుకు చేయము, వెంటనే చేస్తామన్నారు.

శ్రీ యం. బాగారెడ్డి:— పిటిషను పెట్టాము.

శ్రీ ఎస్. అళ్వార్ దాసు:— అట్లా చేస్తే వారం పది రోజుల్లో అయిపోతుంది గదా. నేను ఎందుకు బాధపడుతున్నానంటే పది రోజుల క్రిందట ఒక సోదరుడు చెప్పాడు. ఢిల్లీ నుండి ఫోను వచ్చింది. మీకు ఎలక్షన్సు వుండవని,

యివాళ ఎలక్షన్సు వుండవని అంటే దానికి దీనికి అవినాభావ సంబంధంవుటుంది. కదా.

శ్రీ యం. బాగారెడ్డి:— అటువంటిది ఏమీ లేదు.

శ్రీ కె. రోశయ్య:— అట్లా కాదు ఆళ్వారుదాసు గారు ఎక్కడో ఒకటో అదో ఏదో పని కట్టుకుని యిలాంటి అర్థం లేనటువంటి ప్రచారం చేస్తే మీరు కూడ చెవికి దానివ్వడం అన్యాయం.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాసు:— గత 7 ఏండ్ల నుండి ఎలక్షన్సు లేనప్పుడు అది నమ్మాలా లేదా? 15 ఏండ్ల నుండి యిక్కడ ఎలక్షన్సు లేనప్పుడు నమ్మాలా లేదా?

శ్రీ కె. రోశయ్య:— 15 ఏండ్ల నుండి ఏ టెలిఫోన్సు వచ్చాయను కుంటున్నారు. 15 ఏండ్ల నుండి ఎట్లా ఆగిపోయాయి?

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు:— తమరిని అదే అడుగుతున్నాను. మంత్రులకు చాలా అవకాశాలు వుంటాయి జవాబు చెప్పడానికి. మాటిమాటికి అడ్డు తగిలితే ఎట్లా? మనవి చేయనీయండి మీ యిష్టం వచ్చినట్లు చేసుకోండి, అధికారం తమది. మా బాధను వ్యక్తం చేయనివ్వండి. అందుచేత నేను మనవి చేసేది యిది మనకు మంచిది కాదు, ఎవరికి మంచిది కాదు, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు వెంటనే ఎలక్షన్సు జరిపించండి. ఎవరు గెలిస్తే వారు అధికారములోకి వస్తారు. మనమే వుండాలని ఏముంది? ఒక మునిసిపల్ కౌన్సిలర్ అయితే ఒక సమితి ప్రెసిడెంటు అయితే ఒక మునిసిపల్ చైర్మన్ అయితే వాడు తినివేస్తాడా? ఆ వ్యక్తే లెజిస్లేటరు అయితే, మినిష్టరు ఐతే ఎం.పి అయితే అక్కడ మినిష్టరు అయితే పెద్దమనిషి అవుతున్నాడు. అంతా మనమే. అందుచేత యిప్పటికైనా We should take it very seriously.

ఇక పోతే మునిసిపలు వ్యవహారాలకు సంబంధించి మా పట్టణం గురించి చెప్పాలి. మద్రాసు పోతే మధురై, కోయంబత్తూరులో ప్రతి వూరులో అండర్ గ్రౌండు డ్రైనేజ్ వుంది పరి దినదినం అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం మాత్రం దానికి నోచుకోలేదు. ఎన్నోసార్లు దెబ్బలాడాము. 14.1/2 కోట్ల అండర్ గ్రౌండు డ్రైనేజ్ స్కీము ఛీఫ్ యింజనీరు క్లియరు చేసిన తరువాత ప్రభుత్వం వద్ద పెట్టుకోవలసిన అవసరం ఏముంది? ఫైనాన్సెస్ విషయం అంటారా, మాకు సొంత కట్టేది కొంచం ఆలస్యం చేయండి. తక్కిన ఫైనాన్సియల్ యిన్స్టిట్యూట్సు నుండి మేము డబ్బు తెచ్చుకుంటాము. ఆఫీసర్లకు యింటరెస్టు లేదు, బాధ లేదు. అది లేకపోతే పారిశుద్ధ్యం వుండదు. అది ఎవరూ రియలైజ్ చేయడం లేదు. ఎన్నో యిండస్ట్రీస్ వస్తున్నాయి. ఇప్పటికైనా చేయండి. నెగ్లెక్టు చేస్తే ప్రమాదకరం. మా మునిసిపాలిటీకి వున్నవి వెర్రీ రిజిడ్ ఫైనాన్సెస్. ఎక్కువగా వచ్చేవి యిండస్ట్రీస్ నుండి వాటరు టాక్సు ద్వారా. అందుచేత వెంటనే విశాఖపట్నం యొక్క పరిధిని చుట్టు ప్రక్కల 15 మైళ్ళు

చేర్చకపోతే— రేపు స్టీలు ప్లాంటు వచ్చిన తరువాత వారి డబ్బు వారు తీసుకుంటారు — ప్రజల వత్తిడి ల ... శౌను మీద వుంటుంది దానికి ఆదాయం వుండదు. ఇప్పుడు నోటిఫై చేసిన 15 విలేజిలను వెంటనే చేర్చాలి. అది కూడ కోర్టులో వుంది అంటున్నారు. సెక్రటరీ గారికి మనవి చేశాను. యిదిగో చేస్తాను అదిగో చేస్తాను అంటున్నారు, అది ఎండమావులు అయిపోతుందేమో, వెంటనే చేయమని మనవి చేస్తున్నాను.

ఇక వాటరు డిస్ట్రిబ్యూషను సిస్టం. అది తాడిపూడి అవచ్చు, గోదావరి కాలాలు అవవచ్చు. అది ఏదైనా మునిసిపాలిటి ద్వారా జరిగితే కొంత ఆదాయం వస్తుంది. ఈ రెండు విషయాలు చూడండి. పోతే మా విశాఖపట్నానికి ప్రపంచములో ఏ పట్నానికి లేనటువంటి సౌలభ్యం వుంది. అందమైన కొండలు, లోయలు వున్నవి అవి ఏ పట్టణము మధ్యలో వుండడం జరుగదు. ఆర్టిఫిషియల్ గా అమెరికాలో కడుతారట. రోజు రోజుకు వాటిని డిస్ట్రాయ్ చేస్తూ వుంటే which is much more heinousthan homecide ప్రభుత్వం పట్టించు కోవడములేదు. డిపార్టుమెంటు మైన్స్ లైసన్సెస్ యిచ్చి వేస్తున్నది. అందుచేత వాటిని గార్డు చేయడానికి మంత్రివర్యులు జాగ్రత్త తీసుకోవాలి. కాని ఆ విషయం ఏ మంత్రిగారు పట్టించుకోలేదు. ఇప్పటికైనా అది చేయకపోతే We will be doing a lot of har:n for the posterity and I hope they will take immediate action. అక్కడ స్టేడియం మొదలుపెట్టి, సంవత్సరం అయినా భూమి నుంచి పైకి రాలేదు ఎందుకు ఇంత జాప్యం అవుతున్నదో నాకు అర్థం కావడం లేదు ఈ విధంగా అయితే దేశం ఎన్నాళ్ళకు పునర్నిర్మిస్తామో మనకు తెలియదు. ఇక ఆడిటోరియం, కార్పొరేషన్ బిల్డింగు నిమిత్తం నాలుగు సార్లు ఫైలు చీఫ్ ఇంజనీరుగారి దగ్గరకు వెళ్ళి మళ్ళీ మాకు వచ్చింది కాని జరగడం లేదు. మకుమంచి ఆర్కిటెక్ట్సు ఉన్నారు. వారి సహాయం తీసుకొని మనం చేసుకోవచ్చు కదా ? అటువంటిది జరగడం లేదు. ఇక తే అవుట్సు సంగతి చెప్పాలి. పబ్లిక్ పర్పసెస్ కోసం ఉన్నవి కూడా ఎవరు అమ్ముకొంటున్నారో తెలియదు. ఒక్కటి కూడా మునిసిపాలిటీకి అప్పగించలేదు. They were the lungs of the city. ఆ విధంగా లేపోతే పెద్ద నష్టం అయిపోతుంది. ప్రతి గ్రోయింగు టౌనుకు మరం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీసు ప్రొవైడ్ చేయకపోతే They will suffocate into dath. అందుచేత వెంటనే కొత్తగూడెం ఖమ్మం ఏరియాకు ఒక అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ కాకినాడ ప్రాంతానికి ఒకటి, అనంతపూరు ప్రాంతానికి ఒకటి, తిరుపతి ప్రాంతానికి ఒకటి పెట్టాలి. వారికి అర్బన్ డెవప్‌మెంటు అథారిటీ పెట్టడమే కాకుండా రివాల్వింగు ఫండు కూడా ఇవ్వాలి. లేకపోతే వారు చేసేది ఏమీ ఉండదు. అందుచేత అది ప్రొవైడ్ చేయాలి. Government lands within the purview should be vested in the Urban Dvelopment Authority. లేకపోతే వారు ఎంత లాండు కాని డెవలప్ చేస్తారు. వీటిని గురించి మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

12-30 p.m.

ఇక మురికివాడల విషయం ఉంది. విశాఖ పట్టణంలో 100 వరకు మురికి వాడలు ఉన్నాయి. హైదరాబాదులో 400 వరకు మురికివాడలు ఉన్నాయి. వాటి గురించి ఎవరూ శ్రద్ధ తీసుకోనడం లేదు. నేను ఎంతో బలవంతం చేస్తే 310 నోటిఫికేషను అయింది కాని 320 నోటిఫికేషను కాలేదు. మునిసిఫల్ ఆఫీసులో స్టాఫ్ లేదు. ఒకవేళ 320 క్రింద తీసుకున్నా ఇళ్ళు కట్టడానికి ఏమీ ఆస్కారం లేదు. కాబట్టి స్లం ఇంప్రూవ్ మెంటు బోర్డును వెంటనే వేయాలి. ఈనాడు హౌసింగు అండ్ అర్బన్ డెవలప్ మెంటు కార్పొరేషను ఒకటి ఉంది. వారు, గవర్నమెంటువారు కలసి వీకర్ సెక్షన్సుకు హౌసింగు స్కీమ్సును ఎక్కువగా చేపట్టాలని మనవిచేస్తూ ఇంకా మాట్లాడవలసినవి చాలా విషయాలు ఉన్నప్పటికి తమరు టైము లేదనడంవల్ల సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషిరాబాద్) :— అధ్యక్షా, రోజురోజుకు ఇక్కడ ప్రతిపక్షానికి స్థానం దొరికే పరిస్థితి లేకుండా ఉన్నది. కాని కాంగ్రెస్—ఐ నుంచి ప్రతిపక్షం బయలుదేరినట్లు ఉంది. అది మాకు సంతోషంగా ఉంది. మీరు ఎక్కువ టైము లేదని అంటున్నారు కనుక నేను కేవలం లేబరు సమస్యలమీదే మాట్లాడదలచుకున్నాను. చాలా సంవత్సరాలనుంచి మే డే రోజున సెలవు కావాలని కార్మికులు పోరాటం చేస్తున్నారు. గత సంవత్సరం శ్రీ వెంకటస్వామి గారు లేబరు మినిస్టరు అయిన తరువాత మే డే పెయిడ్ హాలిడేగా డిక్లేర్ చేసారు. ఈ సందర్భంలో లేబరు మినిస్టరుగారిని నేను అభినందిస్తున్నాను. ఆ ఒక్క సంవత్సరం కాకుండా పర్మినెంటుగా చేయాలని మనవి చేస్తున్నాను. ఈ వేళ కొన్ని కంపెనీలలో అగ్రిమెంట్సు అయ్యారు. 12 డేస్ హాలిడేస్ అంటే మే డే కూడా ఆ 12 డేస్ లోనే తీసుకోవాలి కాని 13 డేస్ ఇవ్వము అని అంటున్నారు. కాబట్టి మంత్రిగారు దీనిని గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ట్రిబ్యునల్సులో అవార్డు ఇచ్చిన తరువాత దానిని లేబరు డిపార్టుమెంటు, గవర్నమెంటు యాజమాన్యంపైన ఒత్తిడిచేసి అమలు చేసేటట్లు చేయడంలేదు. హెచ్.ఎమ్.టిలో ఒక ఎక్స్ జనరల్ సెక్రటరి ట్రిబ్యునల్ కు పోయాడు. ఆయనకు ట్రిబ్యునల్ ఫేవర్ గా అవార్డు ఇచ్చింది ఇచ్చినా మేనేజిమెంటు హైకోర్టుకు పోయింది. మరల హైకోర్టులో గెలిస్తే సుప్రీం కోర్టుకు పోతుంది. ఒక కార్మికుడు అందులోను సస్పెండు అయిన, డిస్మిస్ అయిన కార్మికుడు కోర్టులచుట్టూ ఏ విధంగా తిరుగ గలడో ఆలోచించండి. అతను డబ్బు ఉన్న మేనేజిమెంటుతో పోటీ పడడం కష్టం. ఈ విషయాలన్నీ లేబరు మినిస్టరుగారికి తెలుసు. కనుక ట్రిబ్యునల్ అవార్డ్సు వచ్చినచోట ఎక్కడైనా వాటిని ఇంప్లిమెంటు చేయడానికి మేనేజిమెంటు మీద ఒత్తిడి చేయాలని మనవిచేస్తున్నాను. ఈ నాడు ఎప్రెంటిస్ గా పనిచేస్తున్న వారికి నెలకు 120 రూపాయలు ఇస్తున్నారు. పర్మనెంటు వర్కరు ఎంత పనిచేస్తాడో అతను కూడా అంతే పని చేస్తాడు. అయినా వారికి డ్రెస్ లు లేవు, షూలు లేవు. వారికి సరైన సౌకర్యాలు లేవు. వారికి జీతాలు పెంచాలని యూనియన్ వారు డిమాండ్సులో చెప్పడం జరిగింది. కాని దానిని గురించి ఇంతవరకు ఏమీ జరుగ లేదు. మేనేజిమెంటువారు వీరికి

నెలకు 300 రూపాయలు ఇచ్చి 600 రూపాయల పని తీసుకొంటున్నారు. ఎప్రెంటిస్ యాక్టు ప్రకారం మేనేజిమెంటు వారు చేయడం లేదు. నేను ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. గంగప్ప కేబుల్సు అనే ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలో 60 మంది లేడీస్‌ను ఎప్రెంటీసు క్రింద పెట్టుకున్నారు. వారు 8 సంవత్సరాలనుంచి పని చేస్తున్నారు. కాని వారిని ఇంతవరకు పర్మనెంటు చేయలేదు. వారికి జీతాలను పెంచలేదు. మీరు పోరాటం చేస్తే ఉద్యోగం నుంచి తీసివేస్తామని బెదిరిస్తున్నారు. ఇ. ఎస్. ఐ. హాస్పిటలు చాలా అధ్వాన్నం అయిపోయింది. అక్కడ కార్మికులు అడ్మిట్ అయితే సరైన ట్రీట్‌మెంటు లేదు. అక్కడ మందులు లేవు. ఒకవేళ ఎవరైనా కార్మికుడు గట్టిగా అడిగితే డిస్‌ఛార్జి చేసి ఇంటికి పంపిస్తున్నారు. కాబట్టి ఇ. ఎస్. ఐ. డైరక్టరుకు ఖచ్చితమైన ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి ఆ హాస్పిటలును మెరుగుపరచాలని మనవిచేస్తున్నాను. హైదరాబాద్ సిటీలో మొన్న జరిగిన గొడవల సందర్భంగా కర్ఫ్యూ పెట్టారు. కర్ఫ్యూ పీరియడులో కార్మికులు ఫ్యాక్టరీలకు పోవడం సాధ్యం కాదు. కాని ఎచ్. ఎమ్. టి. మొదలైన ఫ్యాక్టరీలలో ఆ పిరియడుకు జీతాలు ఇచ్చారు. కాని కొన్ని ప్రయివేటు ఫ్యాక్టరీలలో కాని గవర్నమెంటు ఇండస్ట్రీస్‌లో కాని ఇంతవరకు ఇవ్వలేదు. ప్రభుత్వం ఆ విషయంలో ఒక జి.ఓ. ఇచ్చి వారికి జీతాలు ఇప్పించాలని మనవిచేస్తున్నాను. ఇదివరకు ట్రేడ్ యూనియన్సుకు సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎలక్షన్సు జరిపిస్తామని లేబరు మినిష్టరుగారు అన్నారు. కాని ఆ విధంగా ఎలక్షన్సు జరిపించడానికి తగిన స్టాఫ్ లేదని లేబరు డిపార్టుమెంటువారు అంటున్నారు. కాబట్టి కంపల్సరీగా ప్రతి ఇండస్ట్రీలోను సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎలక్షన్సు జరిపిస్తే తగాదాలు పరిష్కారం అవుతాయి. దానికోసం సెపరేటుగా ఒక సెల్‌ను ఏర్పాటు చేయాలని మనవి చేస్తూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విరమిస్తున్నాను,

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, తమరు ఇచ్చే టైము తక్కువగా ఉంది కనుక నేను ముఖ్యంగా పంచాయతీ రాజ్‌కు సంబంధించిన విషయాలనే చెబుతాను. ప్రతి మనిషి నివశించడానికి గాలి, నీరు, తిండి అవసరం అయితే ఇప్పుడు మాకు గాలి చాలా హాయిగా ఉంది. మేము ఆ గాలిలో సుఖంగా మా నియోజక వర్గంలో బ్రతుకుతున్నాము. ఇక నీరు సంగతి చెబుతాను. ఇటు కృష్ణా నదికి అటు గోదావరి నదికి మధ్యన మేము ఉన్నాము. అయితే కొంతమంది మిత్రులు ఇక్కడ ఒక విషయం చెప్పారు. వారికి 20 సంవత్సరాల వరకు నీరు ఉండదట, కాని మైన ఎప్పుడో నీరు ఉండదట. కాబట్టి కృష్ణా నదినుంచో లేక గోదావరి నదినుంచో నీరు తీసుకొని రావాలని అంటున్నారు. ఇది మేము వింటూ నవ్వాలో లేక ఏడవాలో అర్థం కావడం లేదు, రెండు నదుల మధ్య ఉన్నటువంటి మాకు ఈ వేళటికి మంచినీళ్ళు లేవని మనవిచేస్తున్నాను. ఈవేళ బ్రతకడానికి మాకు నీరు లేదు. మాకు కొల్లేరు అని ఒకటి ఉంది. ఆ కొల్లేటిలో పెద్దింట్లమ్మ దేవి గుడి ఉంది. ఆ గుడికి ఎంతోమంది మహా నాయకులు వెళ్ళి దన్నం పెట్టుకుంటారు. అక్కడకు వెళ్ళి ఏమని దన్నం

పెట్టుకుంటారో తెలియదు కాని పదవి శాశ్వతంగా ఉండాలని దన్నం పెట్టుకుంటారని నేను అనుకుంటున్నాను. కొల్లేరు ప్రాంతంలో కొల్లేటి కోట అని ఒకటి ఉంది. ఆ చుట్టు పక్కల 5 వేల మంది జనాభా ఉన్నారు. చుట్టూ నీరు ఉంది. అది డ్రెయిన్ వాటర్. వారికి మంచినీరు ఎక్కడినుంచి వస్తుందని అడిగిన వారు ఇంతవరకు లేరు. ఎవరైనా వి. ఐ. పీస్ అక్కడికి వస్తే అక్కడున్నటువంటి ఆఫీసర్సు విజయవాడనుంచో లేక గుడివాడనుంచో ప్రొటెక్టెడ్ వాటర్ తీసుకుని వస్తున్నారు. ఆ నీరు త్రాగుతూ ఇక్కడి నీరు ఇలాగుందని అడిగిన వారెవరూ లేరు. నేను పంచాయతీ రాజ్ మినిష్టరు గారిని అడిగాను. అక్కడ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము పెట్టడం చాలా అనవసరమని అన్నారు. అక్కడున్నవారు బ్యాక్ వర్డు ఫ్యూపుల్ కనుక అవసరమైతే పూర్తి గ్రాంటు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వారికి నాధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇప్పుడు మాకు ఫుడ్ ఫర్ వర్కు చాలా అవసరం. మాది లో లెవెల్ డెల్టా ఏరియా. మాకు 10 సంవత్సరాలనుంచి హౌస్ సైట్సు స్థలాలు ఇస్తున్నప్పటికి మేము లెవెల్ చేసుకోలేక ఇబ్బంది పడి అలాగే ఉంచివేసాము. ఈ ఫుడ్ ఫర్ వర్కు స్కీములో వాటిని లెవెల్ చేసుకునే అదృష్టం వచ్చింది. ఇంకా వాటిని పూర్తి చేసుకోలేదు. పూర్తి కాకుండా ఉన్న పనులు చాలా ఉన్నాయి. పూర్తి అయిన పనులకు కూడా బియ్యం లేక ఇబ్బంది పడుతున్నారు అది శాంక్షను చేయాలని మనవిచేస్తున్నాను. ప్రత్యేకముగా ఇరిగేషను డిపార్టుమెంటుకు, ఆర్. అండ్ బి. డిపార్టుమెంటుకు ఫుడ్ ఫర్ వర్కు క్రింద వాటిని కేటాయించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

12-40 p.m. శ్రీ బి. రామారావు:—అధ్యక్షా, ఈ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తూ ఉన్నాను. ముఖ్యంగా పంచాయతీ వ్యవస్థ చూసినట్లయితే చాల కాలంగా వాటి ఎన్నికలు ఆగిపోయిన సంగతి తమరికి తెలుసు. అయితే ఈ శాసనసభలో డేటులతోసహా ప్రకటించి మరి ఈ వేళ ఎన్నికలు వాయిదా వేశాము అనేది బయటపత్రికలలోచూశాము, మరల ఈ రోజు పత్రికలలో త్వరలోనే ఎన్నికలు జరగబోతున్నాయి అని చూశాము. ఎట్లాగైనా తారీకులతో సహా ఈ శాసనసభలో ప్రకటించిన తరువాత ఆ వాగ్దానాలను ప్రభుత్వం నిలబెట్టుకోవడము లేదు. ఇక ఈ సమితులు ఏ ప్రాతిపదిక మీద చేస్తున్నారో అర్థంకావడం లేదు. ప్రజా సౌలభ్యం కొరకు ఈ సమితులను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అట్లా కాకుండా రాజకీయ ఒత్తిడులకులొంగి వీటిని ఏర్పాటుచేస్తే మాత్రం బాగుండదని అభిప్రాయపడుతున్నాను. ఈ ఎన్నికల గురించి కోర్టులో చట్టపరమైనవి ఏవో అడ్డంకులు ఉన్నాయి కాబట్టి ఆపుతాము అన్నారు. అటువంటప్పుడు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిపే అవకాశం మనకు ఉన్నది కదా. పంచాయతీ ఎన్నికలు వాయిదా వేసినా ఇవి అయినా జరపవచ్చు కదా. కనీసం మున్సిపాలిటీలలో అయినా ఎన్నికలునిర్వహిస్తే మంచిదని భావిస్తున్నాను.

మన ఆంధ్రదేశంలో కొన్ని లక్షల మంది హరిజన క్రైస్తవులు ఉన్నారు. వారికి ఎటువంటి ప్రాతినిధ్యము లేదు మరి ఇతరమతాలకు బోర్డులు ఉన్నాయి. వాక్ఫ్ బోర్డు ఉంది. హిందువులకు ఒకటి ఉంది. మరి వీరికి కూడా ఒక బోర్డును ఏర్పాటు చేయాలని నా సూచన. మనం కూడా ఈ మత సంస్థలకు ప్రభుత్వము ద్వారా అనేక లక్షల రూపాయలు ఇస్తున్నాము. అది సద్వినియోగం అవుతోందో లేదో చూసేందుకు హరిజన క్రైస్తవులకు కూడా ఒక బోర్డు ఉంటే బాగుంటుందని నా ఉద్దేశము. అర్బన్ డెవలప్మెంటులో అనేక అవకతవకలు ఉన్నాయి. ఈ ప్రభుత్వానికి సోషలిజం మీద నమ్మకం లేదని నా తీవ్రమైన ఆరోపణ. శ్రీ రాజారాం గారికి కొంత—ఇది కౌన్సిలులో రోశయ్యగారి ఉపన్యాసము—తూట్లు పడకుండా——

( ఇంటరప్షన్ )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు స్టేట్మెంట్సు చదువుతున్నారు. అర్బన్ సీలింగు మీద మాట్లాడుతున్నారు.

శ్రీ బి. రామారావు:—ఇది కౌన్సిల్లో రోశయ్యగారు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడినది. వారు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు. వారి దగ్గర నుంచి సలహాలు తీసుకొని దానికి తూట్లు పడకుండా ఏమైన బాగు చేస్తారా? వారు మంత్రిమండలిలోకి వచ్చారు——

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మిగతా హౌసు ప్రొసీడింగ్సు గురించి చర్చించే అవకాశం మనకు లేదు. మీరు కూర్చోండి.

شری محمد ابراهیم خان ( کرنول ) — جناب اسپیکر صاحب - مونسپال الکشن کو جو ملتوی کیا گیا ھے اسکی وجه سے عوام کو مایوسی هورهی ھے - انھیں افسوس هورها ھے که الکشن کیوں ملتوی کئے گئے - لیکن اس کے اسباب بھی ھیں - قانونی رکاوٹوں کی وجه سے الکشن ملتوی کئے گئے ھیں - امید ھے که جونہی قانونی رکاوٹیں دور هوجائینگی فوری الکشن کئے جائینگے -

رورل ڈولپمنٹ کے تعلق سے جیسا که شیٹ کر صاحب نے کہا باگا ریڈی صاحب کی سر کردگی میں یه ڈپارٹمنٹ اچھی طرح کام کررها ھے - تاهم بہت سی ایسی چیزیں ھیں جن کی طرف توجه دینے کی ضرورت ھے - چنانچه پانی کا مسئله بہت بڑا مسئله ھے - دیہاتوں میں پانی برابر نہیں پہنچ رها ھے - خصوصاً رائل سیما کے عوام کو یه احساس ھے که انکے ترقیاتی منصوبوں کو نظر انداز کیا جارها ھے - ھمارے رائل سیما کے کئی دیہات ایسے ھیں جہاں پانی سربراہ نہیں هو رها ھے - اس میں شک نہیں بورولس اور رگس وغیرہ لگائے جارہے ھیں لیکن وقت پر مینٹیننس نہیں هوتا - کئی دیہات ایسے ھیں جہاں پانی کی سربراهی ٹھیک طور پر نہیں ھے - میرے ڈسٹرکٹ میں دو تعلقه ڈون اور پتی کونڈا ایسے ھیں جہاں بارش نہیں

ہوتی - یہاں پانی ٹھیک طور پر سے سربراہ نہیں ہوتا - اور کئی ایسے دیہات ہیں جہاں باولیاں تک بھی نہیں ہیں - ایک بڑا مسلہ ہے اور اس کی طرف توجہ کرنا ضروری ہے - اسکے علاوہ جو روڈس دیہاتوں میں سے جاتے ہیں اور دیہاتوں میں آتے ہیں وہ بھی ٹھیک نہیں ہیں - ان کی طرف توجہ ہونا ضروری ہے - سمیتوں کے تحت تعلیم تو ہورہی ہے لیکن مدارس نہیں ہیں - بعض ایسے مدرسے بھی ہیں جو جھونپڑیوں میں چلائے جارہے ہیں - اساتذہ کی جائیدادیں خالی ہیں ان کو پر کیا جانا چاہئیے - اربن ڈولپمنٹ کے سلسلہ میں رائل سیما کے عوام محسوس کر رہے ہیں کہ اربن ڈولپمنٹ کے منصوبوں میں ان کو نظر انداز کیا جا رہا ہے - رائل سیما میں سب سے بڑا مسلہ پینے کے پانی کا ہے - خاص کر وہاں سے جو ندی تنگھبدرا بہتی ہے اور اسکے جو کنالس ہیں ان میں ہمیشہ پانی نہیں رہتا ہے - لیکن اس کے باوجود ہمارے بعض محلوں میں پانی نہیں ملتا - میونسپل اڈمنسٹریشن جشن صد سالہ منا رہا ہے - چنانچہ پہلی تاریخ کو منسٹر صاحبہ وہاں تشریف لائی تھیں اور ایک الیویٹیڈ ٹینک کا افتتاح بھی کیا - لیکن میں سمجھتا ہوں کہ اس کے باوجود بھی وہ مسئلہ حل نہیں ہوسکے گا - اس کے علاوہ اور تین جو ٹینکس بنائے جائینگے انکی کیپاسیٹی ٦ یا ٧ لاکھ کی ہے - یہ کیپاسٹی کافی نہیں ہوسکتی - اس وقت شہر کی آبادی دو لاکھ کی ہوگئی ہے - اس لئے اس طرف پوری توجہ دینا ضروری ہے - یہاں پانی کنالس سے لیا جاتا ہے لیکن یہ ارریگیشن کنالس ہیں اور ایک مہینہ کنالس بند رہتے ہیں اس زمانے میں لوگوں کو پانی نہیں ملتا - اس لئے اس کا انتظام کیا جائے کہ پانی کی سربراہی بند نہ ہونے پائے -

ایک اور چیز میں اوقاف کے تعلق سے عرض کرونگا کہ وقف بورڈ برخاست ہوگیا ہے - اب اڈمنسٹریٹر اس کے ذمہ دار ہے رہیں - لیکن وقف بورڈ کا کام اطمینان بخش طریقہ پر نہیں چل رہا ہے - وقت پر کام نہیں کیا جاتا - جب بھی درخواستیں دیجاتی ہیں ان کا جواب وقت پر نہیں دیا جاتا - کبھی کبھی تو مثلیں غائب ہوجاتی ہیں کبھی مثل وقت پر نہیں ملتی - ان خامیوں کو دور کرنا ضروری ہے -

12-50 p.m *శ్రీ బి మచ్చిందరరావు (సికిందరాబాద్ కంటోన్మెంట్) :—అధ్యక్షా, ఈ బడ్జెటు డిమాండ్సులో పంచాయితీరాజ్ మంత్రిగారు గ్రామ సర్పంచ్ లకు అవసరమైనన్ని నిధులు కేటాయించలేదు రంగారెడ్డి జిల్లాలో క్రొత్తగా ఏర్పడే మూడు మున్సిపాలిటీలకు నిధులు కేటాయించలేదు. ముఖ్యంగా నగరం చుట్టుపక్కల గుడిసెలు వేస్తున్నారు. ప్రయివేటు ల్యాండు మీద గానీ ప్రభుత్వ ల్యాండు మీద గానీ గుడిసెలు వేస్తున్నారు. దానికి చట్ట రూపంగా బడ్జెటులో డబ్బు ఇవ్వాలని కోరుతున్నాను. బలహీనవర్గాల వారికి హౌసింగ్ స్కీము ప్రకారం ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. లేకపోతే ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ గుడిసెలు వేసుకుంటూ ఉంటారు. హైదరాబాదు ప్రభుత్వ

కాలంలో కొన్ని ఇళ్లు కట్టించారు. అలాంటి అభిప్రాయం ఈ ప్రభుత్వానికి లేదు. కనుక బలహీనవర్గాల వారికి ఇళ్లు కట్టించాలని కోరుతున్నాను. జంటనగరాలలో త్రాగే నీరు దొరకడం లేదు. సిటీకి దగ్గరలో ఉన్న మల్కాజిగిరి, మచ్చ బొల్లారం మొదలైన అనేక గ్రామాలలో ఇంతవరకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము అమలు జరపలేదు. తొందరలో ఆ గ్రామాలన్నిటికి ఆ స్కీమును అమలు చేయాలని మంత్రిని కోరుతున్నాను. జంటనగరాలలో త్రాగేనీటి కొరత తీర్చేందుకు ప్రభుత్వం ఏమీ హామీ ఇవ్వలేదు. పంపుల దగ్గరకు రాత్రిగానీ పగలు గానీ ఎప్పుడు వెళ్లి నీళ్లు పట్టుకోవాలో తెలియకుండా ఉంది. అక్కడ చాలా కొట్లాటలు అవుతున్నాయి. అందువల్ల నగరానికి అదనంగా నీరు కేటాయించాలని కోరుతున్నాను. ఎక్కువ నీరు సప్లయి చేయడానికి మంజీరా స్కీమును వెంటనే పూర్తి చేయాలి. అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ వర్కర్సు ఉన్నారు. వారికి ఇంతవరకు ఏమీ చేయలేదు. వారు దాదాపు 400 మంది ఉన్నారు. వారికి మునిసిపల్ ఎడ్వయిజరీ కమిటీలో స్థానం నిర్మించినట్లు allowance ఇవ్వడములేదు.

I will read out one matter, Sir—

"Establishment-Municipal Corporation of Hyderabad-Urban Community Development Project-Settlement of Pay-Scales and also giving of adhoc relief for Urban Community Development Workers." ఎడ్వయిజరీ కమిటీ తీర్మానం చేసిన తరువాత ప్రభుత్వం త్రోసిపుచ్చింది. వారి జీతాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారికి ప్రభుత్వ స్కేల్సు ఇవ్వాలని ఇదివరకే అంగీకరించారు. దానికి రు. 33 లక్షలు కావాలి. కానీ ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చర్య తీసుకోలేదు. There are also cases of Basthi Sevaks, Chainmen, Trained teachers, S.G.B.T. Teachers, etc. వారికి డబ్బు కేటాయించ లేదు. నిర్ణయం చేసిన ప్రకారం వారికి జీతాలు ఇవ్వాలని కోరుతున్నాను. తీర్మానం చేసి రు. 3.65 లక్షలు ఆమోదం చేశాము. కానీ ఇంతవరకు అమలు చేయలేదు. సరైన డబ్బు కేటాయించలేదు, మునిసిపల్ కార్పొరేషన్ గురించి చెప్పాలంటే సికింద్రాబాదులో టౌన్ హాల్ నిర్మాణానికి ఒక పునాదిరాయి వేసి ఉంది. ఒక వి.ఐ.పి దానికి శంఖుస్థాపన చేసి 9 సంవత్సరాలు అయింది. ఇప్పటివరకు టౌను హాలు కట్టడానికి ప్రయత్నం చేయలేదు. కారణం అడిగితే దానికి మంచి ప్లాను లేదు అంటారు. అంత పెద్ద పట్టణంలో కమ్యూనిటీ సెంటర్ హాల్ కట్టడానికి ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నదో తెలియదు. మునిసిపల్ మంత్రిగారు పాదయాత్ర చేసిన తరువాత చేయాలని చెప్పిన పనులు కూడా బడ్జెటు లేక ఇంకా ప్రారంభం కాలేదు. మలక్‌పేట, వోల్డుసిటీ, ఇంకా ఇతర ప్రాంతాలలో ఇదివరకు తీసుకున్న పనులు పూర్తి కాలేదు. మునిసిపల్ పనులు తీసుకున్న కంట్రాక్టర్సుకు బిల్సు ఇవ్వడం లేదు. ఇలా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. అశోకా హోటలుకు చిమ్నీ అవసరం లేదని తీర్మానం చేసిన తరువాత చిమ్నీ అవసరమని ప్రభుత్వం, ఆదేశించింది. ఎన్నికైన కార్పొరేటర్సు లేనందువల్ల ఇన్ని లోపాలు జరుగుతున్నాయి. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి డబ్బులేదు. అర్బన్ డెవలప్‌మెంటు విషయంలో స్కీం ప్రకారం

They have taken up some developmental and construction works. They have taken up the works of Vanasthalipuram, Ramachandrapuram, Market complex at Taranaka. Some works could not be started since those schemes had to be financed by the State Government. The State Government has gone back. Originally, for the Urban Development schemes, 1/3rd has to be financed by the Central Government and 2/3rd by the State Government. The State Government has yet to give funds providing huts schemes. They went back. For the development of Old City, Rs. 2 crores have to be given. When the funds are not provided, how can we improve our Old City? How can we complete the works at Vanasthalipuram, Ramachandrapuram and at Taranaka? It requires Rs. 324.17 lakhs. Only the funds to the extent of Rs. 214 lakhs were released and yet Rs. 10) lakhs have to be released. Under the Urban Development Scheme, the Ring Road is also there and the funds have to be released by the State Government. Rs. 125 lakhs have been released and Rs 245 lakhs are yet to be released. For the Old City development Rs 2 crores are yet to be given. As a matter of fact, the Old City has to be developed, We have asked for Rs. 2 crores and you are one of the City Legislators and we met the Chief Minister in this regard and he assured that every Constituency in the Twin Cities would be developed and funds would be allotted The works are in progress. But they have not sanctioned the required amounts. The bills are pending. Hence, I request you to take up the matter seriously and sanction the required amounts. The City has to be developed a lot. The under-ground Drainage is essential for the Twin Cities. Without that, how much inconvenience is caused to the public?

So, I request the State Government to implement the Urban Development Schemes and to beautify the City. Thank you, Sir.

Mr. Speaker :—Now. the Minister for Relief and Rehabilitation would reply to the debate.

Shri Ahmed Sheriff;—Mr. Speaker, Sir, on Relief and Rehabilitation Demand, only 2 Members spoke. Mr. Samarasimha Reddy wanted to know about the amonts spent by the Government. We are spending the money on the schemes of the Central Government and they are also advancing the money. Whatever amount we spend, it is going to bere-imbursed Taking advantage of the situation, we are trying torehabilitate them. We have established so many industries. This time, we have taken half a dozen cooperative spinning mills. We have established them in Kurnool, Prakasam, Nellore and Chittoor

districts. Most probably we will be able to start them by the end of th s financial year. The work is in progress.

Mr. N.S.N. Reddy raised a point about the recovery of the loan. The loans are advanced in order to rehabilitate them. The instructions from the Central Government are that we should not adopt coercive measures to get back the loan. But, we are collecting the money without any difficulty.

With regard to absoption in the factories, to the extent of 50%, we are rehabilitating the repatriates. We are absorbing the local unemployed people. We are also not giving cash directly to them. Most of the monies are given for construction of Houses. We are giving the amounts to the Collectors, HUDA and other agencies for construction of Houses. But for the purpose of establishing any business, we have to give them the money in cash. We also proposed to deposit some amounts in the Bank. But they have agitated and denied to accept this proposal. With all care, we are giving these amounts directly to the people who are going to establish business.

With regard to administration of rehabilitation of Repatriates and Sharanardhis from East Pakistan, it is going on very will and there are no complaints in this regard.

Two gentlemen also spoke about the Wakf Board. Ofcourse it was in a very bad condition when we have taken it over. We have taken several measures to improve the affairs of the Board and we are trying to reform it, We are re-organizing the entire Wakf Board and all the lapses would be rectified and we hope with the co-operation of our local people and Muslims, we will be able to reform it very well.

Thank you, Sir.

Mr. Speaker:—Now, Sri M. Baga Reddy would reply on the demand of Community Development.

శ్రీ యం. బాగారెడ్డి ;—అధ్యక్షా, నిన్నటి నుంచి 29 మంది గౌరవ సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు న్యాయముగా పంచాయతీరాజ్ గాని కమ్యూనిటీ డెవలప్మెంటు సమస్య చాలా ముఖ్యమైన సమస్య. ఈ రాష్ట్రములో ఉన్నటువంటి జనాభాలో 85 శాతం జనాభాకు సంబంధించిన సమస్య ఇది. అంతే కాకుండా ఇది పట్టణాలకు సంబంధించిన సమస్య అని కూడా నేను మనవి చేస్తున్నాను. పట్టణాలకు ఏవిధంగా సంబంధించిన సమస్య అంటే ఒకవేళ మనము గ్రామాలలో ఉండే జనానికి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోతే, వారికి వసతులు కల్పించకపోతే, వారికి అక్కడ పని కల్పించపోతే ఆ జనం అంతా రానురాను పట్టణాలకు వచ్చి సెటిల్ కావడం మొదలుపెడతారు గ్రామాలలో ఉండే

...ాభా అంతా పట్టణాలకు వస్తూ ఉంటే, ఇప్పుడే ఒక విధంగా పట్టణాలలో అనుకోనంత ఎక్కువ సంఖ్యలో జనాభా పెరుగుతూ ఉంది. ఇక్కడ ఉండేవారికి హౌసింగు ప్రాబ్లమ్ స్టార్టు అవుతుంది. వాటర్ పొల్యూషన్ ఉంటుంది. ఎయిర్ పొల్యూషన్ ఉంటుంది, రకరకాల సమస్యలు ప్రారంభం అవుతాయి కాబట్టి గ్రామాలలో ఉన్న సమస్యలను మనము గ్రామాలలోనే సాల్వ్ చేయ గలిగితే అక్కడి నుంచి ఇక్కడికి వచ్చేవారి సంఖ్య కూడా తగ్గిపోతుందని మనవి చేస్తున్నాను. అందుకొరకే మన పెద్దలు అందరూ అన్నారు—ఈ పోగ్రాముకు మహాత్మాగాంధీ గారు గ్రామ కళ్యాణము అన్నారు. ఇంకా పెద్దలు "బ్యాక్ టు ది విలేజెస్" అన్నారు. ఈ కార్యక్రమం మనం తీసుకొన్న తరువాత గ్రామాల యొక్క రూపం కొంత మారినటువంటి విషయం వాస్తవం అయినా, ఇంకా చేయవలసిన విషయాలు చాలా ఉన్నాయి. అధ్యక్షా, సమయము లేదు. నేను అన్ని డిటెయిల్సులోకి పోయే అవకాశం లేదు. అయినా, జనరల్ గా కొన్ని పాయింట్సు చెప్పాలి అనుకొంటున్నాను. మాట్లాడిన గౌరవనీయ సభ్యులు చాలా మంది ఈరోజు నీటి ఎద్దడి గురించి కాని నీటి కొరత గురించి కాని చెప్పడం జరిగింది. మానవుడు జీవించడానికి గాలి తరువాత నీరు ముఖ్యమైనది. ఈ నీటి సమస్యను తీర్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. అయితే కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గ్రామాలకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయో—ఏదో ఒకటి చేసి ఒక నెలలోనో 15 రోజులలోనో అవుతుంది అంటే అది మానవులు ఏర్పాటు చేసినటువంటి ఏ ప్రభుత్వమూ చేయలేరు అని మనవి చేస్తున్నాను. అయితే ఏమైనా చేసినామా లేదా గ్రామీణ ప్రజలకు అంటే గౌరవసభ్యులకు నేను మనవి చేయదలచుకున్నాను. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత నీటి ఎద్దడిని, కొరతను తీర్చేటందుకు—పూర్తిగా నీటి సమస్య అనేది లేకుండా చేయలేకపోయినా మిని మైజ్ చేసి వారికి సౌకర్యం కల్గించేటందుకు కొన్ని ఏర్పాట్లు చేసినాము. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నీటి ఎద్దడిని సాధ్యమైనంతవరకు తగ్గించి ప్రజలకు

1 10 p.m. నీటి సౌకర్యం కల్పించేందుకు ఈ మధ్యనే మేము కొన్ని ఏర్పాట్లుచేశాం. పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఇంజనీరింగ్ శాఖలో మొట్టమొదట ఒకే ఇంజనీరింగ్ స్టాఫ్ ఉండేది. రోడ్స్ అండ్ బిల్డింగ్ విషయంలో ఏవిధంగా ఇంట్రెస్టు తీసుకొని దానికి ఇంపార్టెన్స్ ఇచ్చి చేస్తున్నామో అదేవిధంగా రూరల్ వాటర్ సప్లయికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో సపరేట్ ఛీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోష్టులను క్రియేట్ చేసి రెండు, మూడు రోజుల క్రితమే వాళ్లకు కావలసిన వెహికిల్సుగాని, ఇతర సౌకర్యాలు గాని సమకూర్చడం జరిగింది. ఇవన్నీ క్రియేట్ చేసిన తర్వాత ఈమధ్యనే కొంత డబ్బు రిలీజ్ చేయడము జరిగింది. నల్లగొండకు ఏమీలేదని కలెక్టరుగారు చెప్పారని అన్నారు. ఈ మధ్యనే నల్లగొండ జిల్లాకు డ్రాట్ క్రింద 10 లక్షల రూపాయలు ఎలాట్ చేయడము జరిగింది. ఒక వారం పది రోజుల క్రితమే శాంక్షన్ చేయడం జరిగింది. నల్లగొండ జిల్లాకు డిపార్టుమెంటుకు సంబంధించిన రెండు రిగ్సుకూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్లకు ప్రైవేటు రిగ్స్ తీసుకొని పనిచేసే అధికారాలు కూడా ఇవ్వడం

జరిగింది. నేను డిటేల్సులోకి పోకుండా డ్రింకింగ్ వాటర్ విషయంలో ఒక ముఖ్యమైన విషయం చెబుతాను. గౌరవసభ్యులు చాలామందికి ఈ విషయం తెలుసుననుకొంటాను. ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్స్ అన్నీ ఎస్టిమేట్ చేసి పంపిస్తే అవి మొట్టమొదట సూపర్‌వైజర్ దగ్గర నుంచి అసిస్టెంటు ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఛీఫ్ ఇంజనీర్, ఈ విధంగా వారి వద్దకుపోయి దానితర్వాత సెక్రెటేరియట్‌కు వచ్చి పంచాయతీరాజ్ శాఖలో సెక్షన్ ఆఫీసరు లెవలునుంచి సెక్రెటరీ లెవలు వరకు, మినిస్టరు లెవలువరకు వచ్చి ఆ తర్వాత ఫైనాన్స్ శాఖకు వెళ్ళి అక్కడకూడా క్రిందినుంచి పై లెవలు వరకూ పోయి తిరిగిరావడానికి ఆరునెలలో, ఏడాదో పడుతుంది. అయితే ఈ ఆలస్యం జరగకూడదనే ఉద్దేశంతో ఇటీవలే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని 10 లక్షల రూపాయల ఎస్టిమేట్ వరకు ఛీఫ్ ఇంజనీర్ గారికి శాంక్షన్ చేసే అధికారం ఇవ్వడం జరిగింది. కొన్ని స్కీమ్సులో పని ప్రారంభమై ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదని అనడం కూడా జరుగుతుంది. కాని ఇకముందు ఇటువంటి ఇబ్బంది లేకుండా ఛీఫ్ ఇంజనీర్ గారు 10 లక్షల రూ.ల ఎస్టిమేట్ వరకు ఎడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ శాంక్షన్ ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం ఒప్పుకొన్నది అని మనవిచేస్తున్నాను. దానితర్వాత డబ్బు కావాలంటె ఈ నెలలో ఒక కోటి రూపాయలు రిలీజ్ చేస్తామని ఒప్పుకొన్నాం. ఈ నెలలో చేస్తాం. ఈ బడ్జెటు రిలీజు అయిన తర్వాత వచ్చే రెండు నెలల్లో 2 కోట్లు చేస్తున్నాము కేవలం ఈ మూడు కోట్లవల్ల రాష్ట్రంలో నీటికొరత తీరిపోతుందని మా ఉద్దేశం కాదు. దానితోపాటు సుమారు 9, 10 కోట్ల రూపాయలవరకు డ్రాట్ రిలీఫ్ క్రింద డ్రింకింగ్ వాటర్‌కొరకు ఇవ్వాలని మేము కేంద్ర ప్రభుత్వంపై వత్తిడికూడా తెస్తున్నాం, ప్రపోజలుకూడా పంపిస్తున్నాం. 10 కోట్లు ఇస్తారో, 5 కోట్లు ఇస్తారో, 6 కోట్లు ఇస్తారో ఇప్పుడేచెప్పడం సాధ్యం కాకపోయినా డబ్బు దొరుకుతుందనే నమ్మకం ఉందని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గౌరవసభ్యులు కొందరు కొన్ని సజెషన్స ఇచ్చారు. ఇంకేవరైనా గౌరవసభ్యులు సలహాలుఇస్తే ప్రభుత్వం ఒప్పుకుంటుందని మనవిచేస్తున్నాను. ఇక ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు సుమారు 60 కోట్ల రూపాయల విలువగల 2 లక్షల 93 వేల టన్నుల ఆహార ధాన్యాలను ఖర్చు చేయడం జరిగింది. ఇంకో 24 వేల టన్నులు రిలీజ్ చేయడం జరిగింది. డబ్బు రూపకంగా వెల కడితే సుమారు 60 కోట్ల వరకు వస్తుంది. గౌరవసభ్యులు వేంకటేశ్వరరావుగారు ఇతర గౌరవసభ్యులు చెప్పారు గ్రామ పంచాయతీలుగాని, పంచాయతీ సమితులుగాని, జిల్లా పరిషత్తులు గాని క్యాష్ కాంట్రిబ్యూషన్ అక్కడక్కడ కొంత తక్కువ పడుతుంది అని. కొన్ని ప్రాంతాలలో పబ్లిక్ కాంట్రిబ్యూషన్ కూడా వస్తుందని చెప్పడం జరిగింది. దానికొరకు 2 కోట్ల 20 లక్షల రూపాయలు ఈ సంవత్సరం రిలీజ్ చేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో కూడా 2 కోట్ల 20 లక్షలు ప్రొవైడ్ చేయడం జరిగింది. అయితే పంచాయతీ రాజ్ డిపార్టుమెంటునుంచి కనీసం 5 కోట్ల రూపాయలు ఇంకా పెట్టాలని మేము ప్రపోజు చేయడం జరిగింది. కాని వేరే డిపార్టుమెంటు ఇబ్బందివల్ల దానిని ఒప్పుకోవడం జరగలేదు. ఆ విషయం ప్రయత్నం చేస్తాము. ఈ 60

కోట్ల రూపాయల విలువగల ఫుడ్ గ్రెయిన్స్‌తో మాత్రమే పని జరిగిందా అంటే అంతేకాకుండా షేర్ కాపిటల్ గా ప్రభుత్వం ఇచ్చిన డబ్బు. గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఇచ్చిన కాంట్రిబ్యూషన్ కాకుండా కొన్ని ప్రాంతాలలో ప్రజలు ఒక్కొక్క లక్ష రూపాయలు కాంట్రిబ్యూషన్ ఇచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి. అవన్నీ లెక్క తీసుకుంటే ఇంతవరకు సుమారు 100 కోట్ల రూపాయల విలువగలిగిన కార్యక్రమాలు మనం చేపట్టాము. ఇకపోతే ఇంకొక విషయం నేను మనవిచేయదలచుకొన్నాను. గౌరవసభ్యులు పంచాయతీ సమితుల సమావేశాల్లో అధ్యక్షత వహిస్తున్నారు. వారు అతి ఉత్సాహంతో కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా ఇంకాఎక్కువ వసతులు కావాలి రోడ్లు కావాలి, పంచాయతీ భవనాలు కావాలి అనే సదుద్దేశంతో కార్యక్రమాలు చేస్తున్నారు. మన శాసనసభ్యుల సహకారం వల్ల ఈ పనికి ఆహార పథకం క్రింద చాలా పనులు జరిగాయి. ముఖ్యంగా మహబూబ్‌నగర్, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, మెదక్, హైదరాబాదు, కే. వి. రంగారెడ్డి, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాదు జిల్లాలలో చాలా కార్యక్రమాలు జరిగాయి. ఇంకా చేసిన పనికి పేమెంటు చేయవలసివుంది. దీనికోసం ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద పెద్ద ఎత్తున రిలీజెస్ అవసరంవుంది. ఈ మధ్యనే ప్రధాన మంత్రిగారు మన రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు నేను, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు వారితో మనవిచేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో మేము పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాం, ఇవన్నీ పూర్తి కావాలంటే పెద్ద ఎత్తున వారు రిలీజ్ చేయవలసిన అవసరం వుందని చెప్పడం జరిగింది. మీరు ఒక లెటర్ వ్రాయండి, తప్పకుండా ఆ విషయం పరిశీలిస్తామని ప్రధాన మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ రోజో రేపో కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయబడుతుందని మనవిచేస్తున్నాను. సమయం ఎక్కువగా లేదు కాబట్టి కొన్ని విషయాలు మనవిచేస్తాను.

1-20 p.m. శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద చేసిన పనులకు ఇంకా ఎన్నో బిల్లు యిచ్చేది వుంది. ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. ఎన్నో సమితులలో, జిల్లా పరిషత్తులలో మే 1979 వరకు జరపబడిన పనులకు బిల్లు ఇవ్వవలసివుంది. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు సైక్లోన్ పేరిట ఎలాట్ చేస్తున్నారు. కాని సైక్లోన్ వర్క్స్ అయిపోయినవి. మహబూబ్‌నగర్‌లో సైక్లోన్ క్రింద వచ్చాయి కాబట్టి డ్రాట్ వర్క్ క్రింద ఫుడ్ ఎలాట్ కాలేదు. మంత్రిగారు ఈ ప్రోగ్రాం చూస్తున్నారు కాబట్టి రేపు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకం క్రింద మనకు ఎన్ని వేల టన్నులు యిచ్చేందుకు సిద్ధపడిందనే విషయం వివరిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా, మొత్తం భారత దేశంలో ఎన్ని లక్షల టన్నులు యిస్తారు, అందులో మన రాష్ట్రానికి ఎన్ని లక్షల టన్నులు ఇస్తారు అనే విషయం యింకా తేలలేదు అయితే భారతదేశంలో ఎంత యిస్తారనే విషయం తెలియదుగాని మనరాష్ట్రానికి మాత్రం ఎక్కువఇవ్వాలని రిప్రజెంట్ చేశాం.

Mr. Deputy Speaker : —It is said one lakh tonnes or so .....

Sri M. Baga Reddy:—Sir, work done but not paid. దానికోరకు కనీసం లక్ష టన్నులు రిలీజ్ చేయమని కోరడం జరిగింది. ఈమధ్యనే ఒక్కొక్క జిల్లాకు వేయి టన్నుల చొప్పున కలెక్టర్సుకు నేను ఎలాట్ చేయడం జరిగింది. కలెక్టర్సుకు ఎలాట్ చేయడంలో ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఎక్కడ ఏ ఏ సమితులలో పేమెంటు చేయవలసివుందో వారికి తెలుస్తుంది ఆయన సమితులకు రి-అలాట్ చేయవచ్చు. అంతేకాని పెర్మనెంట్ గా ఇదే విధంగా కలెక్టర్సుకే ఎలాట్ చేస్తామనే ఉద్దేశంకాదు. కలెక్టర్సు ఎసెస్ చేసే అవకాశం దొరుకుతుంది. కొన్ని సమితులలో ఎక్కువ పని జరిగితే ఎక్కువగా ఇచ్చే అవకాశం కలెక్టరుకు అక్కడవుంటుందనే ఉద్దేశంతో అలా చేయడం జరిగిందని మనవి చేసున్నాను. ఇక మరొక విషయం నేను మనవి చేయదలచుకొన్నాను. ఈ రోజులలో శాసన సభ్యులు సమితి సమావేశాల్లో అధ్యక్షత వహిస్తున్నారు. ఆ సమావేశాలకు హాజరుకమ్మని తహసిల్దారు, అసిస్టెంటు ఇంజనీర్ (ఎలక్ట్రిసిటీ), అక్కడ ఉన్నటువంటి ప్రైమరీ హెల్తు సెంటర్ డాక్టర్సు, అక్కడ వున్న ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు మొదలైన వాళ్ళకు చెప్పడం జరిగింది. కాని వారు ఆ సమావేశాలకు హాజరు కావడం లేదని శాసనసభ్యులు చెప్పిన విషయంబట్టి అర్థమవుతోంది అటువంటపుడేమీ హాజరు కానప్పుడు ఇప్పుడే యాక్షన్ తీసుకోవాలని చీఫ్ సెక్రెటరి ద్వారానో, కలెక్టరు ద్వారానో కట్టుబడి ఉండేటట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. పెందుర్తి పంచాయితీ సమితిలో బి.డి.ఒ. హాజరు కాలేదని తెలిసినది. అటువంటి బి.డి.ఒల మీద యాక్షన్ తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను. సమితులకు అధికారాల విషయంగాని, గ్రామ పంచాయతీల వనరుల విషయంగాని, జిల్లా పరిషత్‌లో ఈరోజు కలెక్టరు వహిస్తున్నటువంటి పాత్రగురించిగాని కొందరు గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. క్రొత్త యాక్టు తెచ్చుకొన్న దానిలో జిల్లాకలెక్టరు జిల్లాపరిషత్ మెంబరుగా లేరు. స్పెషల్ ఆఫీసర్ గా, ఛీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ గా సీనియర్ ఆఫీసర్ పోస్టు యివ్వబోతున్నాము. పవర్స్ ఎట్లా ఉండాలి. విద్య ఎట్లా ఉండాలి. సమితిలు ఎట్లా ఉండాలి. వనరులు ఎట్లా పెంచాలి? ఆదాయం ఎక్సైజ్ నుంచి తీసుకోవాలా? రెవెన్యూ నుంచి తీసుకోవాలా? గ్రామ పంచాయితీకి యిప్పుడున్న ఆదాయం సరిపోదు అనే మాట అందరు ఒప్పుకున్నాము. ఏ విధంగా యిన్‌కం పెంచాలనే విషయానికి ప్రభుత్వం నవంబరులో నరసింహాం కమిటీని ఎప్పాయింటు చేయడం జరిగింది. మూడు నెలలలో రిపోర్టు యివ్వమని అడిగింది. చాల తొందరలో రిపోర్టు యివ్వవచ్చు. రిపోర్టు వచ్చిన వెంటనే ఆ స్టాఫ్ పొజిషను ఎల్లా ఉండాలి. అనేది చూద్దాము. చాల మంది గౌరవసభ్యులు వారి యొక్క వరిస్రీస్ తెలిపారు. డా. చెన్నారెడ్డిగారు పంచాయతీరాజ్ మినిస్టర్ గా ఉన్న రోజులలో ఈ పంచాయితీ సమితులకు ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండె. ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండె. అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండె. ఇన్‌ఫర్మేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండె. ఇంకా ఎందరో ఆఫీసర్స ఉండిరి. 10 సంవత్సరాలలో ఒక్కొక్కరు వారి వారి డిపార్టుమెంట్సుకు

పోయారు. ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. ఈ రోజున పంచాయితీ సమితులలో బి.డి.ఒ., వి.డి.ఒ. మిగిలిపోయారు. ఆ వి.డి.ఒ.లు చాలమంది అగ్రికల్చర్ డెవలప్‌మెంటు శాఖకు వెళ్ళిపోతున్నారు. నరసింహం కమిటీ ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని క్షుణ్ణంగా చర్చించే అవకాశం వున్నది. వారికి చాల అనుభవం పంచాయితీరాజ్ వ్యవస్థలో వున్నది. ఆ రిపోర్టు రావడంతడవు నిర్ణయాలు తీసుకుంటామని సంపూర్ణమైన విశ్వాసం ఉన్నదని మనవి చేస్తున్నాను.

ఎన్నికల విషయం నేను ఒక మాట మనవి చేయాలి అనుకుంటున్నాను. గౌరవ సభ్యులు కొందరు అక్కడ నుంచి టెలిఫోన్ వచ్చింది, ఇక్కడనుంచి టెలిఫోన్ వచ్చింది అనే మాటఅనడం సరైనదికాదు అని మనవిచేస్తున్నాను. మనకు కొన్ని యిబ్బందులు వున్నాయి. ఈ అసెంబ్లీలో పాస్ చేసుకుంటే అడిగేవారులేరు అనే మాట అనడం సరైనది కాదు. జుడీషియరి వున్నది. మన డెమొక్రసీలో జుడీషియరీకి కొన్ని పవర్స్ వున్నాయి. ఏ చట్టం చేసుకున్నా వారు ఇంటర్‌ప్రెట్ చేస్తేనే లా అవుతుందికాబట్టి ఇది ఎనాక్ట్ చేసుకున్నా దానికి ఇంటర్‌ప్రెట్ చేసుకొనే అవసరం వున్నది. దానిలో షెడ్యూల్డు ట్రైబ్స్‌కు ఒక సెక్షన్ పెట్టాము. కోర్టులో చాలెంజ్ చేయబడింది తీర్పు యివ్వబడలేదు. మీ ఎలక్షన్ — subject to the result of the writ pending in the court. . . . అన్నారు. అటువంటప్పుడు రిస్క్ తీసుకోవలెనా లేదా? ముఖ్యమంత్రిగారు అపోజిషన్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడారు. దీనితోపాటు యింకా కొన్ని పాయింట్స్ గౌరవసభ్యులు రెయిజ్ చేశారు. వాటినికూడ పరిశీలించండి. దీనిలో తప్పులు జరిగి వుండవచ్చు. మా తప్పులుకూడ ఉండవచ్చు. సర్దుకొనే అవకాశం ఉంటే సర్దుకుంటాము. మంచిది కనిపిస్తే చేస్తాము అనే ఉద్దేశ్యంతో అవకాశం యిచ్చి అవికూడ రీ ఎగ్జామిన్ చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇవన్నీ చూడడానికి టైమ్ పడుతుంది. మేము హైకోర్టులో వదిలివేసి ఊరుకోవడంలేదు. అడ్వకేట్ జనరల్‌గారికి చెప్పడం జరిగింది. డే టు డే హియరింగ్ తీసుకొని చేయాలని చెప్పడం జరిగింది. కోర్టులో హియరింగ్ కూడ కాబోతున్నది కాబట్టి దాని వివరాలలోకిపోయి సమయం వృధా చేయదలచుకోలేదు. మొత్తానికి ఒక విషయం మనవి చేయదలిచాను. చాలమంది గౌరవసభ్యులు, శివరావు షేట్కార్ గారు, వెంకటేశ్వరరావుగారు, యింకా మాట్లాడినవారు పంచాయితీ రాజ్‌లో గ్రామగ్రామాలలో జరుగుతున్న పనుల గురించి కొన్ని విషయాలు సంతృప్తికరంగా చెప్పినా, కొన్ని అసంతృప్తికరంగా ఉన్నా, ఏ పని మనం చేసినా– అసలు చేయకపోతే ఎవరు ఏమీ అనరు. చేస్తే కొంత క్రిటిసిజం వస్తుంది. క్రిటిసిజం వస్తుందని భయపడవలసిన అవసరంలేదు. మనం చేసుకుంటూపోవాలి. పెద్ద ఎత్తున చేయవలసిన అవసరం వున్నది. సభ్యులు యిచ్చిన కట్ మోషన్స్ అన్నీ పర్సనల్‌గా చూశాను. ఏవైతే వీలు ఉన్నదో అవన్నీ చర్య–తీసుకుంటాను. శాసన సభ్యులు ఏ ఏ పాయింట్స్ చెప్పారో అవన్నీ ఎగ్జామిన్ చేయించాను. ఈ రోజు మాట్లాడినవికూడ ఎగ్జామిన్ చేయిస్తాను. గౌరవ సభ్యులు చాలమంది

సలహాలు యిచ్చినారు. వారందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. చెప్పడానికి కావలసినన్ని విషయాలు ఉన్నాయి. కాని గౌరవమంత్రులు మాట్లాడేవారు ఉన్నారు. గం॥ 1-30 ని. కాబోతున్నది. వారు కట్ మోషన్స్ ప్రెస్ చేయకుండా హృదయపూర్వకంగా ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను.

1-30 p. m.

శ్రీ ఎస్. జై పాల్ రెడ్డి:—రాజకీయ కారణాలవల్ల గాని చట్టం వల్ల గాని 1980లో ఎన్నికలు జరిగే పరిస్థితి కనబడడం లేదు. మన క్రొత్త యాక్టు ప్రకారంగా జిల్లా కలెక్టరు జిల్లాపరిషత్ నుంచి డిలింక్ చేసి ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసర్‌ను జిల్లా పరిషత్‌లో పెట్టుకోవాలి అన్నాము. జిల్లా పరిషత్‌కు చైర్మన్ లేడు. కలెక్టరు లేడు. Rank promotee RDO Special Officer గా ఉన్నారు. కలెక్టరును స్పెషల్ ఆఫీసర్‌గా వేయాలని అనే వాడిని కాను. జిల్లా పరిషత్‌కు యిండిపెండెంట్ ఆఫీసర్ ఉండాలి. ఈ సమయంలో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను జిల్లా పరిషత్ ఆఫీసర్‌గా ఎప్పాయింట్ చేస్తే బాగా ఉంటుంది. యాక్టులో ఆ ప్రొవిజన్ వున్నది. ఈ విషయం వెంటనే ఆలోచిస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—ఎగ్‌జాక్టుగా నా ఆలోచన కూడా అదే వున్నది. జై పాల్ రెడ్డిగారు ఏ విషయం చెప్పారో నా ఆలోచన అదే వున్నది. నేను నిన్న చర్చించడం జరిగింది. చాల తొందరగా నరసింహం కమిటీ రిపోర్టు వస్తుంది. ఆఫీసర్సు గురించి ఆ సిఫారసు లోపల. దానితో పాటు సమితి లెవెల్‌లో, జిల్లాపరిషత్ లెవెల్‌లో గాని యింకా కొన్ని డెసిషన్స్ వస్తాయి. ఎలక్షన్‌వరకు ఆగేది లేదు. వారు అన్న మాట నరసింహం కమిటీ రిపోర్టు రావడం తడవు యింప్లిమెంట్ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:—మంత్రిగారు ఒక విషయం ఆలోచిస్తే బాగా ఉంటుంది. మెడ్యూల్డు ట్రైబ్స్ విషయం కోర్టులో కేసు జరుగుతున్నది. ఎక్కడ షెడ్యూల్డు అని ప్రకటించారో అక్కడ ట్రైబల్స్‌కు యిస్తాము అన్నారు. యాక్ట్‌లో వున్నది. నాన్ షెడ్యూల్డు ఏరియాలో షెడ్యూల్డు అని ప్రకటించారు. ఈ సీట్స్ అన్నీ రాష్ట్ర స్థాయిలో లెక్కకడుతున్నాము. యాక్టు ప్రకారము 5 పర్సంట్ మహబూబ్‌నగర్, విశాఖపట్టణం ఆ ప్రాంతాలలోనే లెక్కకడుతున్నాం. మిగతా నాన్ షెడ్యూల్డు ఏరియాలో లంబాడీస్ వగైరా ఉన్నారు. వారికి ఈ సీట్స్ దొరకడం లేదు. మొత్తం స్టేట్‌లో హరిజనులకు ఎట్లా కేటాయించినామో, అట్లా స్టేట్‌లో వీరికి పంపడంలేదు. అది ఆలోచించవలసిన అవసరం వున్నది. నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఉన్న షెడ్యూల్డు ట్రైబ్స్‌వారు రిట్‌కు పోయేటందుకు తయారు అవుతున్నారు కాబట్టి యాక్టులో ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి చేస్తే బాగా వుంటుందని మంత్రిగారు ఆ విషయం ఆలోచిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :- అధ్యక్షా, విఠల్ రెడ్డి గారు చెప్పింది అంత సులభముగాఅయ్యే పని కాదు. ఇవి లోకల్ బాడీస్ ఎన్నికలు. అటువంటి అవకాశమే

యిస్తే హైదరాబాదులోని వారు విజయవాడకు వెళ్ళి నుంచునే పరిస్థితివస్తుంది....

శ్రీ సి. విఠల్ రెడ్డి :—నేను చెప్పింది అది కాదు. మీరు చెప్పిన దానిని నేను సపోర్టు చేస్తాను. కాని, నేను అన్నది అది కాదు...

శ్రీ ఎం. బాగారెడ్డి :—రిజర్వేషన్‌కు సంబంధించిన విషయమై వారి రిట్. రిజర్వుడ్ ఏరియాస్ ఏవయితే ఉన్నవో అక్కడ వారికి అవకాశం దొరుకుతుంది. ఆ ఏరియా బయట కూడా ఎనిమిది లక్షల మంది ట్రైబల్స్ వున్నారు. వారికి కూడా అక్కడ కంటెస్ట్ చేసే అవకాశాలున్నాయి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో అక్కడ ఓటర్సు లేకపోయినప్పటికి, అక్కడకు పోయి కంటెస్ట్ చెయ్యవచ్చు. ఇవి లోకల్ బాడీస్‌కు సంబంధించిన ఎన్నికలు.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట) :—గ్రామాలలో బోర్ వెల్స్, తోడు తుంటే కొలాప్స్ అవుతున్నాయి 1980-81 సంవత్సరానికి ప్రతి జిల్లాలోను కనీసం వంద ఓపెన్ వెల్స్ త్రవ్వించే కార్యక్రమం తీసుకుంటారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—దీని విషయంలో కొంత కన్‌ఫ్యూజన్ ఉన్నట్లున్నది గవర్నమెంటు ఆర్డరులో క్లియరుగా చెప్పాము. ఓపెన్ వెల్సుకు ఎక్కడ వీలు గాకపోతే అక్కడ మాత్రమే బోర్ వెల్ తీసుకోమని చెప్పాము, ప్రిఫరెన్స్ ఓపెన్ వెల్‌కే ఇవ్వమని చెప్పాము, ఎక్కడ అది సాధ్యం కాదో అక్కడమాత్రమే బోర్ వెల్ అని చెప్పాము.

శ్రీ సి. హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—అధ్యక్షా, డేటు డే ఎడ్మినిస్ట్రేషన్‌లో బి. డి. ఓస్. అక్కడ ప్రిసైడింగ్ మెంబర్సును విధిగా కన్‌సల్ట్ చెయ్యాలి అని గవర్నమెంటు ఆర్డరు యిస్యూ చేశాము. ఇది యింప్లిమెంట్ కాకపోతే ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటో సూచించాలి. ప్రిసైడింగ్ మెంబర్స్‌ను కన్‌సల్ట్ చెయ్యవలసిన అవసరం లేదన్నట్లుగా కలెక్టరు అభిప్రాయ పడుతున్నారు, ఈ పరిస్థితి ఏవిటో వివరించాలి. కలెక్టర్సుకు లా అండ్ ఆర్డర్, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్..యిలా యింకా చాలా కార్యక్రమాలున్నాయి. ఈ ట్రాన్స్‌ఫర్ అధికారం డిస్ట్రిక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు యిస్తూ పంచాయితీరాజ్ జి. ఓ. ఒకటి యిస్యూ చేశాము. ఆయితే ప్రతి ఫైలు కూడ మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ ఐనప్పటికి కూడ కలెక్టరుకు వెళ్లవలసివస్తున్నది ఇది వారి ఆదేశము. అందువలన, ఈ జి. ఓ. కూడ అక్కడ యింప్లిమెంట్ కావడంలేదు. అలాగే ఫుడ్‌గ్రెయిన్స్ సప్లయ్ విషయంలో - యుటిలైజేషన్ సర్టిఫికేట్ యిచ్చిన తరువాత డైరెక్టుగా సమితికి సప్లయ్ చేసే విధంగా పెడితే బాగుంటుంది, దానివల్ల చురుగ్గా పని జరుగుతుంది. ఆ విధంగా, కలెక్టరు ద్వారా కాకుండా, యుటిలైజేషన్ సర్టిఫికెట్ వచ్చిన తరువాత డైరెక్టుగా సమితికి సప్లయ్ చేసే అవకాశం కల్పిస్తారా ?

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— అధ్యక్షా, మంత్రిగారు మరుగుదొడ్లు గురించి చెప్పలేదు, పంచాయితీలను వెంటనే వీటికొరకు స్థలసేకరణ చేయమని కోరుతూ ఆర్డరు చేయమని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—శ్యామలరావుగారు శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న ఇబ్బందుల గురించి చెప్పారు. ఆ ఇబ్బందులు లేకుండా చూడడానికి ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—లోకల్ ఎం.ఎల్.ఎ.ను స్పెషల్ ఆఫీసరుగా పంచాయితీలో వెయ్యడానికి అభ్యంతరమేమిటి ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—త్వరలోనే ఎన్నికలు జరుపుకోవాలని మనం బడ్జెట్‌లో నాలుగు కోట్ల రూపాయలు పెట్టుకొన్న సంగతి మీకు తెలుసు. తమరు చెప్పిన విషయంకూడ ఆలోచనలో ఉన్నది.

ఫుడ్ ఫర్ వర్క్ ఫస్టు టైము కలెక్టరుకు వెయ్యి టన్నులు యిచ్చాము. అట్లా ఇవ్వడం గురించి ఇదివరకే నేను ఎక్స్‌ప్లెయిన్ చేశాను. ఇది పర్మనెంట్ ఎరేంజ్‌మెంట్ కాదు. అయితే, కలక్టర్సు ఇది సరిగాచేస్తే, శాసనసభ్యులపై యీ బర్డెన్ వుండదు. అయితే ముఖ్యమైన విషయం కేంద్రం మనకు ఎందుకు వెంటనే రిలీజ్ చేయడం లేదంటే—యుటిలైజేషన్ సర్టిఫికేట్సు, రిపోర్టు త్వరగా మీనుండి రావడం, అవి వచ్చినవెంటనే రిలీజ్ చేస్తామని వారు అంటున్నారు. ఒక జిల్లానుంచి ఇంకా 12 వేల టన్నులకు సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికేట్ రావలసి వుంది. ఇంకో జిల్లానుంచి 9 వేల టన్నులకు సంబంధించి రావలసివుంది. ఆ కలెక్టర్సుకు టెలిగ్రామ్స్ ఇవ్వడం, టెలిఫోన్ చెయ్యడం, లెటర్సు వ్రాయడం జరుగుతున్నది. కలెక్టరేకాదు, అక్కడున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లాపరిషత్తు ఇవన్నీ దీంలో కలిసి వుంటాయి. ఆ జిల్లావలన మొత్తం రాష్ట్రానికే నష్టంవస్తుంది. ఇటువంటి కలెక్టర్సుపై యాక్షన్ తీసుకోవాలని నేను ముఖ్యమంత్రినుంచి లెటర్సు పంపడమవసరమని నేను సజెస్టు చేశాను. ఒక్కొక్క ఆఫీసర్‌పై యాక్షన్ తీసుకోవడం కంటే కలెక్టరుపై తీసుకుంటే ఆయన త్వరగా వ్రాసి పంపి ఏర్పాటు చేస్తారనే అభిప్రాయమున్నది. స్వరాజ్యంగారు మరుగుదొడ్లు గురించి చెప్పారు. నేను మహారాష్ట్ర వెళ్ళి చూచివచ్చాను. కొంత గ్రామపంచాయితీలు, జిల్లాపరిషత్తులు, సమితులు, కొంత గవర్నమెంటు వేసి ప్రవేటుగా వారు కట్టించుకున్నారు. దీనికై కొంత స్థలమైనా కేటాయించాలని అన్నారు. ఇది చాలా ముఖ్యమైన ఇస్యూ. ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుని నిర్ణయం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరి (అనంతపూర్) :—పనికి-ఆహారం కార్యక్రమం క్రింద క్రొత్తపనులు చేపట్టకూడదని కేంద్రప్రభుత్వంనుంచి ఆర్డరు వచ్చింది. అందువల్ల ఈ కార్యక్రమాలు సమితులలో కుంటుపడ్డాయి. ఈ ఆంక్షలు తొలగిస్తారా ? నాలుగువేల రూపాయిలుకూడా సంవత్సరానికి ఆదాయంలేని పంచాయతీలు మా జిల్లాలో ఉన్నాయి. నీటివద్దడి ప్రాంతాలు. అక్కడ రక్షిత నీటిపథకం చేపడితే దానిని మెయింటేన్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకునే విధంగా ఆలోచిస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—పనికి-ఆహారం పథకంక్రింద క్రొత్త స్కీములు చేపట్టవద్దని కేంద్రప్రభుత్వం చెప్పలేదు. మన ప్రభుత్వం పెట్టుకున్న నిర్బంధం అది.

మనం చాలా ఉత్సాహంగా ఉల్లాసంతో ఎన్నో వర్క్సు తీసుకున్నాం. మనకు అవసరం ఉంది, లేదనికాదు. ముందు వాటిని కంప్లీట్ చేయాలికదా. తరువాత ఈ సంవత్సరం ఎంత ఎలాట్ చేస్తారో ఎసర్‌టైన్ చేసుకోవాలి. మనకు ఒక ఐడియా తెలిసిన తరువాత ఆలోచించవచ్చును. ఒకసారి దేశం మొత్తానికి 15 లక్షల టన్నులు అని వచ్చింది. ఒకసారి ఈ స్కీము నడుస్తుందో లేదో అన్నారు. వారి అన్‌సర్టెనిటీవల్లనే మనకుకూడా అన్‌సర్టెనిటీ వస్తున్నది. ఇక నాలుగువేల రూపాయిలకంటే ఆదాయం తక్కువ ఉన్నచోట్ల రక్షిత నీటి సరఫరా పథకం తీసుకోవాలంటే మనకున్న రిసోర్సెస్, తీసుకోవలసిన గ్రామాలు దృష్టిలో పెట్టుకున్నప్పుడు, డిఫికల్టీ గ్రామాలను వేటినైతే ఎసర్‌టైన్ చేశామో వాటిని తీసుకుంటామని అన్నింటిని ప్రభుత్వమే మెయింటేన్ చేయాలంటే సాధ్యంకాదని చెబుతున్నాను. కొన్ని గ్రామపంచాయతీలే మెయింటెన్ చేస్తున్నాయి. ప్రభుత్వ రిసోర్సెస్‌ను మెయింటెనెన్సుమీద ఖర్చు చేసే బదులు ఇంకా కొన్ని గ్రామాలు క్రొత్తగా తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.

శ్రీ కె. వెంకట్రామయ్య :—ఏదో జిల్లానుంచి యుటిలైజేషను సర్టిఫికేటు రాకపోతే మొత్తం ఎలాట్‌మెంట్ ఆపుచేసేబదులు ఏ జిల్లానుంచి రాదో ఆ జిల్లాకు రిలీజ్ చేయకపోతే సరిపోతుందికదా.

శ్రీ కె.వి.పతి :—నేను జీపుల గురించి చెప్పాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— నిన్ననో మొన్ననో కొన్ని జీపులకు పర్మిషన్ ఇచ్చారు.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):— ఎన్నికల వాయిదాతోబాటు రీ ఆర్గనైజేషను కూడా వాయిదా పడినట్లేనా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఈ విషయం నా ఉపన్యాసంలో చెబుతామనుకున్నాను. టైం లేనందువల్ల చెప్పలేదు. మన వద్ద 326సమితులున్నాయి. క్రొత్తగా రెండు చేశాము. మొత్తం పంచాయతీ సమితులు 328 ఐనాయి. వేరే రాష్ట్రాలలో, కర్నాటకలో కొన్ని గుజరాతులో కొన్ని రాజస్థానులో కొన్ని ఎక్కడ చూచినప్పటికి పంచాయతీ సమితి, తాలూకా కో-టర్మినస్‌గా ఉంటున్నాయి. ఇక్కడ కూడా లాండ్ రివెన్యూ తీసివేసిన తరువాత తహసిల్ ఆఫీసుకు తగినంత పని ఉంటుందో లేదో చూడాలి. పశ్చిమ బెంగాలులో తహసిలు ఆఫీసును మెర్జ్ చేసి సమితులను పెట్టారు. ఒకే ఆఫీసును కొంత సంఖ్య పెరిగినప్పటికీ కూడా ఈ విధంగా చేస్తే బాగుంటుందనే ఉద్దేశం ఉంది. కొంత హోం వర్క్ జరుగుతోంది. కొన్ని తాలూకాలు ఎక్కువ అవుతాయి, కొన్ని సమితులు ఎక్కువ అవుతాయి. అందుచేత ఈ కార్యక్రమం ఫుల్ స్టాప్ పెట్టలేదు. ఆగేది కాదు, జరుగుతూనే ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— గౌరవనీయులైన మంత్రిగారు రీ ఆర్గనైజేషను గురించి చెబుతూ వైటల్, సెన్సిటివ్ సబ్జెక్టును టచ్ చేశారు. ఒక న్యూ

కన్సెప్ట్‌ను ఆయన రిఫర్ చేసారు. తహసిల్ ఆఫీసు ఎబాలిష్ చేసి సమితిని తహసిలును ఒకే ఇన్‌స్టిట్యూషన్ చేయాలని. మనమనస్సులలో మనమే క్లియర్‌గా లేకుండా చేయడం మంచిది కాదు. నాకు దానిపై అబ్జెక్షన్ ఉందని కాదు కాని దేనినైనా ఫైనలైజ్ చేసే ముందు అటు వైపు శాసన సభ్యులను ప్లీజ్ చేయడానికి కాకుండా అబ్జెక్టివ్‌గా ఎడ్మినిస్ట్రేటివ్ క్రైటీరియా తీసుకుని చేయాలి. దీనిని క్వాసి-జుడిషియల్ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేసి వారి అభిప్రాయం వచ్చేవరకు ఆపు చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇది ఎవరినో ప్లీజ్ చేయడానికో డిస్‌ప్లీజ్ చేయడానికో చేసేది కాదు. ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్. ఆ ఏరియాకు సంబంధించి రోడ్లు వనరులు, అన్నీ లోకల్‌గా శాసనసభ్యులకు తెలిసినట్లు జుడిషియల్ ఆఫీసరుకు ఎట్లా తెలుస్తాయి. నేను జుడిషియల్ ఆఫీసరుకు వ్యతిరేకం కాదు కాని స్థానికంగా ఉండే సమస్యలు అక్కడి శాసన సభ్యులకు తెలిసినట్లు సుప్రీం కోర్టుజడ్జిలైనా ప్రివీ కౌన్సిలు జడ్జిలైనా వారికి తెలియదు. వారు లీగల్‌గా చెప్పవచ్చు ఇందులో రాజకీయాలు లేనే లేవు. అటువైపు వారు ఇటువైపు రావచ్చు. బ్లాకు, తహసిలు మెర్జ్ చేయడం అనేది ఇప్పుడే చేస్తున్నాం అని కాదు, ఒక థింకింగ్‌గా చెప్పాను.

శ్రీ కె. రంగారావు:— అధ్యక్షా, పెద్దలు గృహనిర్మాణ సమస్యపై చాలా ఆందోళనగా అభిప్రాయాలను మనవిచేశారు. ఇది సమంజసమైనది. మానవ జీవితంలో ప్రధానమైన సమస్యలలో ఇది ఒకటి అని అందరూ అంగీకరించిన విషయం. ఈ విషయం గుర్తించే మా ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రాష్ట్రంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల జాబితాను తీసుకుని 11 లక్షల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చాము కాని గృహ వసతి కలిగించ లేదని మూడు నాలుగు లక్షల మంది మాత్రమే స్థలాలను ఆక్రమించుకుని ఉపయోగించుకుంటున్నారని గుర్తించాము. అందువల్ల ఇండ్ల స్థలాలు ఇవ్వడమే కాక కనీస గృహ వసతి కూడా కల్పించే బాధ్యత తీసుకోవాలనే ఆలోచన చేసి అందుకు ముఖ్యమంత్రి గారు జిల్లా అధికారులను సమావేశ పరచి బృహత్తర కార్యక్రమం తీసుకుని దాని ద్వారా జిల్లాలలో ఇండ్ల స్థలాలుపొందిన ప్రతి వారికి, కుల, మత, వర్గ భేదం లేకుండా, ప్రతి పేదవానికి గృహ వసతి కల్పించాలని కార్యక్రమం తీసుకోడం మాత్రమే కాక దానిని అమలు చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. సికిందరాబాదు హైదరాబాదు నగరాలకే పరిమితమై ఉన్న హౌసింగ్ బోర్డు కార్యక్రమాలను మన ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత విస్తరింప చేసి 6—7 రీజియన్స్‌గా ఏర్పాటు చేసి నిధులను సమకూర్చి ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నాము. గత ప్రభుత్వాలు 7 సంవత్సరాలలో 28 కోట్ల రూపాయిలు గృహ నిర్మాణసమస్య పరిష్కారానికి నిధులు సమకూర్చుకుంటే మా ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే 17 కోట్లు సమకూర్చుకుని హౌసింగ్ బోర్డు ద్వారా 50 వేల ఇండ్లు నిర్మాణం చేయాలని అనుకున్నాం. ఇప్పటికే 17 కోట్ల రూపాయిల ఖర్చుతో 64578 గృహాలను ఆయా పట్టణాలలో నిర్మించే కార్యక్రమం చేపట్టికొన్ని

ఇప్పటికే పూర్తి అయే దశలో ఉన్నాయని మిగతావి చురుగ్గా పని సాగుతోందని మనవిచేస్తున్నాను.

1-50 p.m. దాదాపు 100 కోట్లతో 93 పట్టణాలలో 50 వేల యిళ్ళు కట్టే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ట్రైబల్ ఏరియాలలో సమితి ఆఫీసులు, తాలూకా ఆఫీసులు పెట్టాలనే ఆలోచనతో గత ప్రభుత్వాలు పని చేశాయి తప్ప అక్కడున్న ఉద్యోగులకు కూడ తగిన గృహవసతి కల్పించాలనే దృష్టితో పని జరగలేదు. అక్కడ వుండడానికి తగిన వసతులు లేకపోవుటవల్ల ఉద్యోగులు ట్రైబల్ ఏరియాలలో పని చేయడానికి ముందుకు రావడం లేదు. మా ప్రభుత్వం ట్రైబల్ ఏరియాలలో ఆఫీసులు పెట్టడమే కాదు. ఉద్యోగులు వుండడానికి తగిన వసతులు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యముతో పని చేస్తున్నది ట్రైబల్ ఏరియాలలో 30 వేల ఇళ్ళు నిర్మించాలనే కార్యక్రమాన్ని తీసుకొనడం జరిగింది. గ్రామాలలో రు. 400 లతో కట్టేవి యిళ్ళు కాదు. గుడిసెలు అని శ్రీ యస్. యస్. ఎన్. రెడ్డిగారు అన్నారు. నిజమే. గుడిసెలు నిర్మించాలనేదే ప్రయత్నము. స్వాతంత్ర్యము వచ్చినతరువాత 11 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు యిస్తే 3 లక్షల మంది వాటిని ఉపయోగించుకోగలిగారు. ఎంతో బాధపడి దేనికోసము సంపాదించుకొన్నారో దానికోసము ఉపయోగించుకొనలేకపోయారు. స్థలాలు యివ్వడమే కాదు. వారు వారి పిల్లలు తలదాచుకొనడానికి కొంత వసతి కల్పిద్దాము. పరిస్థితులు అనుకూలముగా వున్నపుడు శాశ్వత గృహ వసతి కల్పించవచ్చునని ఈ విధంగా చేయడం జరుగుతున్నది. శాశ్వత గృహ నిర్మాణం కోసము వలంటరీగా ముందుకు వచ్చి లోను యిస్తే తీర్చుకొంటామనే వారికి ఆ రకమైన కార్యక్రమాన్ని తీసుకొని హౌసింగ్ బోర్డుద్వారా, హడ్కో ద్వారా నిర్మించే ఏర్పాటు జరుగుతున్నది. వీకర్ సెక్షన్స్‌కి ఇళ్ల నిర్మాణానికి ఒక హౌసింగ్ డైరెక్టరేట్‌ని ఏర్పాటు చేసి, దానికి ఒక కమిటెడ్ అధికారిని నియమించి 50 వేల ఇళ్ళను నిర్మాణము చేయాలనే పథకాన్ని రూపొందించి అమలు జరుపుతున్నాము. ఇళ్లస్థలాలు యిచ్చాము. వాటిని చాలమంది వాడుకోలేక పోయారు. వాడుకోలేని పేదలకు పంచాయతీరాజ్ మంత్రిగారు పనికి ఆహార పథకం ద్వారా మన రాష్ట్రములో ఉపయోగకరమైన కార్యక్రమాలను అమలుజరిపారు. వారి శాఖద్వారా ఆ పథకాన్ని ఉపయోగించుకొని గ్రామ ప్రాంతాలలో వున్న వీకర్ సెక్షన్స్‌కి వారిపైన ఏ విధమైన భారము లేకుండా చేయాలని చేస్తున్నాము.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—పనికి ఆహార పథకము పంచాయతీరాజ్ మంత్రిగారిది కాదు. కేంద్రములో జనతా ప్రభుత్వం వున్నపుడు ప్రవేశ పెట్టినది.

శ్రీ యస్. అమరనాథ రెడ్డి :—ఇందిరాగాంధిగారు ప్రధాన మంత్రిగా వున్నపుడు ఏర్పాటు చేసుకొన్న పథకము. దానిని జనతా ప్రభుత్వం వారు కొనసాగించారు.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—11 సంవత్సరాలు ఇందిరాగాంధిగారి ప్రభుత్వంలో ఆలోచనలో వుంటే జనతా ప్రభుత్వం అమలు చేసినది.

శ్రీ కె. రంగారావు :—జైపాల్ రెడ్డిగారు చెప్పినది ఒకటి మాత్రము నిజము. 1967–68 లో ఇందిరాగాంధిగారు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేసిన ఆహార పదార్థాల నిల్వలను ఉపయోగించుకొని జనతా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారు. ఈ ఆహారపదార్థాలను జనతా ప్రభుత్వము నిల్వ చేసినవి కావు. మా రాష్ట్రప్రభుత్వము చాల చిత్తశుద్ధితో, ఉన్నత భావాలతో కృషి చేస్తున్నది. మా ప్రభుత్వం సక్రమముగా సకాలములో ఉపయోగించుకొని ఆ పథకాన్ని అమలుజరిపింది. ఇళ్ళ స్థలాలను యిస్తే ఉపయోగించుకొనలేక నిరాశతో వున్న పేదవారికి ఏ విధమైన భారము లేకుండా రు. 400 లు విలువచేసే విధంగా డబ్బు ఆహారపదార్థాలు యిచ్చి ఇళ్ళు నిర్మించుకొనేపరిస్థితినిఏర్పాటు చేయడంజరిగింది. వారుబ్రతికినంత కాలము వాటిలో ఉంచాలని కాదు. పరిస్థితులు అనుకూలముగా వున్నపుడు శాశ్వత వసతి కల్పించాలనే ఉద్దేశ్యముతో ఈ ప్రభుత్వం వుంది. విశాఖపట్టణములో మేము నిర్మాణము చేసిన ఇళ్ళను స్టీల్ ఫ్యాక్టరీకి యివ్వడం న్యాయము కాదని యన్.యస్. యన్.రెడ్డిగారు చెప్పారు. స్టీల్ ఫ్యాక్టరీ మనకు ఎంత ఉపయోగకరమైనదో వేరే చెప్పనక్కర్లేదు. స్టీల్ ఫ్యాక్టరీకి వేల ఉద్యోగులు వచ్చినపుడు వారికి గృహ వసతి కల్పించవలసిన బాధ్యత మన మీద వుంది. స్టీల్ ప్రాజక్టుకు ఒక నిర్దుష్టమైన రూపము కల్గడమువల్ల వారి గృహవసతి కల్పించవలసిన అవసరం వుంది. యాజమాన్యము వారు ఈ యిళ్ళను యివ్వాలన్నపుడు మేము ఉదారంగా ఆలోచించి మనము త్వరలోనే ఈ స్కీమును మరల ఏర్పాటు చేసుకొనవచ్చు అని వారితో ఒడంబడిక చేసుకొని వారికి ఆ యిళ్ళను అప్పగించడం జరిగింది. వేరేచోట భూమిని అక్వైర్ చేసి ఎక్కువ యిళ్ళను కట్టుకొనే కార్యక్రమాన్ని హౌసింగ్ బోర్డు తీసుకొన్నది ఈ సమస్య ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించింది. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి ఈ సమస్యా పరిష్కారానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తూ గౌరవసభ్యులు యిచ్చిన కట్ మోషన్స్‌ని ఉపసంహరించుకొని ఈ పద్దును ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి బి. సరోజనీపుల్లా రెడ్డి :—అధ్యక్షా, ఈ పద్దుపైన దాదాపు 18 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. వారందరికి ప్రథమంగా నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. చాల మంచి సలహాలను యిచ్చారు. మంచి నీటి గురించి మురుగు పారుదల గురించి చాల ఆదుర్దా చూపించారు వారితోపాటు నాకు కూడ ఆదుర్దా వుంది. మురికివాడలలో వున్నవారి సంక్షేమం చూసేదానిలో ఈ ప్రభుత్వం కమిటెడ్ ప్రభుత్వం అని మనవిచేస్తున్నాను ఈ సమయములోనే కాదు. కన్‌సిస్టెంట్‌గా, కాన్‌స్టెంట్ గా ప్రధానమంత్రి ఇందిరాగాంధిగారితో వున్న రాష్ట్రప్రభుత్వం ఇది ఒక్కటే అని ఎంతో సగర్వముగా చెబుతున్నాను. ఆమె వెనుక వున్న ముఖ్యమంత్రిగారు కాని, మేమందరం మురికివాడల నిర్మూలనలో ఇది కమి

షెడ్ ప్రభుత్వమని మనవిచేస్తున్నాను. స్లమ్స్‌లో వున్న వారికి ఇంప్రూవ్ చేస్తుంటే కొత్తగా స్లమ్స్ క్రియేట్ అవుతున్నాయి. మీకు తెలియనిది కాదు. వారికి కూడ తెలియనిది కాదు. అందరి సహకారం అడుగుతున్నాను. వున్న స్లమ్స్ ఏరియాస్‌ని ఇంప్రూవ్ చేయడానికి అందరూ తోడ్పడాలని మనవిచేస్తున్నాను. 100 శాతము రాష్ట్రప్రభుత్వం గ్రాంటుగా గానీ, ఎయిడ్‌గా కాని యిచ్చి ఎన్విరాన్‌మెంట్ స్కీము చేస్తున్నది చాల అద్భుతంగా చేస్తున్నది. హడ్కో ద్వారా అయితేనేమి, వేరే బ్యాంకింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా అయితేనేమి హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులవారికి తక్కువ ఇంటరెస్టుతో డబ్బు తీసుకొని ఇళ్లను కట్టించడం జరుగుతున్నది. కొన్ని స్లమ్స్‌లో కట్టిన యిళ్లను కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాగారు చూశారు. చాల సంతోషపడ్డారు. As a matter of fact, he wanted to take up this programme in Kashmir. షేక్ అబ్దుల్లాగారు చెప్పిన మాట మనవిచేస్తున్నాను. వాటర్ గురించి చెప్పారు. నేను మొన్ననే కర్నూలులో చెప్పాను. శివుడు దయతో తన రెండవ భార్య అయిన గంగను ఈ లోకానికి యిచ్చారు. గంగ ఈ లోకాన్ని వదలి పాతాళలోకానికి పోయింది. ఎంతో ఖర్చు పెట్టి గంగను పైకి తీసుకురావడానికి మా సిబ్బంది పని చేస్తున్నది. వాటర్ సప్లయి రావలసినవి 82 మునిసిపాలిటీలు, 2 కార్పొరేషన్స్ వున్నాయి. వాటిలో 70 మునిసిపాలిటీలకు స్కీము యిచ్చాము. 8 మునిసిపాలిటీలను తీసుకొనబోతున్నాము. We are going to provide water supply to en route villages in all the major schemes. మన పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు చీఫ్ ఇంజనీరు త్రివేంద్రంలో జరిగిన కాన్ఫరెన్సుకు వెళ్ళి పార్టిసిపేట్ చేశారు.

This is a major policy decision that has been taken not only to provide the much-needed water supply in rural areas but also to make the people participate in the major projects undertaken by this Government. A blue print has been prepared for a programme for further improving the water supply at cost of Rs. 625 crores and a preliminary report is placed before the World Bank: even the administrative structure will be raised if necessary to fulfil the conditions of the World Bank Our country's programme on account of this will be placed before the United Nations in September, this year. We are participating in the International Conference on Drinking Water and Sanitation starting in 1981. Andhra Pradesh occupies a very important place in the whole structure.

Regarding, pollution it is agitating everybody and all of us are being agitated by that problem. రాజమండ్రి పేపరు మిల్లు నుంచి గోదావరి పొల్యూట్ అవుతున్న మాట నిజము. శ్రీనివాస డిస్టిలరీస్ నుంచి కొంత పొల్యూట్ అవుతున్నది. వారు కొత్త మెషినరీని తీసుకువచ్చారు. దానివల్ల కంట్రోల్ అయినా కొందరిని ప్రాసిక్యూట్ చేసినమాట ఈ ఫ్లోర్ మీదనే మనవిచేశాను. తప్పకుండా యింకా చర్యలు

తీసుకొంటామని మనవిచేస్తున్నాను. ఎయిర్ పొల్యూషన్ గురించి చెబుతూ వుంటారు. చాలమంది సభ్యులు యాజిటేట్ అవుతూ వుంటారు. పార్లమెంటులో బిల్లు పాస్ కాగానే తప్పకుండా తీసుకొంటామని మనవి చేస్తున్నాను. Government have specifically issued instructions to all the Municipalities to take up works on emergent basis for providing water in scarcity areas. The water supyly position in all the municipalities has been reviewed. Government have released Rs. 4 lakhs in the particular case and the position will be reviewed from time to time during this summer. ఓల్డ్ సిటీలో ఏమి పనులు కావడం లేదని సలాఉద్దీన్‌గారు చెప్పారు. 30 లక్షల ప్రోవిజనుకు ఓల్డ్ సిటీలో 23 లక్షల విలువగల పనులు చేశాము. 30 లక్షలు ఖర్చు అయిన డ్రైయినేజి పనులు తీసుకొన్నాము. 40 శాతము సిబ్బంది పైన ఖర్చు పెడుతున్నారని చెప్పారు. అది నిజము కాదు. సర్వీస్ కోసము వినియోగ పడుతుంది. స్కావెంజర్స్, స్వీపర్స్ వుండాలి. వారు లేనిదే పని కాదు, ఇక్కడ చెత్త వుంది, అక్కడ చెత్త వుంది అంటారు. దానికి సిబ్బంది పెంచాలనే పరిస్థితి వున్నపుడు సిబ్బందిపైన 40 శాతం ఖర్చు పెడుతున్నారనడం న్యాయం కాదు. ఆల్వార్ దాస్‌గారు కొంత ఆవేదనతో చెప్పారు. మునిసిపాలిటీలకు ఎన్నికలు కావడం లేదని, రిట్స్ వేయిస్తున్నామని అన్నారు అది నిజము కాదు. బాగారెడ్డిగారు ఇందాక విపులంగా చెప్పారు. అందువల్ల వివరాలలోకి పోకుండా మనవిచేస్తాను. ఏదో అలజడివల్ల ఆగిపోయినవి

భారత యుద్ధములో కర్ణుడుని అర్జునుడు ఓడించిన తరువాత కృష్ణా, కృష్ణా! నేను కర్ణుడిని ఓడించాను అన్నాడు. అది అంతా నీ పని కాదు. కర్ణుడిని యుద్ధములో ఓడించడం అనేది నీచేత, నాచేత, కుంతి చేత, వాసవి చేతఅని కృష్ణుడు అర్జునుడితో చెప్పినట్లుగా అందరి సహకారం కావాలి. ఒకసారి ఎన్యూమరేషన్, తరువాత కొంత మంది హైకోర్టులో రిట్ వేయడంవల్ల ఆటంకం ఏర్పడింది. This Government-Indira Gandhi's Government, Dr. Chenna Reddy's Government is committed for democracy; we want democracy to be developed at grass roots. దానికోసము ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులతో మీటింగ్‌ని ఏర్పాటుచేశారు. జైపాల్ రెడ్డిగారు, యన్.యస్.యన్. రెడ్డిగారు ఇందిరా కాంగ్రెస్ లవలో ఎన్నికలు కావు అన్నారు.

We have seen the recent mandate of the people and whom they have voted for. The Opposition may say it is only 30% or whatever percentage it may be. There is the people's mandate and Indira Gandhi is a unique leader in this entire world. We have seen a massive victory for her and that is what I want to remind the hon. Members. అమ్మా! సరోజనమ్మా, మరుగు దొడ్లు కావాలి అని యన్.యస్.యన్. రెడ్డిగారు అన్నారు, మా తోటి స్త్రీ సభ్యురాండ్రు కూడ చెప్పారు. స్త్రీలకు మరుగుదొడ్లు లేకపోతే My head hangs in shame. మిషనరీ జీల్‌తో, వార్ ఫుటింగ్‌తో దీనిని

తీసుకోవాలని చెప్పాము. వెంటనే ఇన్‌స్ట్రక్షన్స్‌ని ఇస్తున్నాము. వెంటనే చెక్ అప్ చేస్తాము. లేడీస్ టాయిలెట్స్‌ని శుభ్రముగా వుంచడానికి బీహారులో ఒక స్కీమును ప్రవేశపెట్టారు. వలంటరీ ఆర్గనైజేషన్స్ తీసుకొని చేస్తున్నారు. మునిసిపాలిటీలు కొంత మెయింటెనెన్స్‌కి యిస్తే విజిటర్స్ 5 పైసలు యిస్తే వాటిని శుభ్రముగా పెడతారు. టవల్, సోప్ కూడ యిస్తారు, అలాంటి స్కీమును ఇక్కడ కూడ పెడుతున్నాము. మిషనరీ జీల్‌తో చేస్తామని మనవి చేస్తున్నాను. వెంకట్రామయ్యగారు రాయలసీమలోని పట్టణాలకు కూడ యుడిఎస్ కావాలని చెప్పారు. ఆర్థిక వనరులను బట్టి చేయగలుగుతాము. శివరావు షెట్కార్ గారు చెప్పారు. All aspects have been taken into account. We got 4 TMC in the Godavari Award and for meeting our future needs, we are investigating a scheme to bring water at Lower Manair Dam. సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ చేస్తున్నాం కాబట్టి వారితో ప్రత్యేకముగా మాట్లాడుతాను. కుక్కను సబ్బుతో రుద్ది స్నానము చేయిస్తున్నానని శ్రీ సలా ఉద్దీన్ ఒవాసీగారు చెప్పారు. నేను ఎప్పుడూ కుక్కను పెట్టుకోనలేదు. I am really frightened; I am not Minister for ever. Even otherwise I keep wondering what I do when I have to stay alone. So that question does not arise at all. బిడ్ సంగతి చెప్పారు. I want to make it very clear from this forum that no person who indulges in bidding or any anti-social activity dare not come and see me. I assure the House and seek the co-operation of members in this regard. I have explained all the details and I have nothing more to add. కేవలం వున్నచోటనే ఖర్చుపెట్టడం గాకుండా మిగతా చోట్ల విషయం కూడా చూస్తున్నాము. అధ్యక్షా, మీ నియోజకవర్గములో ఏమి పనులు జరుగుతున్నాయో కూడ వచ్చిచూస్తానని మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో ఒకమాట చెపుతున్నాను. వరంగల్‌లో స్లమ్స్ చూశాను, నల్లగొండ, తిరుపతిలో కూడ స్లమ్స్ చూశాను. That occupies a very important place in our heart and in our programmes. అనే మాట చెబుతున్నాను. సానిటేషను గురించే Every one in the administration including the Secretaries to Government are on duty for all the 24 hours. The same is the case with the Chief Engineer, Public Health. They are doing like machines; like committed politicians. I am proud of the entire Department which is taking keen interest. అనే మాట మనవిచేస్తూ కేవలం వున్నవాటికే గాకుండా How to improve the resources of Municipalities అనే దానిలో తప్పకుండా మీ సలహా, సహాకారాలను కోరుతున్నాను. మీరు వాటిని యివ్వాలని మనవి చేస్తున్నాను. పూజ్యులు బాగారెడ్డిగారు అనుభవం వున్నవారు, ఎడ్వయిజరీ బోర్డ్సు గురించిచెప్పారు. పంచాయతిసమితులకు ఎలక్షన్సు కాకపోతే-ఎలక్షన్సు పోస్ట్‌పోన్ అయ్యేట్లయితే తప్పకుండా ఆలోచన చేస్తాం. After all, people who have been elected by the people they know the responsibility towards the people. I am more than aware; I am

more than conscious. I appreciate that point. Certainly it will be taken into consideration. We will examiae that issue. అవసరమైతే తప్పకుండా చూస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలా చక్కని సలహాలు యిచ్చారు. వీటినంతవరకు పాటిస్తామని మనవి చేస్తూ పెట్టిన కట్ మోషన్సు అన్ని విత్‌డ్రా చేసుకొని దీనిని ఏకగ్రీవంగా పాసు చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. మశ్చిందర్ రావు:—స్లం క్లియరెన్సుకు సంబంధించి డెవలప్‌మెంటు అథారిటీగాని లేక స్లంక్లియరెన్సు బోర్డు అనిగాని ఏదైనా ఏర్పాటు చేస్తారా?

Mr. Deputy Speaker:—They do not allow the slums to come up.

Sri B. Machinder Rao:—Every day they are coming up.

Mr. Deputy Speaker:-Do you want one more board to be added

Sri B. Machinder Rao:—Every day they are increasing. While the Urban Development Authority or some other authority is rejecting permission, the Government is according permission.

Mr. Deputy Speaker:—She will reply.

Sri S. Jaipal Reddy:—We were highly embarrassed when the Minister referred to scriptures. Ministers and scriptures do not go well together. I do not like to say anything more. The Minister said that the Municipal Elections were being postponed on account of the writ pending in the High Court, but the writ pending in the High Court has nothing to do with the Municipal Elections. If you express your faith in democracy, please do not link up the postponment with the writ pending in the High Court.

Smt. B. Sarojini Pulla Reddy:--Sir, there is no political motive. I have said scriptures and day to day behaviour go hand in hand as far as Indians are concerned. He is also a part of this country, so he should be aware of it.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్):—అధ్యక్షా, మహాత్మా గాంధీగారు భాగవతాన్ని చంకలో పెట్టుకొని యీ దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువస్తే జయపాల్ రెడ్డిగారు స్క్రిప్చర్స్ అండ్ లేడీస్ డునాట్ గో టుగెదర్ అంటే ఎట్లా?

Sri S. Jaipal Reddy:—Scriptures and ladies go together. but Scriptures and Ministers do not go together.

శ్రీ సంతోష రెడ్డి:—అధ్యక్షా, నిజామాబాదు వాటరు వర్క్స్ గురించి మంత్రిగారు ఏమీ సెలవీయలేదు.

Mr. Deputy Speaker:—She will send it to you in writing.

Smt. B. Sarojini Pulla Reddy:—I will certainly send them in writing.

శ్రీమతి జి. ధనసూర్యావతి :—స్త్రీలకు ఆసుపత్రులు, ప్రసూతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Sri B. Machinder Rao :—Is there any proposal with the Government to create slum clearance or slum development board because slums are coming in your constituency and in my constituency?

Smt. B. Sarojini Pulla Reddy :—Sir, we appreciate his anxiety?

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :—నేను ఎంతసేపు మాట్లాడినా ఏమీ సమాధానం రావడం లేదు. విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషను గురించి ఒక మాట చెప్ప లేదు. అక్కడ పిచ్చి తుగ్లక్ రాజ్యంలాగా వుంది. అందులో వున్న ఖాళీలను భర్తీ చేయడానికి కొత్త పోస్టులను ఏర్పాటు చేయడానికి ఆర్డర్సు యివ్వడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారా?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—విశాఖపట్నములో అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ వుంది. అక్కడ ఒక బాడి వుంది. ప్రతి హౌస్ సైటుకు రెండు వేల నుండి నాలుగు వేలు వసూలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి పేరు చెప్పి వసూలు చేస్తున్నారు. దాని గురించి అర్జీలు వచ్చినవి. విచారణ చేసి చర్య తీసుకుంటారా?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— నాకు పంపించుమనండి. ఎవరు యిచ్చారో, వారి పార్టీ వారే చేస్తున్నారేమో–చూస్తాను.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :—విశాఖపట్నములో మంచినీరు లేదు: స్టీలు ప్లాంటు వస్తున్నది. సిబ్బంది విషయం, మంచినీరు విషయం చెప్పమనండి.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— డిటేల్డ్‌గా రిప్లయి పంపిస్తాను. We have said. That would certainly satisfy him. అంతే గాకుండా రోశయ్యగారివద్ద మాట్లాడినప్పుడు Specific commitment has been given. Once we give Commitment, we will stand by it. He is also a party to it. He is only drawing our attention.

Sri N.S.N. Reddy:—But nothing has been done.

Smt. B. Sarojini Pulla Reddy:— It is hardly 2, 3 days.

*శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, లేబరుకు ఆఖరు సమయం యిచ్చారు. అందరికి ఆకలి అవుతున్నది. ఈ లేబరు సమస్య ఎప్పుడూ ఆకలితో వుంటుంది. మెంబర్సు ఆకలిగా వున్నారు జవాబు కూడ ఆకలితోనే యివ్వవలసి వస్తున్నది. ఏడుగురు శాసనసభ్యులు లేబరు, ఎంప్లాయిమెంటు డిమాండ్సుపైన మాట్లాడారు. కొంత మంది ట్రేడ్ యూనియన్ రంగములో వారికి వున్న అనుభవాన్ని సమన్వయపరిచి మాట్లాడారు. కొంత మంది మినిమం వేజెస్ గురించి చెప్పారు. ఈ మినిమం వేజెస్ సక్రమంగా అమలు జరగడం లేదు. సక్రమంగా యివ్వడం లేదు, ప్రత్యేకంగా అగ్రికల్చరల్ లేబరు గురించి మనవి చేశారు. అది నిజమే. మేము బాధ పడుతున్నాము. మినిమం వేజెస్ కమిటీ రికమండేషన్సు వచ్చినప్పటి నుండి ఏ విధంగా అమలు జరపాలని ఆలోచన చేస్తూనే వున్నాము. గ్రామాల్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు నేటికి మినిమం వేజెస్ సరిగా దొరకడం లేదు. అయినంత

వరకు అమలు చేయాలని విడిట, తహశీల్దార్ల సహాయముతో మా యినస్పెక్టర్లు, లేబరు ఆఫీసర్ల సహాయముతో అమలు చేయించే ప్రయత్నం చేస్తున్నాము. కాని నేను మాత్రం సభ్యులు మనవి చేసినట్లు యింతవరకు సతృప్తిగా లేను మిషనరీ చాలదు లేబరు యినస్పెక్టర్లు తాలూకా వైజ్ కావాలి.

రెండవది ప్రాసిక్యూషను చేసే అధికారం కూడా ఉంది. ఈవేళ మనం ప్రాసిక్యూషను చేస్తే గ్రామాలలో ఉన్నటువంటి రిలేషన్సు చెడిపోతాయి. ఎప్పుడైతే అక్కడున్నటువంటి కార్మికులకు, వ్యవసాయ కూలీలకు, రైతులకు ఉన్నటువంటి సంబంధాలను చెడగొట్టకూడదని ఆలోచనచేస్తూ వారిని ఒదిరించి ఇంప్లిమెంటు చేయించే ప్రయత్నం లేబరు డిపార్టుమెంటు చేస్తున్నది ఇక్కడ కొన్ని జిల్లాలలో సీజను టైములో మినిమం వేజెస్ కన్నా ఎక్కువ ఇవ్వడం జరుగుతున్నది. అక్కడి రైతులు నాకు చెప్పడం జరిగింది. దీనిపైన మేము ఎంతవరకు ప్రయత్నం చేయాలో అంత చేస్తున్నాము. ఆ వ్యవసాయ కూలీలకు వీలైనంతవరకు మినిమం వేజెస్ ఇంప్లిమెంటు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఈనాడు అన్ఆర్గనైజ్డు లేబరు ఉన్నారు. దేశంలో ఏవైతే షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఉన్నాయో, చిన్నచిన్న కార్మిక ఇండస్ట్రీస్ ఉన్నాయో వారందరికీ మేము ప్రభుత్వం తరపునుంచి మినిమం వేజెస్ డిక్లేర్ చేసాము. మినిమం వేజెస్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత దాదాపు 20 లక్షల కార్మికులకు మినిమం వేజ్ పెంచడం జరిగింది. ఇంతకముందు మినిమం వేజ్ నెలకు 130 రూపాయలు ఉండేది, దానిని 200 రూపాయలు చేసాము. దాదాపు 70, 60 రూపాయలు పెంచడం జరిగింది. ఇది అన్ ఆర్గనైజ్డు లేబరుకు చేసినటువంటి సహాయం. ప్రభుత్వం తరపున మేము చర్య తీసుకున్నాము. అది ఇప్పుడు సక్రమంగా ఇంప్లిమెంటు చేయడానికి ప్రభుత్వం తరపునుంచి ప్రయత్నం చేస్తున్నాము. శ్రీ సుందరయ్యగారు శ్రీశైలంలో ఉన్న వర్క్ ఛార్జిడు ఎంప్లాయీస్ విషయం చెప్పారు. రెండు సంవత్సరాలు ఉండిపోయాయి. కన్సెలేషను ఆపి పెట్టారు అని మనవి చేసారు నా దగ్గర రికార్డు ఉంది. ఇప్పుడు చదువమంటే చదువుతాను. మేము లేబరు కోర్టుకు రిఫర్ చేసాము. ఆ తేదీతో సహా నా దగ్గర రికార్డు రెడీగా ఉంది. అక్కడ కనస్ట్రక్షను కార్పొరేషను పని చేస్తున్నది. అది కూడా గవర్నమెంటే నడిపిస్తున్నది. వారి పని అయిపోయింది కనుక కొంత మందిని రిట్రెంచ్ చేస్తామని అన్నారు అయినంతవరకు మేము ఒక ప్రోజక్టునుంచి ఇంకొక ప్రోజక్టుకు ఎడ్జెస్టు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా వేరే ప్రోజక్టులలో పని చేస్తున్న వారికి ఎడ్జెస్టు చేసే ప్రయత్నం చేస్తాము. శ్రీ జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ అసోసియేటెడ్ గ్లాసు ఫ్యాక్టరీలో లాకవుట్ అయింది. తరువాత క్లోజ్ అయింది అని చెప్పారు. దాని విషయంలో నేను ఇండస్ట్రీస్ సెక్రటరీని పిలిచి మాట్లాడాను. ఇది పబ్లిక్ సెక్టారు ఇండస్ట్రీ. చాలా నష్టంతో నడుస్తున్నది. ఈనాడు మళ్ళీ ప్రారంభించాలంటే 3 నుంచి 4 కోట్ల రూపాయలవరకు కావాలి. ఐ.డి.బి.ఐ. నుంచి మేము ప్రయత్నము చేస్తున్నాము

2-20 p.m.

ప్రభుత్వంనుంచి నడవకపోయినా ప్రయివేటు సెక్టారుకు ఆఫర్ చేసి అయినా ఈ ఇండస్ట్రీని మేము నడిపిస్తామని ఆయనతో అనిపించాము. అనిపించిన తరువాత దీనిని క్లోజ్ చేసి అందరిని ఇంటికి పంపించే నోటీసు ఇస్తామని వారు అన్నారు. అలాగ చేయడానికి వీలులేదు, మీరు ఇండస్ట్రీని క్లోజ్ చేయడానికి వీలులేదు, ఈ ఇండస్ట్రీని నడిపించాలి అని వారికి చెప్పడం జరిగింది. వీరికి జీతాలు కంటి న్యూవస్ గా ఇవ్వాలనేటటువంటి విషయాన్ని వారికి చెప్పడం జరిగింది. వారు అలాగ చేస్తామని వాగ్దానం చేశారు. తరువాత ఎలక్ట్రిసిటీ లేకపోవడంవల్ల ఐ.డి.ఎల్.లో లే ఆఫ్ ఇస్తున్నారని అన్నారు. చాలా మందికి లే ఆఫ్ ఇచ్చారనే విషయాన్ని నాకు కూడా రిప్రజంటు చేశారు. నేను వెంటనే ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ శ్రీ తాతారావుగారిని పిలిచి మీరు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయక పోవడంవల్ల ఎన్నో ఇండస్ట్రీస్ లో లే ఆఫ్ జరుగుతున్నది, ఎంతోమంది కార్మికులకు నష్టం జరుగుతున్నదని, వారి గతి ఏమి కావాలని చెబితే వారు ఒక విషయం చెప్పారు. మేము ఒక నిర్ణయం తీసుకుని ఎక్కడైనా ఎలక్ట్రిసిటీ సప్లయి లేనందువల్ల లే ఆఫ్ చేయడానికి వీలులేదని మేనేజిమెంట్సు వారందరికీ తెలియజేశామనే విషయాన్ని శ్రీ తాతారావుగారు నాకు చెప్పారు. ఆ విషయం నేను శ్రీ జనార్ధనరెడ్డికి మనవి చేశాను. నేను ఆ కార్మికులకు కూడా చెప్పాను. ఈ మధ్య 100 మంది కార్మికులను తీసివేస్తున్నాము, లే ఆఫ్ చేస్తున్నాము అన్న విషయాన్ని విన్న తరువాత మళ్ళీ నేను శ్రీ తాతారావుగారికి చెప్పాను. ప్రభుత్వ లెవెల్ లో తీసుకున్న డెసిషను ప్రకారం వారిని తీయడానికి వీలులేదనే విషయము వారికి తెలియజేశాము. ఇది జరుగుతున్నది. అన్ ఆర్గనైజ్డు లేబరు విషయము లోపల కమీషనరుకు అధికారం ఉంది. మన రాష్ట్రంలో ఉండే కార్మికులకు— ప్రతిరోజు కూలికి పోయే కార్మికులకు కాని-కన్స్ట్రక్షను కార్మికులకు కాని-వేరే కూలీలకు కాని 60 నుంచి 70% వరకు వేజెస్ లో ఇంక్రీజు చేశాము. ఎన్నో సంవత్సరాలనుంచి పెరగని వారికి కూడా 60 నుంచి 70% వరకు ఇంక్రీజు చేయడంజరిగింది. ఇప్పుడు ప్రతి ఇండస్ట్రీలోను వేజ్ డిస్ప్యూట్ వస్తున్నది. మహారాష్ట్ర టెక్స్టయిల్ ఇండస్ట్రీస్ లో 2మాసాలవరకు స్ట్రయిక్ చేయడం జరిగింది. మద్రాస్ రాష్ట్రంలో టెక్స్టైల్ ఇండస్ట్రీస్ లో 67 రోజులు స్ట్రయిక్ చేయడం జరిగింది. కాని యిక్కడ అటువంటి స్ట్రయిక్స్ రాకముందే ప్రభుత్వం తరపునుంచి, లేబరు డిపార్టుమెంట్ తరపునుంచి మేము వేజ్ కమిటీలు అని వేయడం జరిగింది. టెక్స్టయిల్ వేజ్ కమిటీ వేశాము, జూట్ వేజ్ కమిటీ వేశాము. షుగర్ వేజ్ కమిటీ వేశాము, టుబాకో వేజ్ కమిటీ వేశాము. దానివల్ల వున్నటువంటి ట్రేడ్ యూనియన్ నాయకులు. మేనేజిమెంట్స్—ఇద్దరూ కూర్చుని ఇంటీరియం రిలీఫ్ యిచ్చుకుంటూ తరువాత వేజెస్ ఇంక్రీజు చేయాలనే నిర్ణయానికివచ్చారు. ఆ నిర్ణయాలు జూట్ కమిటీ పూర్తిగా చేసింది. ఇప్పుడు టెక్స్టయిల్ ఇండస్ట్రీస్ లో దాదాపు దగ్గరకు వచ్చింది. అతి తొందరలో ఆ డెసిషను రావచ్చు. అదే విధంగా టుబాకో ఇండస్ట్రీలో, షుగర్ ఇండస్ట్రీలో తొందరగా వస్తుంది. శ్రీ జనార్ధనరెడ్డి గారు ఇంజనీరింగ్ ఇండస్ట్రీలో కూడా వేజ్ కమిటీ అవసరం

వుందని అన్నారు. దీనిమీద ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అతి తొందరలో దానిమీద మేము చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను. కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ పెరగడంవల్ల జీతాలు పెరగాలనే ఉద్రిక్తత కార్మికులకు వస్తుంది. అది వచ్చి కార్మికులు నోటీసులు యిచ్చిన తరువాత, స్ట్రయికులోకి పోయిన తరువాత చేసేకన్నా మేనేజిమెంటు—కార్మికులు—ఇద్దరూ లేబరు కమీషనరు అధ్యక్షతలో కూర్చుని ఇంటీరియం రిలీఫ్‌లో నిర్ణయం తీసుకోవాలని చెప్పడం జరిగింది. వేరే రాష్ట్రాలలోకన్నా మన రాష్ట్రంలో ఇండస్ట్రియల్ పీస్ చాలా చక్కగా వుందని మనవి చేస్తున్నాను. 1979-80 సంవత్సరాలలో ఇతర రాష్ట్రాలలో, మన రాష్ట్రంలో వున్న మాన్ డేస్ లాసెస్ మనవి చేస్తాను. ఇండస్ట్రియల్ పీస్‌లో మన రాష్ట్రం మొదటిది. నేను మన ప్రక్కనున్న రెండు, మూడు రాష్ట్రాల నుంచి ఫిగర్స్ తెప్పించాను. కర్నాటకలో 3,16,843, మహారాష్ట్రలో 51,90,977, తమిళనాడులో ?,76,494, ఆంధ్రప్రదేశ్‌లో 2,82,951 మాన్ డేస్ లాసెస్ వున్నాయి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అసలు ఏ స్టేట్‌లో ఎన్ని ఇండస్ట్రీస్ ఉన్నాయి, వారికి మాన్ డేస్ ఎన్ని వున్నాయి అనే రెఫరెన్స్ లేకుండా మాన్ డేస్ గురించి చెప్పడం—It is misleading the House. Maharashtra, Karnataka and Tamil Nadu are highly industrialised States while Andhra Pradesh is an agricultural State. Here Minister has to explain other things also. కాబట్టి వారికి మొత్తం ఎన్ని మాన్ డేస్ ఉన్నాయి, ఎన్ని లాస్ అయినవి చెప్పాలి. మినిష్టరుగారికి ఆ దృష్టి లేదా ? ఆ దృష్టిలో వుండి, he wants to show the Department in an extremely favourable light అనేది మాకు అర్థం కాలేదు.

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, మిస్‌లీడ్ చేయాలనే ఉద్దేశంకాదు అక్కడ ఉండే లాసెస్ ఫిగర్స్ మీ దగ్గర పెట్టే ప్రయత్నం చేశాను. వారు చెప్పింది నిజమే. మహారాష్ట్రలో ఎక్కువ ఇండస్ట్రీస్ ఉన్నాయి కాని మేన్ డేస్ లాసెస్ పెర్సంటేజినిబట్టి చూస్తే మనకు వారికి పొంతనలేదు దాని పెర్సంటేజిని మీరు గ్రహించాలి. నేను మిస్‌లీడ్ చేయడంకాదు ఇది మీరు ఎప్రిషియేట్ చేస్తారు అని మీముందు పెట్టాలి అనే ప్రయత్నం మాత్రమే. మన రాష్ట్రంలో ఎక్కువ జరగడంలేదని సపోర్టు చేస్తారని నా ఉద్దేశం. కాని వారు ఎప్రిషియేట్ కూడా చేయడంలేదు. సమరసింహారెడ్డిగారు ఎంప్లాయిమెంటు విషయం మాట్లాడారు. ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలలో కొంచెం మార్పులు తీసుకువచ్చాము. ఏ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలలో అయినాగాని సీనియారిటీ ప్రకారం పంపాలి. సీనియారిటీని తప్పించేదానికి వీలులేదని ఒక హైదరాబాదు ఎక్స్‌చేంజిలోనేకాదు మొత్తం రాష్ట్రం అంతా పెట్టాము సీనియారిటీ లిస్టు తయారుచేసి బోర్డులో వేయాలి. దానిమీద ఎవరైనాగాని ఏమైనా అబ్జక్షన్సు ఉంటే చెప్పవచ్చు, క్లారిఫై చేసుకోవచ్చు అని లిస్టులు బోర్డుపై పెట్టడం జరుగుతోంది. ఇది ఒక సంవత్సరంనుంచి జరుగుతోంది. ఈ క్రొత్త సిస్టమ్ ప్రకారం జరుగుతోంది. నిన్న

మహబూబ్‌నగర్ ఎక్స్ఛేంజి విషయం చెప్పారు. మేము వెంటనే ఇక్కడనుండి ఆఫీసరుని పంపించాము. ఇమీడియేట్‌గా మీరు పోయి చూడండి అని అడిగినాము. ఆ ఫిగర్సు తెప్పించాము మా దగ్గర ఉన్నాయి. అవి ఆ మెంబరు గారికి పంపిస్తాను ఎవరో ఒకరు 77 లో రిజిష్టరు చేసినవారు అక్కడికి వెడతారు, అక్కడ 74, 75 వారికి ఇవ్వడం జరుగతూ ఉంటుంది, అప్పుడు అతను అన్ని లోపల లోపల ఏదో జరుగుతూ ఉంది నాకు కాల్ రాలేదు అని అంటారు. మేము చెకప్ చేస్తే లిస్టు సీనియారిటి ప్రకారమే పోతోందని తేలుతుంది. అయినా ఇంకా ఏమైనా లోపాలు ఉంటే అవి సరిచేస్తానని మెంబర్లకు విశ్వాసం ఇప్పిస్తున్నాను. 100 పర్సంటు సరిగా ఉందని చెప్పలేనుకాని చాల ఇంప్రూవ్‌మెంట్ మాత్రము తప్పకుండా ఉందని మనవిచేస్తున్నాను. లోపాలు అన్ని సరిచేసే ప్రయత్నం మేము చేశాము. ఇంకా ఏమైనా ఉంటే తప్పకుండా చేస్తాను.

ఆంధ్రప్రదేశ్‌లో ఫేక్టరీస్‌లో ఏక్సిడెంట్సు విషయంలో ఫ్రీక్వెన్సీ తక్కువగా ఉందని మనవిచేస్తున్నాను. తరువాత ఆంధ్రప్రదేశ్ లో సేఫ్టి, వెల్ఫేరు, ప్లాను విషయంలో ఇప్పటివరకు 2,259 మందిపైన చర్య తీసుకోవడం జరిగింది. ప్రోసిక్యూషన్ చేయడం జరిగింది. ఇండస్ట్రీలలో ఉండే కేంటీనులు సక్రమంగా లేవు. ఆ సందర్భంలో మేము వచ్చే సంవత్సరము అన్ని కాంటీనులు చాల శుభ్రంగా నడిపి చాలని మేము ఒక మూవ్‌మెంటు నడిపిస్తాము. ఈ కేంటీన్సు అన్ని మోడర్నైజు చేసే ప్రయత్నం జరుగుతుంది. నేను మెంబర్లు ఇచ్చిన సలహాలు సూచనల మేరకు ఇంకా ఇండస్ట్రియల్ పీస్‌మెంటెయిన్ చేస్తానని మనవిచేస్తూ మెంబర్లను వారి కట్ మోషన్సు అన్ని విత్ డ్రా చేసుకొని నేను ప్రతిపాదించిన డిమాండ్సుని ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—వీరు పోయిన సంవత్సరం ఏ ఉపన్యాసం ఇచ్చారో ఈ సంవత్సరం కూడా అదే ఉపన్యాసం ఇచ్చారు. అభివృద్ధి ఏమీ లేదు. మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంటేషన్ విషయంలో ఎంత మేరకు చేశాము అంటే పోయినసారి అదే చెప్పారు ఇప్పుడు అదే చెబుతున్నారు. మెషినరీ లేకుండా ఎట్లా చేస్తారు? తరువాత జి. ఒ. 112 అమలు జరపలేదు. దీనిని అమలుజరపాలి. మీరు సాధించిన ఇండస్ట్రియల్ పీస్ చేతలలో చూపించాలిగాని, చేతలలో ఇండస్ట్రియల్ పీస్ సాధించాలిగాని మాటలలో చెబితే ఏమి లాభము?

శ్రీ జి. వెంకటస్వామి :— ఈ దేశంలో 30 సంవత్సరాలనుంచి నడుస్తున్న ఈ వర్క్ చార్జిడు ఎంప్లాయీస్‌ని ఈ ప్రభుత్వం పెర్మనెంటు చేసింది.

శ్రీ ఎస్. ఎన్. ఎన్. రెడ్డి :— టెంపరరీగా పనిచేస్తున్నవారికి వారిని మరల ఏదైనా ఇన్‌స్టిట్యూషన్‌కి పోవాలంటే కాల్సు పంపడంలేదు. వారు అండర్ ఎంప్లాయిడ్. ఎక్కడో పనిచేస్తూ ఉంటారు. అది చాలక వేరేదానికి పోవాలి అని అనుకుంటారు. అటువంటి వారిని తీసుకోవడంలేదు. స్టీలు ప్లాంటు విషయంలో తీసుకోలేదు.

శ్రీ జి. వెంకటస్వామి :—వారు పనిచేసే ఫ్యాక్టరీ మేనేజిమెంటుద్వారా పంపించాలి. ఎంప్లాయిమెంటులో ఉన్నానరే ఆ మేనేజిమెంటుద్వారా సర్టిఫికేట్ పంపించాలి. మేనేజిమెంటు వ్రాసి పంపించిన తరువాత ఎంప్లాయిమెంటు డైరెక్టరుకి మళ్లీ వారి పేర్లను పంపించే అధికారం ఉంది. మళ్ళీ వాళ్ళ పేర్లు రికమెండుచేసి పంపించేందుకు ఆయనకు అధికారం ఉంది. వ్రాసి పంపించాము. స్టీలు అథారిటీ తీసుకుంటుంది.

శ్రీ సంతోష్ రెడ్డి : —బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలనే విషయంలో ఏమీ చెప్పలేదు. ప్రావిడెంటు ఫండు విషయంలో కూడా ఆ కార్మికులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఆ విషయం కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :—గ్రామాలలోని వ్యవసాయ కార్మికులకు పని లేని రోజులలో ఒక కిలో బియ్యం, ఒక రూపాయి ఇచ్చే విషయం కూడా ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :—వ్యవసాయ కార్మికుల విషయం నాన్ అఫీషియల్ రిజల్యూషన్‌లో ఉంది కనుక అక్కడ చర్చించవచ్చును. బీడీ కార్మికుల విషయంలో వేరే రాష్ట్రాలలోకన్నా మినిమమ్ వేజెస్ పెంచాము. మేనేజిమెంట్సు ప్రావిడెంటు ఫండు వసూలుచేస్తూ సక్రమంగా కార్మికులకు చెందకుండా చేస్తున్నది. కానీ ఈ ప్రావిడెంటు ఫండు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయము. మా చేతిలో లేదు. నేను గౌరవసభ్యులకు విశ్వాసం ఇప్పిస్తున్నాను. ఏదన్నా కమిటీ వేసి, ప్రావిడెంటు ఫండు సక్రమంగా జమ చేస్తున్నారా లేదా అని పరిశీలించి కార్మికులకు సహాయం చేస్తామని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :—Now I put the cut motions to vote. The question is :

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

పేదలకు గృహవసతికి గాను, ప్రతి కుటుంబమునకు 5 సెంట్ల భూమి రు. 20000లు రూపాయలను కేటాయించి యిబ్బందుల పాలు చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

పేదలయిండ్లకు దగ్గరగావున్న భూములను యిండ్ల స్థలాలకుగాను అక్వయిర్ చేయక గ్రామాలకు దూరముగా వున్న భూములను అక్వయిర్ చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలుకాలో గుడిసెల నిర్మాణములకు సరిపడు డబ్బులు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7.36,98,000 for Housing by Rs. 100/—

తాలూకా నర్సాపూర్ లో గ్రామం కౌడిపల్లి, హతినూర, నర్సాపూర్ హెడ్ క్వార్టర్ పైన గుమ్మడదల, కౌనుకుట, పాంబండ మొదలగు గ్రామాదులలో పక్కా గృహములు ఇంతవరకు నిర్మించటానికి పూనుకోనందుకు

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

గోదనగరి, గౌరవెల్లి గ్రామ హరిజనుల ఇండ్ల స్థలాలు. రేకొండ బి,సి. ఇండ్ల స్థలాలు నా నియోజక వర్గములో 23 గ్రామాలలో ఇండ్ల స్థలాలు పెండింగ్ లో వున్నదుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

For having failed to reimburse excess amount collected from a poor retired teacher regarding allotment of houses under L.I.G. in Guntur Municipality.

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

Delay in granting the house site pattas by acquiring pattadar land and alloting the Government poramboke lands.

To reduce the allotment of Rs. 7,36,98,000 for Housing by Rs. 100/—

For the failure of the Government to provide substantial funds to the Schaduled Caste Finance Corporation. The expenditure of the Chairman carnot be taken as financing the Harijans throught the State.

The cut motions were lost.

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 23,51,79,000 for Urban Development by Rs. 100/—

For failure of the Government proper drainage schemes in Anakapalli Muncipality, particularly in Narasingraopeta and Gandhi nagaram localities with the result it has become unbearable for the public to reside in the area.

To reduce the allotment of Rs. 23,51,79,000 for Urban Development by Rs. 100/—

Delay in taking up the slum clearance in twin cities of Hyderabad and Secunderabad.

To reduce the allotment of Rs. 23,51,79000 for Urban Development by Rs. 100/

For not constructing Town Hall, Secunderabad. Foundation stone laid by VIP two years back. Delay in preparing the plans.

To reduce the allotment of Rs. 23,51,79,000 for Urban Development by Rs. 100/—

For the failure of the Government to provide necessary funds for the development of Vijayawada Urban Area

The cut motions were lost

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

రాష్ట్రములోని వ్యవసాయ కార్మికులకు need based minimum wages కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Emloyment by Rs. 100/—

రాష్ట్రములోని నిరుద్యోగము బాపుటకు మార్గము లన్వేషించక, చదువున్నవారు లక్షల సంఖ్యలో నిరుద్యోగులుగా నిలిచిపోయినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

రాష్ట్రములో వ్యవసాయ కార్మికులను పని లేక, జీవితము గడవక, బాధలు పడుతూ వున్నారు-అంచేత వారికి కుటుంబమునకు 1కిలో బియ్యం, ఒక రూపాయియిచ్చి వారివారి పనిలేని తనము పరిష్కరించనందుకు బదులుగా

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

రాష్ట్రములోని నిరుద్యోగము, చదుకున్న వారికి, పరిష్కరించుటకు మార్గములన్వేషించక లక్షల సంఖ్యలో నిరుద్యోగులుగా నిలిచిపోయే టట్లు ప్రభుత్వ విధానము తయారైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

వ్యవసాయ కార్మికులకు పెన్షన్ సౌకర్యం ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కలిగించనందుకు

వ్యవసాయ కార్మికుల వేతనాలను 79 ఆగస్టులో నోటిఫై చేశారు. ఆ వేతనాలు నేటి ధరకు కనీస అవసరాలకు అనుగుణ్యంగా లేనందుకు పాలేర్లకు సెలవులు లేనందుకు వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుపరచటానికి యంత్రాంగం లేనందుకు

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

పొగాకు పరిశ్రమలో గుత్త కంపెనీ ఐ.యల్.టి.డి. విజయవాడ, కొవ్వూరు భద్రాచలం డిపోలు మూసివేశారు. మరొక గుత్త కంపెనీ ఐ.ఎ.ఐ.డి యాక్ట్ క్రింద వేతనాలు తగ్గించటానికి పూనుకొంటుంది. ఇతర కంపెనీలు కూడా కనీస వేతనాలను అమలు జరుపుతున్నా ఏ చర్యతీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

వ్యవసాయ కార్మికుల దినకూలీల వేతనాలు పెంచలేనందుకు నిరసనగా.

To reduce the alloment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

బీదతనముతో బాధపడుతున్న యువకులకు నిరుద్యోగభృతి కల్పించనందుకు

To reduce the allotment of Rs. 5,31,02,000 for Labour and Employment by Rs. 100/—

For not providing quarters to the Industrial Labours in Industrial area.

The cut motions were lost.

Mr. Dy. speaker :—The question is:

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/-

పంచాయతీ సమితి ప్రెసిడెంటు, కౌన్సిల్ సభ్యులు పంచాయతీ సర్పంచ్‌ల మెంబర్లు, మున్సిపల్ చైర్మన్ మెంబర్లకు ఎన్నికలు ఒకసారి పెట్టకుండా వేరు చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

For failure of the Government in including the protected water supply scheme at Kasimkota, Anakapalli Taluk, Visakhapatnam District although the scarcity of drinking water is acute.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

నర్సాపూరు తాలుకాలో జిల్లా పరిషత్తు వైపునుండి ఫుడ్ ఫర్ వర్క్ క్రింద తీసుకున్న రహదారులు అభివృద్ధి చేయుటకు విఫలమైనందుకు నిరసనగా- రహదారుల ఐదెకరాలలో (శ్రీ రాంపల్లి, బండిరెడ్డి పల్లి, పెపట్ల మొదలగు) అభివృద్ధిచేటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 30,97,30,000 for community Development by Rs. 100/—

రాష్ట్రములో పంచాయతీలు పంచాయతీ సమితి కౌన్సిలులో గిరిజనులకు, లంబాడీలకు రిజర్వేషను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

తాలూక నర్సాపూర్‌లో కిష్టాయిపల్లి, అమ్మదనవరము, బండపోతన, చిలవచెర న్యూ హరిజన వాడ, తులసి, బలుసుల బండ, లంబాడ తండాకు ముట్యా పల్లి, అందరికి, అందూరు మాలవాడకు, మాదారము చాకలి వాడకు కొడకంచి మొదలగు గ్రామాదులలో తీవ్రమైన నీటి కొరత వున్నది కాని ఇంతవరకు మంచినీటి కొరతను తీర్చటానికి బోరింగులు వెయ్యనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ సమితి ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఇంతవరకు పని పూర్తి అయినా కాని ఫుడ్ గ్రేన్ సరిపడనందున మరియు అవసరమైన ఫుడ్ గ్రేన్ కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

1. జొమ్మన పల్లి, 2. రేకొండ 3. చిగురు మామిడి 4. మహ్మదాపూరు 5. రామవరం 6. లక్ష్మన్నపాడ్ 7. గంజలపల్లి 8. రేగొండ 9. బస్మాపురం 10. కొయ్యూర 11. తంగలపల్లి 12 గుండారెడ్డిపల్లి 13 శనిగరం 14 బెంచికి 15 గన్నెర వరం గ్రామములలో శాశ్వత మంచి నీటి పథకాలు చేపట్టనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

హుస్నాబాద సమితిలోని కన్టిన్‌జెన్సీ ఉద్యోగులకు జీతము పెంచేనందుకు నెలనెలకు యివ్వనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలో ఆ సమితిలో స్పష్టంగా మాతికల్లు హాతినూరు సమితి కేంద్రముగా ఇంతవరకు ప్రకటించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

For delay in not-completing P.W. scheme in Macha Bolaram Rangareddy District. Not providing sufficient funds for 2nd phase work.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 200/—

Not sanctioning the funds for implementing drinking water scheme to the Malkajgiri village, Hyderabad District.

To reduce the allotment of Rs. 30 97,30,000 for Community Development by Rs. 100/—

For not providing funds for the completion of P.W. scheme at Old Bownpally village, Ranga Reddy District.

To reduce the allotment of Rs. 30,97,30,000 for Community Development by Rs. 100/—

For not providing necessary amount towards coming Panchayati Raj elections in this budget.

The Cut-motions were lost.

Mr. Deputy Speaker;—Now the questions are:

"That the Government be granted a sum not exceeding Rs. 1,17,75,000 under Demand No. XAXI Relief and Rehabiiitation."

"That the Government be granted a sum not exceeding Rs. 30,97,30,000 under Demand No. XL Community Development."

"That the Government be granted a sum not exceeding Rs. 7,36,98,000 under Demand No. XXII Housing."

"That the Government be granted a sum not exceeding Rs. 23,51,79,000 under Demend No. XXIII — Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 5,31,02,000 under Demand No. XXV Labour and Employment."

The motions were adopted and the demands were passed.

Mr. Deputy Speaker;—Now the House stands adjourned to meet again at 8-30 a.m. on Friday, 7th March, 1980.

(The House then adjourned to meet again at 8–30 a.m. on Friday, the Seventh March, 1980.)